ఓమ్.

శ్రీ గాయత్ర్యైనమః.

శ్రీమదాంధ్ర చంపూరామాయణము.

పూసపాటి రంగనాయక

విరచితము.

ప్రథమముద్రణము 2000.

జయ ముద్రాక్షరశాల, బాపట్ల.

1924 క్రీస్తుశకము.

వెల రు 1-0-0.

శ్రీ గాయత్ర్యైనమః.





శ్రీమదాంధ్ర చంపూరామాయణము.



పూసపాటి రంగనాయక
విరచితము.

ప్రథమముద్రణము.

విజయ ముద్రాక్షరశాల, బాపట్ల.
1924 క్రీస్తుశకము.

వెల రు 1-0-0.

కృతజ్ఞత.

ఈగ్రంథము పూర్తియైనపిమ్మట ముద్రణార్థము ద్రవ్యము లేమిం జేసి చందాదారుల నేర్పాటుచేయవలెనని నెల్లూరుమండలము లోనున్న కలువాయియను గ్రామమునకుం బోతిని. అప్పుడక్కడ (రివిన్యూ యిన్‌స్పెక్టరు) సముద్దారుగానుండి నన్నాదరించి గ్రామ స్థులనుబిలిపించి తమయింట సభచేయించి కొంతద్రవ్యమును వసూలుచేయింపించిన బ్రహ్మశ్రీ పులిగొండ్ల రంగయ్యశర్మగారికిని, నేను తోపుకుంట అగ్రహారంలోనుండఁగా నన్నుఁగలిసియెన్నఁడు మాటాడకున్న ననంతసాగరమునకు నన్నుఁ బిలిపించుకుని నాగ్రంథము నువిని రైతులవలనఁ గొంతద్రవ్యమునిప్పించి తమశక్తికొలఁది ద్రవ్యమునిచ్చిన మన్నేపల్లి వేంకటకృష్ణయ్య పంతులుగారికిని ద్రవ్యమునిచ్చినవారికిని కృతజ్ఞుఁడను.

గ్రంథవిస్తరభీతిచే ద్రవ్యదాతలపేర్లిం దుదాహరింపక వారి కొక్కొక ప్రతిచొప్పునఁ బంపినందులకు క్షమాపణ గోరుచున్నాను.

ఇట్లు,

గ్రంథకర్త.



పీఠిక.

నేనీగ్రంథమును గాళయుక్తిసంవత్సర మాఘ శుద్ధ విదియ ఆదివారమునాడు తెలిఁగించుటకుఁ బ్రారంభించి అయోధ్యా కాండములోఁబది శ్లోకములవఱకు వ్రాసినపిమ్మట మఱియొకగ్రామమునకుఁ గారణాంతరమునఁబోయి యచ్చట నేనాంధ్రీకరించిన పద్యములను స్నేహితులకు వినిపించుచుండ వారుసావధానముగవిని శైలిబాగుగ నున్నదనిచెప్పిరి. దీనినింతకుముందొక కవిశేఖరుఁడు తెలిఁగించియున్నాఁడనియు నదిముద్రితమైనదనియుఁజెప్పి దానినిదెచ్చి కొన్నిపద్యములందుఁజదివి నాకువినిపించిరి. ఆకవి దీనినిమాతృకగాఁగొని భారతాది కవులవలెనే తమయిష్టమువచ్చినట్లు నడకనడిపించిరి. నేను మాతృకకుసరిగ అవసరమైనచోట్ల వ్యాఖ్యాతాభిప్రాయమును గూడఁజేర్చి తర్జుమా చేయుచుంటిని. అయిన నొకరాంధ్రీకరించిన మాతృకనేమరల నేనాంధ్రీకరించుటకు వారికంటె సమర్థుఁడనుకాననియు నాంధ్రీకరించినను వారిగ్రంథముముందు నాగ్రంథము దివిటీముందఱ దీపమువలె నుండుననియుఁదలంచి నాయత్నమును మానితిని. తర్వాత కంకంటిపాపరాజ ప్రణీతమైన ఉత్తరరామాయణమును జదువుచుండఁగా

ఉ. మానకకర్మ భూమిపయి మానుషదేహముతో హితాహిత
జ్ఞానమెఱుంగు బ్రాహ్మణుఁడు చారుకవిత్వము నేర్చి జానకీ
జానికథల్ రచింపక యసత్కథలెన్ని రచించెనేనియున్
వానివివేకమేమిటికి వానికవిత్వ పటుత్వమేటికిన్.

మ. వరుసన్ దిక్కన యజ్వనిర్వచన కావ్యంబై తగన్ జేసె ను
త్తరరామాయణమున్ బ్రబంధమపుడద్దానిన్ వెసన్ వ్రాయుటే
సరసత్వంబని ప్రాజ్ఞులార నిరసించంబోకుఁడీ రాఘవే
శ్వరుచారిత్రము నెందఱెన్నిగతులన్ వర్ణించినన్ గ్రాలదే.


అను పద్యములను జదివి శ్రీరామునిచరిత్రము నొకరు వ్రాసిరని నేమానుకొననేల! ఒకఁడు రామకోటి వ్రాసెనని మరియొకఁడు రామకోటిని వ్రాయకమానుకొనెనా? యనితలఁచి నాకుస్వప్నమున వినఁబడ్డవాక్యమును జ్ఞప్తికిఁదెచ్చుకుని రుధిరోద్గారివత్సర వైశాఖ శుద్ధమందు మునుపువ్రాసినపద్యము మొదలుకొని క్రమముగ నాహాయనాంతమునకుఁ బూర్తికావించితిని. కావున శైలియందు భేదముకనఁబడును.

ఏకారణముచేతనో భోజరాజుగారు మొదటివగు నైదుకాండములుమాత్రమే వ్రాసిరి. యుద్ధకాండమును లక్ష్మణసూరిగారు పూర్తిచేసిరి. రామాయణము సంపూర్ణముగ నుండవలెనను తలఁపుతో దానినిగూడఁ దెలిఁగించితిని. యుద్ధకాండము దెనిఁగించునపుడు లక్ష్మణసూరిగారి ప్రార్థనాశ్లోకముల నాకాండమునకు మొదటనే పద్యములుగఁ జేర్చితిని.

సంస్కృత గ్రంథమును దెనిఁగించుటకిదియే నాప్రథమ ప్రయత్నము కావున నాబాల్యమున మాతృకలోని భావములువెల్లడికాకపోయిన నాలోపములా మహాకవులవిగ నెంచక నావిగ భావించి నీరుకలిసినపాలను ముందుంచిననీటెనివదలి పాలనుమాత్రముగ్రహించు హంసమువలె నిందుండు తప్పులనువదలి యొప్పులను మాత్రము గ్రహించి నావిద్యాభివృద్ధికిఁ దోడ్పడఁ బండితులకైదు వదిచేయుచున్నాను.

రక్తాక్షి వత్సర కార్తిక
బ ౧౦ లు శుక్రవారము.
పూసపాడు.
బాపట్ల తాలూకా.

ఇట్లు విధేయుఁడు,
గ్రంథకర్త.



ఓమ్.

శ్రీగాయత్ర్యైనమః

ఆంధ్రచంపూరామాయణము



శా. శ్రీలేమానిని సారసాంఘ్రియుగమున్ జిత్తంబులో నెంచినన్
జాలై వచ్చునొ యెందుఁబోయినను. కష్టంబుల్ మదిన్ దోపవో
ప్రాలేయాచల కన్యకామణియు శ్రీ భాషాసతుల్ తానయా
బాలారత్నము భవ్యవాక్యములఁగా వ్యంబున్ ప్రబోషించుతన్.

మ. సురలేవిఘ్నముగల్గకుండనెవనిన్ స్తోత్రింబుగావింతురో
పరమేశుండరిద్వైన జన్నమున నెవ్వాండుండకున్నన్ గటా
వరలున్ విఘ్నములంచుదత్తుఁడెద సంభావించెనెవ్వాని నా
కరిరాడ్వక్త్రుఁడు సాఁకుమత్కృతిని విఘ్నంబేమిలేకెప్పుడున్.

గీ. ఆగమాగశిఖాకి సమబ్జశోభ
నాపహరణనిఘ్నంబును సంతరాయ
గిరివిభేదన శతధార కరిముఖునిత
రానపేతాంఘ్రి యుగమిచ్చు శ్రీనిమాకు.

గీ. ధర్మమునవచ్చునే యున్నతపదవి మహి
దానిపరిమవచ్చునేని సత్యవచనముల
వానివెల్లడి ద్విజులచే జౌనయేని
నాద్విజులు వినానాదు జోహారువేడ.

గీ. గద్యరసమిశ్రితంబైన పద్యసూక్తి
వాద్యయుత గానమువలెను హృద్యముగద
కానకవి మార్గవిదుల సుఖంబుకొఱకు
నారసనచంపువువిరచన యిడుఁగాత.

—() సుకవిస్తుతి. ()—

ఉ. ఏయది దేవభూసురుల కెల్లపుడున్ బఠనీయమట్టి రా
యాయణక ర్తయైతనరు నాదికవీందు్రని నాకుజాతునిన్
వ్రాయసమందు విఘ్నపతి వ్రాయసకానిగ నంచుకొన్న యా
ధీయుతు వ్యాసనామకునిఁ దెల్చెదసంస్కృత వాక్యసిద్ధికై.

గీ. రాజునంగవియయ్యు గర్వమ్ము నడక
సకలసుకవుల దన్పుచుసాఁకి బాసఁ
బుడమినసత్కీర్తిఁ బొందిన భోజనృపుని
పాదపద్మమ్ముల భజింతుభానమందు.

గీ. యుద్ధకాండము కొఱతగానున్నయట్టి
రామచరితమ్ము విడువక రక్తితోడఁ
బూర్తిచేసిన లక్ష్మణ బుధభుమభుని
సన్నుతించెదఁ బలుమారు స్వాంతమందు.

గీ. భోజుఁడును లక్ష్మణాఖ్యుండు పూర్ణభక్తి
వ్రాసినట్టిచంపువును విద్వాంససుఖము
కొఱకువ్యాఖ్యనువ్రాసిన కోవిదుఁడగు
రామచంద్రునకంజలి బ్రాతినిడుదు.

ఉ. నన్నయభట్టుఁ దిక్కకవినాథుని భాస్కరుఁ బోతరాజు నె
ఱ్ఱన్నను సోమనాథుఁ గవిరాజునుబెద్దన రామకృష్ణు సూ
రన్నను భీముఁదిమ్మకవి రంగకవిన్ ఘనుఁ బాపరాజునున్
వెన్నెలఁజేతుఁగావ్యమున వేమరునాంధ్ర పదార్థసిద్ధికై.

— కృతిప్రస్తావన. —

ఉ. రేయొకనాడునేను నిదురించుచునుండఁగ స్వప్నమందు రా
మాయణచంపువున్ దెలుఁగునందు లిఖింపుమటంచు శబ్దమొం
డాయతమై వినంబడునయ్యది నాజపదేవివాక్యమం
చాయతమైతి వ్రాయుటకు నాయమదేకద భారమన్మతిన్.

ఉ. రామునిసచ్చరిత్రమును వ్రాయుటఁదొల్లి కవీంద్రులెల్లరున్
భూమినికీర్తిశేషులయి పొందిరిమానులుపొందునాపరం
ధామమటంచుఁబల్కెదరు మర్త్యులుకావుననన్ను నాపరం
ధామముఁజేర్చుకోసమయి తల్లియనుజ్ఞనొసంగెనంచు నే
రాముచరిత్రమున్ దెలుఁగువ్రాయఁగఁబూనితి హర్షమందుచున్.

ఉ. నాకువుపుట్టుగీత రఘునాథునిసద్యశమున్ లవంబులా
వాకులయత్నపూని బుధపాళికిఁ దృప్తియొనర్చెదన్ మహిన్
దేకువతోభగీరథుఁడు దెచ్చినగాంగజలంబుచేత నీ
లోకముపెద్దవారలకు లోభతఁదర్పణ సేయకున్నదే.

— కృత్యర్పణము. —

గీ. చిన్నకృతినేరికర్పణ సేతునంచు
నాత్మలోఁదలపోయు చున్నట్టివేళ
రామచరితమ్ముఁ దెలుఁగున వ్రాయుమనిన
జననికర్పింపమేలని స్వాంతమందుఁ
దోఁపగాయత్రికర్పింతుఁ దోషణమున.

శా. వాణీరూపిణియై సతంబుజగతిన్ భాసిల్లుగాయత్రి వే
యూనప్పప్పనసేయుపొత్తమును నెంతేప్రీతితోఁగైకొనున్
దానాబాల్యమెఱింగి వ్రాయుమనుచున్ వాక్రుచ్చుటన్జూడఁగా
తానేనేర్పిన మాటలాడుమని నందంబొందదే తల్లిదన్.

గీ. ప్రార్థనము సేయువారి గాపాడు చెప్పుడు
నమరగవియయి యలవసిష్ఠాదులకును
బ్రాహ్మణాన్వయ సత్కామ్య ఫలదయయిన
ధవళదేహనుగాయత్రిఁ దరమెపొగడ.

—॥ షష్ఠ్యంతములు. ॥—

క. ఏవంవిధగుణనిధికిన్.
దేవప్రియకార్యకరణ నిశ్చితమతికిన్
దేవాహితనాశనికిన్
సేవకసేవధికి సుజనచింతామణికిన్.

క. భక్తాభీష్టప్రదకున్
ముక్తిప్రదకున్ వికుంఠముఖ సన్నుతకున్
ముక్తత్రిగుణాత్మకకున్
ముక్తాసరభూషితకును ముకురాననకున్.

క. వింధ్యాద్రిప్రభకుచకున్
సంధ్యోపస్థానరతికి సద్గుణనిధికిన్
వింధ్యాచలవాసినికిన్
గంధ్యతులగభీరకు గజగమనలసితకున్.

వ. సమర్పితంబుగా నాయొనర్పంబూనిన యాంధ్రఛందస్సూ
రామాయణమునకుఁ గథాక్రమం బెట్టిదనిన.



ఓమ్

శ్రీగాయత్ర్యైనమః

ఆంధ్రచంపూరామాయణము



—() బాలకాండము. ()—

కథాప్రారంభము.

—o—

ఉ. నారదమౌనిపల్కుఁ గవినాయకుఁడున్ భగవానుఁడైనయా
ధీరుఁడునాకుజుండువిని తేఁకువనాహ్నికకర్మ జాతమున్
దీరుచుకోసమైతమము దీరుచునాతమ సాపగన్వడిన్
జేరెనుపుణ్యవంతమున నేకమహర్షి బుధాళిసేవ్యమున్.

వ. అక్కడ గ్రౌంచమిధునము పంచశరవిద్ధమైయుండ వ్యాధునిచేననువిద్ధమైన జూచి బద్ధానుకంపుఁడైన వాల్మీకి భగవానుని ముఖారవిందమునుండి ఛందోమయమైన వాక్యమప్రియత్నంబున వెడలెను.

"మానిషాదప్రతిష్ఠాంత్వ మగమః శాశ్వతీసమాః
యత్క్రౌంచ మిధునాదేక మవధీః కామమోహితమ్"

వ. అంతట సమయోచితకృత్యంబుల నిర్వర్తించి పూజ్యుఁడగు వాల్మీకి నిజాశ్రమంబునకుఁ జనఁగా.

ఉ. లోకమునింద్రజాల విధిలోఁబడియుండెడి పింఛమాద్రిగా
నేకృతిమెల్లకాలము ననేకవిధంబుల వెల్గుచుండునో
యాకృతిలీల వేరొకనియందు జనించినకారణంబుచే
నాకమలాసనుండపుడయమ్యె నమ్మృష్యమనస్కుఁడక్కటా.

వ. తర్వాత హిరణ్యగర్భుఁడు మహర్షిచేఁ బరమహర్షంబున విధిపరిశార మభ్యర్చితుఁడై మధ్యమలోకంబునందు నిజచరిత్రము ను ప్రకాశింపఁజేయుటకుఁగదా! నీవుపదిష్టుఁడవైతివి. నీవువినినట్లు శ్రీరాముని చరితమును వ్యాపింపఁ జేయుమనిచెప్పి యంతర్ధానుఁ డయ్యెను.

ఉ. తోయజసూతియానతిని తోడనెచేఁగల రేగుపండటుల్
మాయనరామవృత్తమును మక్కువఁగన్గొని యోగదృష్టిచే
ధీయుతులెల్లరొప్పఁ గవిధీరులకున్ బథదర్శిగ్రాసె రా
మాయణమన్ బ్రబంధమును మంజులవాక్ఫణితిన్ బ్రసిద్ధిగన్.

వ. ఈప్రబంధమును బఠించుటకు సమర్థుఁడెవఁడని భగవా నుఁడగు వాల్మీకి యోచించుచుండ.

గీ. శ్రావ్యకంఠస్వరాన్వితుల్ చక్కఁదనము
నందొకరికొకరే యీడనంగఁదగిన
వివిధరాజేంద్ర లక్షణాన్వితులు కుశల
వాభిధేయులు చేరిరాయనఘుకడకు.

ఉ. చేరినవారిఁగాంచి మునిచేకొనిచెప్పె స్వకీయకావ్యమున్
నేరిచినట్టికావ్యము ననేకవిధంబుల నచ్చటచ్చటన్
వారలుపాడుచుండవిని భానుకులేశుఁడు హృష్టమానసుఁడై
వారిస్వకీయమహాకథను భ్రాతృయుతుండయి పాడుడీయనెన్.

వ. అంతట.

గీ. ఛందముల జెంకియగు మునిచంద్రువాక్కు
రాముశుభచరితము కర్ణహితముగను
శిష్యులగు మైథిలేయులు చెప్పినట్లు
పాడిరీరీతివారికి బ్రీతిగలుగ.

గీ. జనులకనుల కానందమొసంగుచున్ బ్ర
తీతిఁగాంచిన కోసలదేశమందు
నాజ్ఞచేమాత్రమే నిరస్తాసురులగు
రఘువులకయోధ్య నాయుండెరాజధాని.

గీ. అందునివసించును దశరథాభిధుండు
అమరపరివృఢ సంవిభాగాసనుండు
దైత్యవిజయంబునందు లబ్ధసురలోక
ప్రసవమాలిక సద్రసవాసితుండు.

వ. ఆదశరథుండన పత్యాదోషంబున దూయమానుఁడై పుత్రార్థ మశ్వమేధముచేయుటకు సచివులతో నాలోచింపఁగా సుమంత్రుఁడు ప్రహృష్టుఁడై యంగదేశ సంగతావర్షణ నిగ్రహదక్షుఁడును విభండకసూనుండును, మహర్షియునైన ఋష్యశృంగుని ప్రసాదంబున నవశ్యము కుమారులు కలుగుదురని సనత్కుమారోక్తంబగు పురావృత్తంబును దశరథునకుఁజెప్పెను. అతఁడు సుమంత్రునిమాటచొప్పున శాంతాధిపై బంధునైన శాంతాధిపుఁడగు మునిని రావించి వసిష్ఠాదిష్టాశ్వమేధాధ్వరమును సరయూనదీ తీరంబునఁజేసి యచ్చటఁ బుత్రకామేష్టిని విధిప్రకార మారంభించెను. అప్పుడు హవిరాహరణార్థము భూమికివచ్చిన శతమఖప్రముఖులగు గీర్వాణులు బ్రహ్మకు దశముఖప్రతాప గ్రీష్మోష్మదాహంబును విన్నవించి వానితోఁగూడఁ జక్రియేశరణమని యోచించి నానావిధ ప్రస్తుతస్తుతులు క్షీరాంబురాశినిఁజేరిరి.

సీ. సకలజగంబుల సంజాతసంతాప హారునిశార్ఙ్గ చాపాభిరాము
దుగ్ధాబ్ధిజాత విద్యుల్లతాలసితుని నతసీసుమాభ కాయంబువానిఁ
జక్రినిమునిమనశ్చకోరకశరణ్యుఁ గారుణ్యనీరధిఁ గాలమేఘు
స్వశరీరకాంతిచేఁ బాలమున్నీటికి నీలవర్ణంబును నించువాని

గీ. క్షామగారుని నరగరాట్శయనమందు
యోగనిద్రను వహించియున్నవాని
సకలలోకరక్షణమందు జాకరూకు
నలహిరణ్యకసిపుసుత వ్యసనహరుని.

సీ. దైత్యసమూహంపుదంభంబుశత్రుని స్తంభంబువంటివక్షస్థలంబొ
కతడవబ్రద్దలుగావింప జనలోచనాశ్చర్య కరమైనయట్టి పురుష
కాయంబుమిశ్రిత గజరిపుకంఠంబుగలిగిదంష్ట్రాళిసత్కాంతిచేతఁ
బొట్టలోపలనున్న భువనములూపించి విహితాదరుండయి
(వెలయువానిఁ

గీ. గాంచినిర్జరసంఘంబు కంజనేత్ర
బలివిభవహర సకలభువనవిధాయ
కప్రభవవేశమే నాభిగాఁగలిగిన
పూరుషోత్తమునకు నమస్కారమనియె.

వ. ఇట్లు సాష్టాంగనమస్కారముగావించి యుత్థానులై తా
రతరస్తోత్ర ప్రతిధ్వనిత దశదిశలుగల హరిహయ ముఖాఖిలామరుల
నరుణారుణతామరస విలాసహరలోచన కిరణ సంతానముల సంతృ
ప్తిగావించి యరవిందలోచనుఁడు స్ఫుటముగా నిట్లనియె.

సీ. అమరులుమీకుక్షేమమెళమితదనుజ
దంభదంభోళియీతరుణమందు
మీరాకశుభము బృందారకాచార ని
ర్మితనీతిపథములు త్రిదశనగర
సంరక్షణంబున క్షమములేయని కుశ
లానుపూర్వికమయి యమృతసార
రుచిరమావిష్ణుని వచనంబులాలించి
పూర్ణహృద్రధులయి బుధులుపరమ

గీ. పురుషునకునిట్లు విన్నవించ్చిరియ్యు కుశల
మేకరణిఁగల్గు మిమ్మాశ్రయించినట్టి
మాకు దేవ మాహాల్లోల మనవిగలదు
నీశరణమున సాధ్యమై నెగడఁగలదు.

గీ. విభవములచేనలంఘ్యమై వేల్పులకును
మణిమయాలయజాత ధామమునమూఁడు
తేజములకాంతి దినదివ్వెతీరుచేయు
లంకయున్నది దైతేయులకిలధాని.

గీ. నగమువలెసాలమున్న యానగరిసాల
రామబాహునిర్జిత యక్షరాజులోక
ములను హేలనఁ దెగడు దైత్యులకురాజు
రావణాభిధుఁడేలుఁ జిరమ్మునండి.

గీ. రాహురసనాయితాసి ధారలుభుజములు
త్రిదశవరుకీర్తి చంద్రికమ్రింగునేవి
యెవనిరిపులకు రణమునవెవ్వఁడేని
శరణమియ్యఁడో యొకదండధరుఁడుదప్ప.

గీ. ఆతఁడీయబ్జజుని ఘోరమాతపములఁ
బూజఁగావించియితరులు పొందరాని
వరమునందితనాజ్ఞ భువనములన్ని
శాస్తిగావించుదైతేయ చక్రవర్తి.

వ. ఇపుడు వానివలన మేము పరతంత్రులమై యున్నాము. మరియు నీరావణుండొక కాలంబునఁ గ్రీడాధరంబుపై నెక్కి సావరోధవధూజనుండై చరణసంచారము సేయునేని యపరాధమువాటిల్లుననుశంక నప్రకటితాతపుఁడై భగవానుఁడగు సహస్రభానుఁడు సంకుచితభానుఁడట్టు లాసానువుల నాశ్రయించుచున్నాఁడు. ఈదశ

ముఖుఁడు మృగయాయాస పరిశ్రాంతికై సంభ్రమంబున నమజ్జనప రివృతుఁడై మజ్జనగృహాభిముఖుఁడుకాగ నీమృగాంకుఁడక్కడనున్న విచిత్రతరశాత కుంభస్తంభాగ్ర ప్రత్యగ్రకీలిత స్ఫటికశిలాశాల భం జికాపుంజకరతలకలిత నిజోపలమయ కలశముఖాతి నిర్మలావిచ్ఛి న్న సంపాతాంబుధారను నిజకిరణసంపర్కంబున నాపాదించి చిర కాలమునుండి పురందరుఁడుకోరుచున్న రావణుని యిరువదివిధము లగు వీక్షణానుగ్రహ సూచకములకు క్షణమాత్రము పాత్రుఁడగు చున్నాడు. పులస్త్యనందనునిచే నందనంబునుండి నిజమందిరంబున కుఁదేఁబడి యాఁకయింటిలోనుంపఁబడిన సురసుందరీ నయనారవింద యుగళంబునుండి కరారవిందకలిత కనకకలశంబులనుండి కవోష్ణ స్పందమానాంబు పంకీకృతాలవాలంబులగు మందారప్రముఖ బృం దారక తరుబృందపతనోన్ముఖ సుమపతనాశంకమానుఁడై పవమా నుఁడు విహరించుటకు సమర్థుఁడుకాడు. గార్హపత్యాగ్రేసరులగు నీ పావకులు రూఢిశంకావహ హుత వహాఖ్యతో రావణునిగృహమున మహానసాధ్యక్షాధికారమును వహించియున్నారు. కాలవ్యాపనక రవాక్యంబులేల? ఈదశగళుఁడు మనుష్యులవలన నవమానమురాఁ గలదా. యనితలఁచి తదితరులవలన మరణముకలుగకుండ నరవిం దాసనుని వరంబువలనఁబొంది దర్పోద్రిక్తుఁడై యిపుడు యుద్ధస మాక్రాంత దిగంతదంతావళ దంతకుంత వ్రణాంకిత నిమ్నోన్నతవక్షస్థ లుండై వనవారణము స్థలకమలినివలె ముల్లోకముల నాక్రమించి తావకీనులగు మమ్ములను బీడించుచు దర్పాంధుఁడై నీమహిమ మెఱుఁగఁడు.

గీ. అనుసురాళివాక్యంబు నాలకించి
యింద్రనీలాద్ర్యుదంచిత చంద్రికవలెఁ

జలునగవుగల యానెలచెలియలిమగఁ
డమృతధారా మధురఁపువాక్యంబువలికె.

గీ. సురలుమీకపరాధ మొనరుచునట్టి
యాతుధానుఁచావిప్పుడు శక్యంబుమరియు
సరసిసంభవసంభవు శాసనంబ
మోఘమగునటుకాఁజేసి భూమియందు.

సీ. పుత్రీయుఁడై నట్టి పురుహూతునాప్తుఁడౌ
దశరథాభిఖ్యుని తమినిదీర్ప
పురుషవేషంబును బూనినేనేవాని
డెగటార్తునంచు నదృశ్యుఁడయ్యె
నంతదేవగణంబు హర్షించిపదునాల్గు
భువనమ్ములకునున్న ముప్పదీరు
ననిదుగ్ధ సాగరంబుననుండి వెడలెను
తర్వాతధాత సుపర్వులకనె

గీ. మీరలచోటఁబుట్టి లక్ష్మీవరునకు
సాయమొనరింపవలయు నప్సరసలందుఁ
గీశభల్లుక గోపుచ్ఛవేశధారు
లగుచుఁబుట్టుడు భూమిలోయశముగలిగి.

వ. పూర్వము నేనావులించునపుడు జాంబవంతుఁడుపుట్టెను. ఆతఁడిప్పుడు సాహాయ్యము చేయుననుడు గీర్వాణులట్లుచేసిరి. ఇక్కడక్రతుసమాప్తియైనతరి వైశ్వానరునినుండి బ్రహ్మసంబంధపురుషుఁడు సహేమపాత్రుఁడై లేచి పుత్రీయుఁడగు దశరథున కమృతప్రాయమగు పాయసమిచ్చెనంత—

సీ. దశరథుఁడిచ్చెఁ బ్రథమమునఁగౌసల్య
యనునగ్రసతికిఁ బాయసమునగము

ప్రణయమేదురకైకేయనవరునిసుత
కనశిష్టభాగంబు నాస్థనిచ్చె
దరళమనస్కలు తరుణులాయిర్వురు
పతిమదినున్న భావంబునెఱిఁగి
స్వార్థభాగంబుల సగముసగ్గము సుమి
త్రకునిచ్చి పూర్ణచిత్తగనొనర్చి

గీ. రవభృధసమాప్తియగుడు మానవులుసరయు
తీరమ్మునసుండి తమతమదేశములకుఁ
బోవఁబూర్ణమనోరథులై వృషపురి
తుల్యనిజపురికిఁ దశరథుండుసనియె.

గీ. దశరథమహీపతీజనముల తనువులంత
కేవలంబుబలములేక పోవుటను క్ర
మక్రమముగఁ బరిత్యక్తమండనంబు
లయ్యె దౌహృదచిహ్నంబులగపడియెను.

గీ. కోసలావనిపాలుని కూతురునకు
క్రమముగవలిత్రయంబంతఁ గానఁబడెను
పొక్కిలందున మెఱికయు నెక్కువయ్యె
మధ్యయష్టియు నగపడె మందముగను.

సీ. దశముఖోరగపీడితజనజీవాతువు
ధరమునఁగలయాది పురుషమిమను
న్యగ్రోధపత్రసామ్యముఁబొందెజీర్ణాంగి
కౌసల్యజఠరంబు క్రమముగమరి
నసితాయతాక్షి మధ్యముతనుత్వమునన
భావ్యమై యాకాశపదముగనిన

గర్భోదయంబునఁ గంజాతుపదమిషఁ
గార్శ్యతవిడియు నాకాశమయ్యెఁ

గీ. బూషణాదిగ్రహము లుచ్చభూమినుండ
శుద్ధనవమినాఁడు పునర్వసుయుతలగ్న
కర్కటమున మేషంబునఁ గర్మసాక్షి
యుండనంజుడు తిండ్లనుజెండుకొఱకు.

గీ. పుట్టెఁబూర్వాపరంబులఁ బుట్టనట్టి
యొకపరంజ్యోత్య యోధ్యారణికనునంతఁ
గవిమనోజ్ఞమౌమాట ప్రకారముననె
రామనామంబుచేతనే రఘుకులంబు.

గీ. శ్రీహరి జగద్విభుఁడలంకరించెఁగరుణఁ
బ్రభవమందిన యవ్వానివంటిరూప
వంతులుమువురు త్రేతాగ్నులట్టి తేజు
లుదయమైరి సద్గుణజాలయుక్తులగుచు.

గీ. ఆమువురిలోనఁగ్గై కేయి యందుభరతుఁ
డుద్భవించెనమిత వినమోజ్వలుండు
మిగిలినట్టియిరువురు సుమిత్రయందు
సంభవించిరి లక్ష్మణ. శత్రుహనులు.

క. ఈవీరులు నలువురు భూ
దేవక్షేమంబుకొఱకు దీక్షితులుధరణ
శ్రీవరు ముకుందుభుజముల
మైవృద్ధినిబొందిరంత మహితయశుండై.

వ. అపరిమేయ.మాయాభయానక యుద్ధసముద్ధత దైత్య బలాక్రమణ కాందిశీకబృందారకానీక పరివేష్ట్యమాణ రథుండగు పంక్తిరథుండు తపశ్చర్య జాతాశ్చర్యాయతనుండగు త్రిశంకునియా

జినుని పద్యప్రబంధమువలె దర్శితసర్గభేదుని ప్రాకృతవ్యాకరణము వలె వర్ణవ్యత్యాస ప్రకటితుఁడైన సోమసుతుండగు బుధునిమాద్రి భగవంతుఁడగు కౌశికునిజూచెను. వెంటనే యథావిధిసపర్యలు మ ర్యాదాతీతమహిమచే మహితగభీరచిత్తంబునఁగైకొనిన గాధితన యుఁడు దశరథుని రాజా శరాసనమిత్రుఁడగు సౌమిత్రిమాత్రపరిజ నుఁడై నీతనయుఁడు వినయాభిరాముఁడగు రాముని చే సుబాహు మారీచాది రాక్షసకృతవిఘ్నంబునుదాటి క్రియమాణక్రతురక్షణుం డనై యతివర్తిత దీక్షకుండనగుటకుఁ గోరుచున్నానని ప్రార్థించెను.

గీ. కర్ణపరుషమైనట్టి వాక్యమునువిని మ
హర్షియానతిమీఱరాదని మనమునఁ
దనుజవాత్సల్యము విడువఁదరముగాక
నెంచిదశరథుఁడు సశల్యహృదయుఁడయ్యె.

వ. అంతట దశరథునకుఁ దపనకుల పురోహితుఁడగు పురో హితుఁడనేకవిధంబుల శ్రీరామప్రేషణ రూపావశ్య నిశ్చయంబగు విశ్వామిత్రునిఁగూర్చి యిట్లుచెప్పెను.

గీ. కుశికతనయునిఁ బూర్వభాగ్యునితనయునిఁ
బంపురూపంబుచేత సపర్యచేయు
ధరణినంతను నిర్యాతుధానిఁజేయ
లక్ష్మణునితోడ శ్రీరాములననుపఁదగు.

వ. ఇట్లు వశిష్ఠునివలనఁ బ్రతిష్ఠాపితధైర్యుఁడై దశరథుఁడు సుతప్రదానమున విశ్వామిత్రుని మనోరథమును సఫలము కావించెను.

గీ. ఆజవంజవ నిర్మగ్నులైననరుల
కుర్విమోగగమ్యుండయి యొప్పునెవ్వఁ
డట్టి శ్రీరాముఁడా కుశికాత్మభవుని
వెంటఁబోయెను సంప్రీతిఁబితృననుజ్ఞ.

క. గాధికుమారుండటతన
మేధమురక్షింపఁగ ససుమిత్రాత్మజు ధా
త్రీధవుసుతు శ్రీరాముని
గాథేతరముగనిటు పలుకంగఁ దొడంగెన్.

గీ. తపఁపుబలమున మాత్రలబ్ధమయినట్టి
యతిబలంబు బలంబని యలరునట్టి
విద్యయుగ్మంబునాయందు వెలయుదానిఁ
దెలిపెదనునీకుఁ గాకుత్థ్స తేటపడఁగ.

వ. అని గృహీతవిద్యునకు దాశరథికినొక ప్రదేశంబునుజూపించి భగవానుఁడు విశ్వామిత్రుఁడిట్లుచెప్పెను.

గీ. పూర్వమిందు మనోజుఁడు పురభిధుఁడగు
శంభుతిలకాశ్రయాక్షాగ్ని సత్వరమ్మ
గశలభత్వమ్ము నొంది యంగంబువిడిచెఁ
గానయీవిషయంబు నంగంబనెదరు.

వ. అనంతరము మానససరమున నుద్భవించిన సరయూనదినతిక్రమించి వృత్రాసురవధ ప్రవృద్ధ నృద్ధశ్రవ పాపపంకక్షాలన ప్రాప్తకిల్బిషలగు మలద కరూశ నామదేశంబుల విన్యస్తపాదులగు దాశరథులకు మరలనిట్లనెను.

గీ. సుతనుతాటకాభిధను యక్షుఁడసుకేతుఁ
డబ్జసంభవుని యనుగ్రహమునఁబడసె
నాపెనాలిగఁగొని సుందుఁడనెడువాఁడు
నీచవర్తనుఁడైన మారీచునిగనె.

వ. ఒకనాఁడుసుందుఁడు పిల్కుమార్చఁబడుడు మారీచుఁడు కుంభసంభవునిఁదిరస్కరించి వానిశాపమునరాక్షసత్వమునొందెను. తాటకయును నరమాంసాదినియయ్యెను. సురజ్యేష్ఠుని యనుగ్రి

హంబున సహస్రకుంభిపరాక్రమయుతయై కుమారునిగూడుకొని జన పదమునకు విపత్తుగావించుచున్న యీయమనీవలనఁ జంపఁదగినద నుడు రాముఁడామాటలాలకించి స్త్రీవధకుశంకించుడు, వసుంధరా పరాధధురంధరయై వృషనిహతయైన విరోచనుని కుమార్తెయగు మంథరను జనార్దనవిమర్దితయగు భార్గవజనని దృష్టాంతముచూపి శ్రీరాముని కమందసుంద వధూవధవిచికిత్సను దీర్చెను.

గీ. గాధితనయుండు సెప్పెడు కథలవినిన
దశరథకుమారుచేత సుందప్రియవధ
వానిచాపంపు శింజారవమిషచేత
నతనిమాటననుసరించి నదియయయ్యె.

సీ. ఆకాలమునఁబిశితాశనాశనసూచకంబైన సాంధ్యరాగంబువోలె
స్వాధీనహనన విపర్యయంబునయథేచ్ఛగవిహారంబునుసలుపునట్టి
కింకరసంఘాత సంకులవిపుల శృంగాటకఁదాటకఁ గాలుపురికిఁ
బంపెడునపుడు విశ్వామిత్రునిపథంబుదారుణమైకుంకుమారుణమున

గీ. బలిమిచేనడ్గగించె నాపలలఖాది
తాటకగుణమే సమయానదశరథసుతు
శ్రవణమునయందుఁజొచ్చె నాసమయమందు
ధనువుగుణముఁబ్రవేశించె దానిఁజంప.

గీ. అంతభావిని సంగ్రామమందుబద్ధ
శ్రద్ధుఁడైనట్టి రాముశరాసనమున
కర్పణముచేసె నసురిని జాసువులను
వీరపానంబుఁజేయు చావేళయందు.

గీ. తొలిభృశాశ్వోప దేశితములగు జృంభ
కాదిమంత్రంబులను తాటకాంతకును

నేర్పినాప్రదేశమ్ము నసీరజభవు
విషయమునకు సదృశమైన విషయమెుండు.

వ. చూపించి యిట్లుచెప్పెను.

సీ. నిరతమంబుజసూతి నిష్ఠాగరిష్ఠులై
ప్రశమితభవదుఃఖవంతులై ప్ర
సన్నులౌఋషులచే సాదరసేవ్యమా
నంబగు నీకాననంబునందు
బలిబంధనమునకై బలినియమపరుండు
సంచరించెను బ్రహ్మచారిఖర్వుఁ
డమరార్తినాశకుఁ డజమూర్తిసకలభు
వనభిత్తునాశ్రిమ పాదపముల

గీ. నిలయమయియనంత నభోంతరాలములను
వ్యాప్తసీమసుమీ! యిదిస్వయముగ భువ
నములభేదింప వెలుఁగుఁగాంచఁదగురామ
నీవుస్వయముగనటువలె నెగడవలయు.

గీ. ఇట్లుపావనమయి శ్రవహితములైన
యఖిలరసయుక్తకౌశిక వ్యాహృతుల ద
శరథసుతులకుఁ బథఁపుక్లేశంబువాసె
మార్గదైర్ఘ్యంబునుంగూడ మట్టుపడెను.

వ. అనంతరము విశ్వామిత్రుఁడుఁ నిజతపోవనంబునకుఁజేరి యజ్ఞమునారంభించెను. అప్పుడంతరిక్షాంతరాలమునుండి దిగుచున్న యంతకానీకమువలె భయానకమైన యాపలాశగణము నవలోకించి కౌశికాంతేవాసినులు కరగలిత సమిత్కుశులై పలాయమానులై సంభ్రమంబున సమరోద్యుకుఁడగు రాఘవునితో—

ఉ. కొండలుకొన్ని తెచ్చి కడుకోపముతోడుత వైచుచంతటన్
దాండమాడుచున్ • మిగులనవ్వుచుఁ జేచఱపుళ్లు సేసి భూ
మండలమంతర క్తమున మక్కువఁదద్పుచు నాంత్రపాళిచే
వెంట్రుకలన్ బిగించుకొని వేలుపుమచ్చరు లగ్ని నేత్రులై.

వ. నభోంతరాలము నావరించియున్నారని నివేదింపరాముండు

సీ. వర్తాంతరంబును బడసినగాధేయు
సంపర్కపుణ్య వశంబుచేత
తూత్రక్రమము సనశ్వత్థదండిపలాశ
దండాదృతశయుఁడై తనరియుండె
శ్రీరాముతోడ మారీచుండునీచుండు
పోరాటమును నీచబుద్ధిఁ జేసి
శ్రీదశరథసుత ప్రేరితసాయక
ముననొక్క క్షణమున వనధినడుమ

గీ. భీతిచేజలాంతర్హిత వేషమును వ
హించి జలనరత్వమును బోషించుకొనియె
మానిజనుల కసమ్మతుఁడైనవాఁడు
నాహవోన్మత్తుఁడు సుబాహుఁడసురవరుఁడు.

క. శ్రీరఘువరు బాణమున శ
రీరముఛిన్నంబగుడు పితృపతికథితియై
చేరెను కడుశీఘ్రమ్ముగ
శ్రీరాముని నెవరొరులెదిరింపఁగలారో.

గీ. వంశజ హృదయహారిసుఫలయుతమగు
రాఘవేరితమైన శరంబుతోన
దైత్యవరులప్రాణాళి హృదయమునుండి
స్నేహభావంబయను రాగిణివలెఁబోయె.

సీ. అసురప్రముఖుల వధానంతరమ్మున
వీతసద్విఘ్నుఁడగుచు
విశ్వహృద్యంబవ భృతకృత్యమునుబూర్తి
గావించిసంప్రీతిఁ గౌశికుండు
జయలక్ష్మియుతురామ చంద్రునియజనజా
వ్యాజలక్ష్మియుతుఁ జేయంగఁదలఁచి
జనకరాట్పట్టణమునకుఁ బోవుడుఁగౌశి
కుండను రామభద్రుండువినఁగఁ
గీ. బూర్వకాలంబునఁ స్వయంభువునివలన
జన్మమునుబొందినట్టి రాజర్షికుశిక
నాముఁడు గిరివ్రజంబయనఁగ మహోద
యంబు కౌశాంబియనుపేర్ల నమరునట్టి.

వ. ధర్మారణ్యమనునట్టియు నాలుగుపట్టణముల నిర్మాతలైన కౌశాంబప్రముఖులగు నలువురివలనఁ బుత్రవంతుఁడయ్యెను. కుశనాభుఁడు ఘృతాచియందుఁ గన్యాశతమును బడసెను. సంపూర్ణయావనలైన యవ్వారలయందుఁ బవమానుఁ డభిలషమాణుఁడై తిరస్కరింపఁబడి యుత్పన్నక్రోధుఁడై వక్రపాణిపాదలనుగా వారలనుజేసెను. అంతటఁ గుశనాభుఁడు విదితవృత్తాంతుఁడై క్షమయేప్రతిక్రియయని తలంచినవాఁడై సోమదాఖ్యగంధర్వాంగనయందుఁజూలినామకమునివలనఁబుట్టిన బ్రహ్మదత్తునకు వారలనిచ్చి పెండ్లిచేసెను. ఆయనతపోప్రభావంబున వారలుప్రకృతిస్థలైరి. మరలఁ గుశనాభుఁడు పుత్రీయుఁడై పితృనాజ్ఞ నగాధసత్వుండగు గాధినాముని నాతండ్రినిబడసెను. ఇట్టుదాశరథి కౌశికోత్పత్తి నిశమననిరాయామయామినీ యామానుబంధ బంధూకస్తబక సుందరబంధుర సంధ్యారాగమునఁబ్రాచీముఖ శోణీకృత శోణాభిధాన ధరనదియందుఁ

ప్రవర్తిత ప్రత్యూషకృత్యుడై కృతనియముఁడగు మునితోడ గంగాతీరప్రతిష్ఠ మానమార్గంబునఁ జనెను.

గీ. సహజముగఁ బావనక్షీరసంయుతమయి
యమనియమములచేతను హర్షమిచ్చు
నదియ శ్రుతిపరిచితమయినట్టిదాని
నాపగనుచేరె నాతండుహర్షమొదవ.

వ. అంతభాగీరథీ కథనువిన నభిలాషుఁడగుఁ రామునకు భగవానుఁడిట్లుచెప్పెను.

క. మునుపుసుమేరువనఁగిరికిఁ
‡ దనుజమనోరమయనంగ దనరెడు నాక
న్యనుగిరిపతి కైకొని భా
ర్యనుగాగృహమేధియయ్యె నాయమవలనన్.

గీ. గిరిచక్రవర్తికూతుల
నిరువురఁగనె వారిలోన నీశ్వరుసతియై
వరలెనొకతె రెండవకూ
తురు మందాకినియనంగఁదోచెడు నెపుడున్.

గీ. ఆనదినిబొందిదైతేయు లాత్మలోక
మునకుఁగొంపోయి రధికప్రమోదులగుచు
క్షితిధరంబునఁ దపమును జేయుచున్న
యీశ్వరునకిచ్చె గౌరిని నింపుతోడ.

గీ. గరళగళు శివసంయోగకాలమందు
భువిసమర్పితమగు వీర్యమునుగనుఁగొని
నాకవాసులచేనను నాధితుఁడయి
వీతిహోత్రుండుదానిని స్వీకరించె.

---

‡ తనూజమేనకయని పాఠాంతరము.

గీ. పుత్రలాభాంతరాయంబుఁ బొందినట్టి
యంబికాదేవిదైనకోపంబు స్వర్గ
వాసులననపత్యులుగను వసుమతిని న
నేకులకుభార్యయగునట్లు జోకువెట్టె.

గీ. అంత సేనానిఁగోరెడు నంబుజాస
నాది బృందారకానీకవ్యాహృతుఁడయి
యగ్నిహోత్రుండు జాహ్నవియందునునిచె
నైశ్వరంబైన వీర్యంబు నాక్షణమున.

గీ. ఆమెహుత వహనిక్షిప్తమైన వీర్య
మునుభరింప నక్షమయయిపొందిచింతఁ
దుహినపర్వత నికటమందుఁగల కాన
నంబునందు శరవణంబునందువిడిచె.

గీ. అందుఁగృత్తికలుముదంబునొంద షడ్వి
ధముఖతామరసంబులఁ దనరునట్టి
తారకాభిధధ్వాంత విధ్వంసియైన
మహాముప్రాదుర్భవించె షణ్మాతురుండు.

గీ. శాస్త్రవిహితమైనట్టి యజ్ఞంబునందు
విబుధులకొసంగునట్టి హవిస్సువలెది
వౌకసులకది త్రైవిధ్య మాస్థవినుము
వత్స! శ్రీరామ! శతపత్ర పత్రనేత్ర!.

గీ. కేశినీసుమతులను పంకేజదళన
యనలచేలంఘిత ప్రథమాశ్రముండు
సారసాప్తసంతతిజుఁడు సగరనృపుఁడు
కాపురంబుండె యోధ్యా నగరమునందు.

గీ. అతఁడుపుత్రీయుడగుట భార్యలనుగూడి
తపముగావించెఁ బ్రీతివత్సరశతంబు
భృగుమహర్షియు సంప్రీతహృదయుఁడయి త
నూజసంపత్తి గలుగగననుగ్రహించె.

సీ. పత్న్యులిర్వురిలోన వైదర్భికేశిని
కనెసుతున నసమంజుఁడనెడువాని
నరువదివేలకొమరుల యవీమసి
సుమతికనె నసమంజుని చరిత్ర
మసమంజసంబౌట నాతనిసగరుండు
త్యజియించి యశ్వమేధంబుసేయఁ
బూనితురంగమమును విడిచెనదియు
దానవవేషంబు దాల్చినట్టి

గీ. పాకశాసనుచే హరింపంగఁబడియె
నష్టమైనట్టి యాయాజనహరి వెతక
సామతేయులువెడలిరి సగరసూను
లందరుసపర్వతంబైన యవనితలము.

గీ. త్రవ్వినాగలోకమును విధ్వంసితాంధ
కారఁజేసిరి నిజనఖకాంతిచేత
వారుతపదీప్తినజ్ఞాన పటలహారి
కాపిలక్రోధమునఁ బతంగంబులైరి.

గీ. పౌత్రునసమంజసుతు రాజుపలికెనిట్లు
సప్తిఁగైకొనివచ్చి యీసత్రతంతు
వుఁ బరిపూర్తిచేయుము లేకపోయెనేని
తప్పదికమీఁదగలుగును గొప్పముప్పు.

గీ. అతఁడు నాగలోకంబున కరిగియచట
భస్మమైనట్టి తండ్రులఁ బారఁజూచి
సాశ్రుఁడై తండ్రులకుఁ దర్పణాంజలినిడఁ
గోరియచ్చోటఁదిరిగెడు గుఱ్ఱముఁగొనె.

గీ. వైనతేయుండు వారలమేనమామ
యంశుమంతునితోనిట్టు లనియెఁబ్రీతి
దేవశైవలినిచటికిఁ దెమ్మువత్స
యదియెపరగతి వీరలకందఱకును.

గీ. అంశుమంతుఁడు తెచ్చిన యాతురంగ
ముఁగొని యశ్వమేధంబును బూర్తిచేసి
తనయులచరిత్రమంతయు వినిసగరుఁడుఁ
పుత్రశోకంబువలననె పోయెదివికి.

గీ. అంతనంశుమంతుండు రాజ్యంబునేలి
చాలకాలంబువఱకును క్ష్మాభరంబు
నాత్మజుఁడగు దిలీపుని యందునునిచి
తపముఁజేసెను హిమపర్వతమ్మునందు.

గీ. ఆదిలీపుఁడు దివమునకరిగెనంత
నతనిసుతుఁడు భగీరథుఁడాలకించి
వైనతేయోక్తవృత్తంబు దానవారు
లతటిని నరతటినికాఁ దలంచెఁజేయ.

గీ. ఆభగీరథు గోకర్ణమనెడిసిద్ధ
భూమిలో ఘోరమగు తపమునుసలుపఁద
యాపరుండు గోకర్ణేశుఁ డమరనదిని
నుత్తమాంగంబున వహింపనొప్పుకొనియె.

సీ. అంతవీచికనిచయాచ్ఛాదిత దిగంత
గగనాంతరయగుచుఁ గంజవైరి
శంఖసంభిన్న బుత్బునికరమౌక్తిక
వ్యాప్తమై యపథప్రవర్తలైన
హరితురంగంబుల మరలింపనాయాసి
తానూరువునిఁగల దగుచు ఫేన
సంఛన్ననైజగజంబు నన్వేషింప
సంభ్రాంతుఁడైన నిర్జరవరుండు

గీ. కలదియగుచు మహాద్భుతకర్షణమున
శాఖములగాంచినంతనతన్మజములని
తలఁచి దివసేశ్వరుఁడు మూఢతముఁడుగాఁగ
నుదకమయమయి యుడువీథియొప్పుచుండ.

గీ. భ్రమపరిభ్రమద్విప్లవప్లవవిమాన
నీలఘనశైవల కృతదిఙ్నికరరేఖ
యగుచునవలేపయుక్తమై యమరతటిని
భవజటాటవి కుహరంబుపడెను వేగ.

గీ. సురతరంగిణి భవజటాజూటమందు
నుండిబయటికిరాలేక యుండియచ్చోట
దూర్వాశిఖలగ్నమైనట్టి తుహినకణము
సామ్యమువహించె భవునకసాధ్యమెద్ది.

గీ. శానకాప్రదేశమున గీర్వాణనదిని
రక్షకుండైనదేవు క్రౌర్యంబుచేత
క్షీణహృద్రథుఁడగుచు భగీరథుండు
స్తుతియొనర్చెను పార్వతీపతినిగూర్చి.

గీ. ఆస్తుతిఁ బ్రసన్నుఁడైన ఫాలాక్షువలన
విడువఁబడినది యొకజలబిందువైన
గరళకంఠుని యుత్తమాంగంబునుండి
యేఁడుపాయలై ప్రవహించె నీజగమున.

గీ. వానిలో మూఁడుపాయలు ప్రాచిదిశకుఁ
బశ్చిమంబునకును మూఁడు పాయలేగె
నొక్కటేపితృతర్పణోద్యుక్తుఁడగు భ
గీరథునిమార్గముంబట్టి పారెవేగ.

క. భాగీరథి జహ్నుమువుని
యాగక్షేత్రంబునంత వ్యాపించుటచేఁ
ద్రాగిమునీంద్రుఁడు దానిని
లాఁగరిగుండవిడిచె నుతుల్గా శాంతుండై.

క. అలభాగీరథిచేఁ దం
డ్రులపరలోకమున కనిపెను భగీరథుఁడా
వలనిజ పురమునకరిగె న
తులితుఁడు సంపూర్ణ హృద్రథుండగుచువడిన్.

వ. అంతదాశరథి భాగీరథీవృత్తాంతంబు నాకర్ణించి యానదినిదాటి విశాలయనుపురినివిలోకించి యిదియెవ్వరిదని గాధికుమారునడిగెను. ఆయనయిట్లుచెప్పెను. పూర్వకాలంబున సురాసురులకు సుధానిమిత్త మన్యోన్యవైరముకలుగ విశ్వరూపుఁడు మాయావిశ్వమోహినిని బ్రదర్శించి శతధారపాణినిచే దైతేయనిధనంబుగావించెను. వారితల్లిదితి మిక్కిలికోపముతో శతమన్యుని శాసించు కుమారునిఁ బడయఁగోరి పతియగుమారీచునియాజ్ఞచేఁ గుశప్లవంబున బహుకాలము తపస్సునుగావించెను. శతధారపాణి కైతవంబున నామెకు శుశ్రూషచేయుచుఁ బాదకలిత కచకలాపయు నాపన్ననిద్ర

యగునీమె నపవిత్రనుగా నాలోకించి తదీయజఠరాసగాహితుఁడై పిం డము నేఁడువిధములుగా ఛేదించెన్నైన. దితియును విదితతనయవృ త్తాంతయై యాఖండములనాఖండలునిచే సప్తమరుత్తులుగాఁ జేయిం చి త్రివిష్టపమును బ్రవేశించెను. తర్వాత.

గీ. అవతరించె నలంబుసయనెడునామె
యందునిక్ష్వాకునకు విశాలాభిధేయుఁ
డతఁడునిజనామమున విశాలనొకపురిని
నిర్మితిమొనర్చె మిక్కిలినెమ్మితోడ.

వ. అనంతరము తద్వాస్తవ్యుఁడగు సుమతియను నృపతిచేఁ గృతాతిథ్యుఁడై సరాజపుత్రుఁడై భగవానుఁడు విశ్వామిత్రుఁడు ని శీథినచ్చటఁగడపి మిథిలానగరమునకుఁ బ్రయాణమైపోవుచుఁదపస్విప్ర వరుఁడగు గౌతముని యాశ్రమమునఁజూపించి తద్వారానుషక్తమగు కథనిట్లుచెప్పెను.

గీ. వృషుఁడనార్యపథంబున నీస్థలమున
గౌతమునిధర్మపత్నినిఁ గలసినముని
వృషునిసైఁగ్రోధమూని నిర్వృషుఁడఁగాఁగ
భార్యనశ్మమ్ముగాఁగ శాపంబునిచ్చె.

క. శ్రీరాముఁడీవనమునకుఁ
జేరినచో శాపమువిడిచెదవని సతితో
గారవమొప్పఁగ ననిముని
చేరెహిమావనిఁదపస్సుఁ జేసికొనుటకై.

క. ఈవిధముగ వెనువెంటనె
దేవసమూహంబుచే విదితవృత్తాంతుం
డై వృత్రఘ్నుఁడు పితృనను
భావమునసజావృషణముఁ బడసెఁ మరలన్.

క. కనుకవిముక్తైన నహ
ల్యను మునిచంద్రుఁడు గ్రహించునని రామునితో
డను కౌశికుఁడాయాశ్రమ
మునకుర్జనని వెళ్ళెదించె మోదంబలరన్.

గీ. దుఃఖమునకుసుఖముకు హేతువురజస్సె
యోగతియ గౌతమముని భార్యకునునయ్యే
నేరజస్సుననామె వికృతినిఁబొందె.
రామునాపాదరజమునఁ బ్రకృతిఁబడసె.

వ. ఆయాశ్రమమున నహల్యాగౌతములచేతఁ జేయఁబడిన యాతిథ్యమును విశ్వామిత్రుఁడు రామలక్ష్మణసహితుఁడై స్వీకరించి మిథిలోపకంఠభువియందుఁగల జనకయజన భవనమును బ్రవేశించెను. వెంటనే జనకునిచే విధిప్రకారమభ్యర్చితుఁడగుడునందు నిమికులపురోధ యుగౌతమునికుమారుఁడునగు శతానందుఁడు రఘునందనునితో నిట్లనెను.

సీ. ఈమునీశుఁడుక్షాత్రి వృత్తంబునందుండి
బ్రహ్మకుమారు నాశ్రమముచేరి
షడ్రసోపేత భోజనమువడసి యది
సురభిమహత్మ్య మంచుంగనుఁగొని
యద్దానినిమ్మని ప్రార్థింపవైరించి
యాయనప్రార్థన నీయకొనమి
భయయుతమగుచు నంబాయనఁగొనిదాని
భయయుతుండై దాని బలమువలన

గీ. బహువిధంబులనద్దానిఁ బడయలేక
భయముపడిన కౌశికుఁడు తపస్సువలన

బహువిధాస్త్రములనునేర్చి పలుమఘ సమ
రంబుగావించి కామసురభిఁగొనుటకు.

వ. వశిష్ఠుని బ్రహ్మదండంబున నిరస్తసమస్తాస్త్రుండయ్యె. అపుడీతఁడు జాతవ్యలీకుఁడై క్షాత్త్ర తేజముకంటె బ్రాహ్మ్యమేమహత్తరమైనదని నిశ్చయించుకొని దానిసిద్ధికొఱకు దక్షిణాశయందుఁ దీవ్రతరతపోనిష్ఠుఁడయ్యెను. అనంతరము సూర్యవంశపురాజగు త్రిశంకుఁడు శరీరసహితుఁడై స్వర్గలోకముఁ బొందఁగోరి కులగురువగు వసిష్ఠునిచే నిరాకృతుఁడై, నిర్బంధకుపితులగు నాయనకుమారులగు మహోదయాదులచే దత్తచండాలభావుఁడై యీయనశరణమునుగోరెను. ఈయనయు నాత్రిశంకుని మనోరథమునుఁ బరిపూర్తిగావించుటకుఁ గ్రతువునొకదానిని బ్రారంభించెను. ఆత్రిశంకునియజ్ఞమునకువచ్చిన బ్రాహ్మణులయందు రాకుండినవసిష్ఠపుత్త్రిలను శాపమువలన నీతఁడు శ్వభక్షకులనుజేసెను. అనంతరము క్రతుభుగ్వర్గము సహితమురాకుండెను.

సీ. తనదుతపోమహాత్మ్యంబున నీతఁడు
నిహ్నుతనృపవేషు నీలవాసు
వర్షార్ధరాత్రింబువంటి యాకారుఁ ద్రి
శంకునిఁబంపెను స్వర్గమునకు
సంజాతమన్యుఁడై శతమన్యుఁడు దివంబు
నాశ్రయించినవాని నవనిఁద్రోచె
నంతఁద్రిశంకుఁడా యంతరిక్షంబున
ననలంబమందె నీయనయనుజ్ఞ
గీ. నంతనదితినందన బృందయాచనఁ బ్రతి
సృష్టినిర్మాణకర్మఁ బరిత్యజించి

యాస్థలినిఁదపః ప్రత్యూహమగునటంచుఁ
బశ్చిమహరిత్తునందుఁ దీవ్రతరమైన.

వ. దపమును బుష్కరంబునఁజేయుచుండ నీతని నంబరీష యజ్ఞపశువినాశ ప్రాయశ్చిత్తార్థ మనేకగోవులను మూల్యముగాని చ్చి నరపశువుగా కొనఁబడి తేఁబడిన ఋచికునిమధ్యమపుత్త్రుఁడు శున శ్శేపుఁడు శరణమునుఁగోరెను. ఈభగవానుఁడు నిజతనయ వినిమ యంబున నాతనిరక్షించుటకునున్ముఖుఁడై పరాఙ్ముఖులైన కుమారుల ను హావిష్యందాదులకు వసిష్ఠపుత్త్రదశనొసఁగి గాథాద్వయప్రీతుల గు నింద్రోపేంద్రులచేత నంబరీష శునశ్శేపులను పరిపూర్ణమనోర థులనుగావించెను. పిమ్మటఁ దపస్సుఁజేయుచున్న యీాయన మేన కసంగమమువలనఁ జిరకాలము తపోభంగమున కంగీకరించెను. తర్వాత నీయన పశ్చాత్తాపాభిభూతుఁడై హిమవత్పర్వతంబునఁ గౌశికతీరంబున నఘోరతపంబును గావించెను. అచ్చట జంభారిప్రే షితయగు రంభను శైలమగునట్లుశపించి పూర్వదిక్కున నిరస్తని శ్వాసుఁడై తపస్సునుఁజేయుచుండ నీయనతపోగ్న్యైవ్మ విహ్వలి తుఁడగు దేవసఖుఁడు. తామరసాసనుండుసమీపించి జితేంద్రియత్వం బున బ్రహ్మర్షివైతివి; వసిష్ఠుడును నిన్నిట్లనుగాత మనిపలికెను.

క. బ్రాహ్మణుఁడుపనయంబున
బ్రహ్మత్వముఁజెందినట్టి పద్ధతిగానా
బ్రహ్మకుమారునిరూపణ
బ్రహ్మర్షిత్వంబునితఁడు వడసెఁ బేర్మిన్.

చ. జనకుపురోధచేనిటుల శ్లాఘితుఁడై కుశికాత్మజుండు రా
మునిని సుమిత్రిజుఁగలిసి మోదముతో నటు రేయిపుచ్చి యా
వనభవమిత్రుజ్యోతిపికి బ్రాతినిఘాందసు కర్షృమిచ్చె సా
మనసపవిత్రియు క్తమయి మాన్యమునై తనరారుదానిన్.

వ. తర్వాత జనకరాజధానిని రామలక్ష్మణ నిరీక్షణ కౌతుకమున ననవరత పతితవికచకువలయ నిచయోపచీయమాన మేచక మరీచి మనిమ్లుచమునఁబౌరనారీలోచన కాంతిఁగవచిత నరపతిపథంబును విశ్వామిత్రుఁడు ప్రవేశించి దశరథతనయులకిట్లు చెప్పెను. ఈనగరియందు యజ్ఞమునారంభించిన జనకరాజు భాగ్యవశంబున సీతానామధేయభాజను కన్యారత్నమును భగవతిరత్నగర్భ కనెను. ఈపురియందు మరియొకమహాత్మ్యమేది వర్ణనీయము.

సీ. వననిధియేదేవి వసనమైయొప్పారుఁ
బీఠికహాటక పృథ్వీధరము
ఏయమ్మహారమై యొసగుఁనోసగరసు
తుల దివిమార్గబంధువు సురనది
ఏయమకెసఁగునోకృత కాద్రియగుచును
బ్రిధమపురుషసూక్త రరదనంబు
అట్టిసీతాదేవియమ్మకు మిథిలను
బ్రిసవగృహంబంచుఁ బల్కుచుంద్రు
గీ. అచటసీతావివాహార్థ మమరదుష్క-
రంబయిన ధనురారోపణంబు పణము
గాగఁగల్పనజేసెను క్ష్మావరుండు
జనకరాజర్షియెంతయు సంతసమున.
గీ. అంత దేవసభకుఁ దుల్యమైతనర్చు
నట్టిజనకునిసభకు మహర్షిచేరెఁ
జాపవంతులు కోసలక్ష్మాప్రసుతులు
చాపదర్శనలోలురై చనిరిరువురు.

వ. అచ్చట నుపవర్ణిత దశరథతనయ వృత్తాంతుండగు కౌశికుఁడు కౌశికామర ప్రముఖులచే మహత్తరమగు నాకులమందు

దేవారాతియందుంచఁబడినది విశేషముగ సీతాశుల్కార్థము నావలన రక్షింపఁబడుచున్నదని జనకప్రదర్శితంబైన చాపారోపమునకు రాముని నాజ్ఞాపించెనంతట.

సీ. రాముబాహుబలంబు ప్రకటింపగా ధను
ర్వంశగుణారోప పణముచూడ
పద్మినీనాథు నన్వయమునమాత్రమె
యాభరణంబయి యలరలేదు
ఆధనుర్భంగమా యవనిపాలకులదో
స్తంభదంభంబు మాత్రింబెకాక
యపరమా సీతామహాదేవి చిత్తస
హస్రపత్రము నపుడపహరించె
గీ. రామభగ్నకార్ముక భువరవమువలన
నింగి భూమియునంతట నిండెఁదృప్త
లైన క్షత్రియకుల యశోహంసజాత
మునకు జీమూతనాదమై పొల్చెమరియు.
గీ. వీరలక్ష్మి ప్రవిధమ ప్రవేశనమయ
మందుఁ బుణ్యాహఘోషమై యలరెనింకఁ
బరిణయముకోసమై సీతభావమందు
మంగళారావమగుచు నెసంగెఁగాదె.

ఉ. గట్టికలాగరెండయిన కార్ముకమందు జనించినట్టి యా
గట్టిరవంబు తత్క్షణమ కాష్ఠములన్ వడివ్యాప్తిఁజెంది యా
దిట్టరిరామకీర్తి సతిదేశములందుఁ బ్రయాణథక్క మ్రో
తిట్టలమాచుఁ జాఁజెనపుడెంతయు శ్రోతలు మోదమందఁగన్.

వ. అపుడు సీతావివాహకృతనిశ్చయ జనకప్రేషిత దూతాహూతుఁడై పురోహితాభ్యుపగమంబున

సీ. గీర్వాణనారి సంగీతగోష్ఠీముఖ
మునఁదిలకమగు నెవ్వనియశంబు
శ్రీవిష్ణుఁడెవ్వనిచేఁ బితృమానుఁడ
య్యెను ధారుణిసురాజ్ఞి యెవనిచేత
నయ్యెనో దేవేంద్రుఁ డాజిసంకటముల
నే వీరు ముందుజనించునట్టి
స్యందనకేతనా చ్ఛాదనాదికదశ
దర్శనముననె దుర్దశనువీడె

గీ. నాదశరథుఁడు మిథిలకునరిగెనంత
జనకుఁడు సుధన్వనాముని సంగరమునఁ
జంపిసంకాశ్యపురమున నుంపఁబడిన
యనుజునిఁబిలిచెను కుశధ్వజాభిధేయు.

వ. తర్వాత వారిచే దశరథుఁడు సపురోహితాభ్యర్చితుఁడై పుత్రులకు గోదానమంగలమును నిర్వర్తించెను.

గీ. శ్రుతినియోగంబువలనన హుతపదార్థ
మును గృహస్థునుండి శుచిగొనిన తెఱఁగున
రామచంద్రుఁడునుం దశరథునియాన
జనకభూపాలువలన భూజనుగ్రహించె.

వ. ఇదియాశ్చర్యము.

చ. గుణమును దేవచాపమునఁ గోటికమీరఁగఁజేర్చి గాధిపు
త్రునివచనప్రకారమున దూఁకొనెసీతను రామభద్రుఁడా
తనియనుజుండు లక్ష్మణుఁడు ధాత్రిపుఁడౌ జనకాఖ్యునెమ్మదిన్
గుణములనేకముల్ చొనిపి కూడెనుఁ బ్రేముడి నూర్మిళాభిధన్.

గీ. వెంబడిని కుశధ్వజుని యోగంబువలన
మాండవీశ్రుతకీర్తి నామకమడఁతుల

వలనగృహమేధులైనారు భరతశత్రు
ఘ్నులనెడి వారలిర్వురు హర్షమొదవ.

వ. అనంతరము దశరథుఁడు విదేహులవలనఁ గృతవివాహు లగు తనయులతోసహా ప్రీతినివర్తమానుఁడై మార్గమధ్యమున సంవర్తసమయ సముజ్జృంభిత హుతవహ దుస్సహ రోషభీషణుండును దుర్వారపరాక్రముండును క్షత్రివర్గగర్వ సర్వంకష పరశ్వధధారాధీన రుధిరధారాకల్పిత పితృతర్పణుండును దర్పవతాగ్రేసర సమగ్రప్రతాపుండును తపోవల్కలవసానుఁడైనను వాసనావశంబున నతిపరిముషిత యుద్ధశ్రద్ధుండగు భార్గవరాముఁడను మునినిజూచెను. వానినిరీక్షణంబున దశరథుఁడు ప్రక్షీణహర్షుఁడయ్యును మహర్షుల తోసమమగు సపర్యనొసంగి యార్యశీల! కుశలమేయని యడిగెను.

సీ. భృగుపతిదశరథ పృధ్వీశ్వరుఁడనుప్ర
సన్నవాక్యంబును సరకుఁగొనక
ప్రశ్రితుఁడగురామ భద్రునిఁగనుఁగొని
హరజీర్ణచాప భంగాత్తకీర్తి!
యీపరశువుశక్తి నెఱుఁగవునీదోర్మ
దంబు నెఱుఁగనిప్డు దలఁచునట్టి
యీకార్ముకంబును నెక్కుపెట్టుమనంగ
రాముఁడుదాని శీఘ్రముగ్రహించి
గీ. సగుణముగఁజేసి యందులోశరముయోజ
నంబుగావించియుఁ దపోధనత్వమెఱిఁగి
వానిజీవితమున దయమానుఁడగుచు
రాముఁడుదూ్భత యుద్ధవిరాముఁడయ్యె.

వ. మరియును.

గీ. అల్లభృగువంశసంభవంబై నయట్టి
చాపదండము జమదగ్ని సంభవులును
ప్రిహ్వాభావంబుపూని కేవలమురాఘ
వార్పితగుణులై యుండిరి యాక్షణమున.

గీ. ఏకకాలంబునందుఁ బ్రాప్తించినట్టి
చాపభార్గవరాముల సద్గుణములు
ఋజుతయందుండి వక్రిత ఋజుతవక్రి
తవలనఁబడసి యుండెఁద త్క్షణమునందు.

వ. అమోఘమైన రాఘవశరంబున భార్గవునిస్వర్గతి నిరోధిం
పఁబడెనట్లగుట యుక్తమే ఏలయన

గీ. ఘనులకునరుండుచేయు నాగమ్ముమిగులఁ
దదనురూప ఫలము ప్రసూతమగుఁగాదె
క్షణమురాఘవుగతికి విఘ్నమ్ముచేసి
పరగతికిహానిఁ బడసెను భార్గవుండు.

వ. తర్వాత జామదగ్ని సామర్థ్యప్రీతిఫలిత పన్నగపరివృఢ
భోగభుజాభిరాముఁడగు రాముని నవిరలమాలింగనముచేసి శిరంబు
మూర్కొని దశరథుఁడు పరిఖవలెఁ బరిసరంబునఁ బ్రవహించుచు
న్న సరయూనద్యావేష్టితమగు నయోధ్యను సదారులగు దారకుల
ను నీరంధ్రిత గవాక్షములగుండ సాదరంబునఁజూచుచున్న పౌరపు
రంధ్రుల కటాక్షములచేత సౌందర్యవంచిత తాపింఛములచేఁ బిం
ఛాతపత్రాయమాణ ధవళాతపత్త్రుఁడై ప్రవేశించెను.

గీ. వ్రీడనస్ఫుటమగు స్మరక్రియలచేత
నానవోఢలమిగుల సౌఖ్యమునఁబడయు
దశరథసుతుల యౌవనదశనిపుణుల
నల్పూరాదిరసము సేవనంబొనర్చె.

గీ. అలత్రియీదృష్టిచేత విద్యవలె జనక
రాజుకొమరిత వల్లనరాఘవుండుఁ
దర్భపత్రాగ్రధిషణుండు దశరథసుతుఁ
డమితమగునట్టి యానందమనుభవించె.

క. మునిజన చాకోరఘునా!
ఘనగగుఁడారోహిణీ జగద్ధితకర ధా
రుణిదేవోపాధిప ధా
రుణిదేవసుభాషిత స్వరూపిణిమాతా!.

క. విద్యాసద్దానప్రద
వేద్యావై దేహివాణి వివిధాకారా!
వైద్యావికార రహితా
విద్యా సత్కీర్తిసాధ్వి విమజదళాక్షీ!.

గ ద్య ము.

ఇది శ్రీగాయత్రీ కరుణాకటాక్ష వీక్షణలబ్ధ బీజాక్షరత్రియ కవితా
విద్యావధానవిధానధౌరేయ సహజపాండిత్యశ్రీవత్ససగోత్ర పవిత్ర
షట్సహస్ర నియోగిభూసుర శాఖాగణనీయ పూసపాటివంశ
పయఃపారావార సంపూర్ణ సుధాకరాప్పయామాత్య
దత్తపుత్ర రంగనాయక విరచితంబైన
శ్రీమదాంధ్ర చంపూరామాయణమునందు
బా ల కాం డ ము . సమాప్తము.



ఓమ్


శ్రీగాయత్ర్యైనమః

ఆంధ్రచంపూరామాయణము.



—•అయోధ్యాకాండము.•—

కథాప్రారంభము.



క. మాయాది పంచశమనీ
మాయాసంకల్పజనని మధురాహిత దా
మాయామయసువిలాసిని
మాయామంత్రిప్రసాద మాధవిమాతా!.

గీ. అవనిపతులకు దుర్లభంబైన సుఖము
భుజబలమున దశరథుఁడు పొందినంత
మాతులుఁడు యుధాజితునిగ మంబునకయి
భరతశత్రుఘ్నులిరువురు పంపఁబడిరి.

చ. దశరథరాజుపుత్రుని స్వతస్త్రిజగత్పతి రామమూర్తినిర్
గుశలునినైజధారుణికిఁ గోరెనుభర్తగఁ జేయనెమ్మదిన్
గుశలము భర్మభూధరము క్షోణిభరోద్వహనంబునందు నా
దశరథునిల్లుమోయుటకు స్తంభముకాఁగఁదలంచెఁ గూరిమిన్.

వ. అనంతరము దశరథుఁడు మంత్రులతోనాలోచించి బృహస్పతిసమానులగు పౌరవృద్ధులను బిలిపించియిట్లనెను. శివంకరమతులును సుపథసంచరమాణులును ప్రాణులయందుదయమాన మానులును మానధనులును యశోసమార్జన జాగరూకులును జనోపతా

పసమ్మార్జనతత్పరులునగు మత్పూర్వపురుషులందఱును పరమసుఖ మునుబొంది దేవత్వమునొందినది మీకువిదితమేకదా! కావున నా మనీషుల మార్గానుసరులగు మాచేసయితమింతవఱకు సకలప్రజలు ను పరిపాలింపఁబడినదనుటకీ నాపరిపాలనమునందు ననుభవనీయుల గుమీరలే ప్రమాణముకదా! మీవలన నంగీకృతమగు నీతిశాస్త్ర ములయొక్క ప్రతికూలపదవిని లోకము జవదాటదుకదా! ఇంచుక యాచితవ్యమొండుకలదు వినుండు

చ. సురనరగీత్యభిష్టుతుల చొప్పున శస్త్రములందునేనియుఁ
సరియొకఁడుండకేతనకు స్వర్గములోభువినున్న యీజరా
భరమిదె తొలిసివేయుట కవారణమై తనరారునద్ది యీ
సరసిజమండమధ్యమునఁ జంద్రికమాద్రి జనించెనక్కటా.

వ. సమస్త క్షత్రివర్గ గర్వపాటన పరిష్కృతధారా పరశ్వధ భ రణభీషణవేషుఁడగు భార్గవభంగంబువలన నపరిచ్ఛిన్న శౌర్యశాలిని యు సౌజన్యభాజనుండును జనానురాగనిలయుండును నిర్మత్సరుం డును మత్సముండునగు శ్రీరామునియందుఁ జిరకాలధార్యమాణ విశ్వంభరాభారంబు నార్యానుమతంబుననుసిచి విశ్రాంతిసుఖంబు న నుభవించుటకుఁ గోరుచున్నాను; అనుడు ప్రావృషేణ్య పయోధర వ్యూహనినదాకర్ణన సముదీర్ణనిరతి శయాహ్లాద సంసర్గ నిరర్గలకేకాలాపములు కలాపినులవలె జనములు ప్రమదభవ కలకలస్వము ఖరిత హరిన్ముఖులైరి.

గీ. రాముపట్టాభిషేక ఘనప్రమునఁగాంతి
కాంచబ్రతూళనముచేయు కనులకరణిఁ
బ్రజలముఖమున నానందబాష్పవిసర
మబ్జమునయందు మకరందమట్లువొడమె.

వ. రాజు సంభవిష్యమాణ మహోత్సవోత్సుక జనసమ్మర్ద

జనిష్యమాణ రజోవాత్రితపాత పరిహారణేచ్ఛవలె రోమాంచ ప్రపం చంబునఁ గంచుకితాంగులై ప్రమాణాతీత ప్రమోదప్రసన్నులై హ ర్షప్రకర్షంబున ద్విగుణీకృతానందము నంతరంగమునందు నిరోధిం చిన సుమంత్రప్రముఖులగు మంత్రిముఖ్యులతో నిట్లనెను.

గీ. నీతిపాలన నేర్పరి నై తపోవ
నంబు నాశ్రయింపఁగసున్న నన్ను విడిచి
ముగ్ధభావంబువిడని రాముఁడ్వరితముగ
నాశ్రయించుటకీ జనులనుమతింత్రి.

వ. అనుఁడు వారలునిర్ధారిత నిజమనోరథుఁడగు దశరథున కు సవినయంబుగ నిట్లనిరి.

ఉ. నీపదవిన్ భవత్తనుజునిన్ రఘురాముని నిల్పియున్నచో
నీపురవాసులిష్ట భజియింత్రు స్వయమ్ముగఁ జిత్రమేమొకో
యాపదునారుపాళ్ల దొరనానలఁదోయుచు నాతనబ్బయా
నాపగనాథునిన్ మిగుల నాస్థఁజకోరము లాశ్రయించునే.

వ. రాజామాత్యసంభాషణానంతరము వరిష్ఠుండగు వసిష్ఠు నిశాసనంబునఁ బుణ్యతీర్థపరిపూరిత కనకకలశ భద్రాసనచ్ఛత్ర చా మరాది రాజ్యాభిషేకోపకరణాహరణార్థ మాసక్తమై పౌరవర్గము మంత్రితోఁగూడి త్వరపెట్టినంత

గీ. రామువినయాభిరాము హర్షజనితుఁడగుఁ
ప్రభువుదశరథుఁడు పిలిచిపలికెనిట్లుఁ
నీశిరమునఁ దిరీటమ్మునిల్పఁ బుష్య
మందు యత్నించుచుంటి నానందమలర.

వ. అనుటయు దశరథునిమనోరథంబును కౌసల్యకునివేదించి నిజభవనమునకేతెంచిన రామునకు భగవానుఁడగు వసిష్ఠుఁడావిః ప్ర మోదుఁడై కౌతుకమంగళమును నిర్వర్తించెను.

గీ. కాష్ఠవేదండకర్ణ సంఘట్టజనిత
నినిదములనిండ మంగళనినదముల ధ
రణిని మున్నెన్నఁడును గనరానిదగుటఁ
బౌరజనముల మోదంబు పరిఢవిల్లె.

వ. అప్పుడు—

సీ. నిశిచరవంశంబు నిర్మూలన మొనర్ప
నెవ్వారుతుకమూల హేతువయ్యెఁ
బ్రకృతి కుటిలమయి పరగునెవ్వతెమతి
గాత్రిమిత్రింబయ్యి గ్రాలుచుండు
నట్టిమంథరనామ కాబ్జసరసమగు
స్వచ్ఛమానీరంబు సైరిభమటు
శ్రీరామపట్టాభి షేకోత్సవమునాఁడు
కైకేయిహృదయంబు కరుణరహిత

గీ. మగుచుఁ గౌసల్యాతనయుని నడవిదిరుగఁ
బనుపఁగాఁదగునట్లు మథన మొనర్చె
మెల్లమెల్లఁగఁ గదలెడు మేఘపంక్తి
పైన పెనుగాలివీచిన పగిదినపుడు.

గీ. జనులసౌఖ్యమపహరింపఁ జాలునట్టి
మంథరవచనములచేత మానసమున
రామపట్టాభిషేక మోర్వఁగలేని
యీసుపుట్టెను కైకేయి కెంతొయకట.

వ. అంతనామె మంథరభాషితంబుల వివేకశూన్యయై పూర్వము దండకావనమున వైజయంతపురవాస్తవ్యుండగుశంబరాసుర సంగరసంగత వేదనాపనోదనార్థమై తనకునొసంగిన వరద్వయమును భర్తయగు దశరథునకు నివేదించెను.

గీ. మొదటిదవ్వానిలోఁ దనపుత్రుఁడైన
భరతునకునభిషేచన జరుగునట్లు
వన్యవృత్తిని రాముండు వనములందుఁ
దిరుగునట్లుగ రెండవదిదయితనరె.

సీ. ఆవరయుగమువిన్నప్పుడు చిరతప్త
తామ్రనారాచవే ధపరుషముయి
బ్రిద్దలుచేసి శ్రోత్రద్వయంబును సూనృ
తచ్యుతవిముఖుఁడౌ ధాత్రివిభుని
స్వాంతంబునన్ బుటపాకరీతిగఁబ్రితి
జ్ఞాతంబుగావించె క్ష్మాధినాథు
చిత్తంబునందుండిజీవనకళయయ
స్తంగతంబయ్యెను దావవహ్ని

గీ. శిఖలసంస్పర్శనంబునఁ జెలఁగిమండు
కుంజముననుండి పగుగిడ నరయుకురగి
మాద్రితనయు విరహవార్తమాత్రమునన
దహ్యమానుడై సుతుపేరిమఁ దక్షణంబ.

వ. దశరథుఁడెట్టకేలకుఁ బ్రాప్తచేతనుండై కైకేయితో నిట్లనెను.

సీ. ధరియించినట్టి సూత్రంబుత్యజించి రా
ముండరణ్యమునకుఁ బోవులీల
విడనాడుటెట్లొకో విశ్వజనులతని
చిరధృతపట్టాభి షేకముదము
ధర్మభంగభయానఁదనుజు వియోగంబు
పూనితి పూనితి నేనుకాని

ఆకల్పమపకీర్తి యబ్బెడుఁజుమినీకు
జాయధర్మార్తికి జననివంచు
గీ. రాగనయనాభిరాము శ్రీరాముబాలు
విడచిబ్రిదుకంగలానె జీవితముతోడ
విధివశంబునఁ బితృపతివేశ్మమునకుఁ
బనుపఁగై కేయి భార్యవై తనితలంతు.
వ. అనినదశరథునకు నిజమనోరథము నీడేర్చుకొనుటయం దాసక్తిగల కైకసోపహాసంబుగ నిట్లనియె
గీ. ఆత్మజుని మోహవశమున నధిపనీకు
సత్యవిప్లవమెంతయు సంభవించు
నాశ్రితమునకు విఫలత్వమబ్బెనేని
ఆఃశ్రితికి విహితంబైన యంజలిడుదు.
సీ. సత్యసంధుఁడు శిబిచక్రివర్తి కపోత
జీవనార్థంబయి శ్యేనమునకుఁ
దనశరీమునుండి తరసంబునిచ్చిన
కథవినలేదె నీ కర్ణయుగళి
మరియు నలర్కనా మకనృపచంద్రుండు
క్షితిదేవుచేత యాచింపఁబడి త
నవిలోచనము లాయ నకునిచ్చి స్వప్రతిజ్ఞ
పాలించిప్రథిత ప్రభావుఁడయ్యె
గీ. నసురసమరకాలమ్మున నవతరించి
నట్టిబాధావసాన మందాస్థనిచ్చి
నట్టివరములనిమ్ము వాక్యములరెంటి
జలలిపిగఁజేయనెంతయు వలదు వలదు.
వ. పలుమాటలేల!

గీ. ఋతగిరము నిర్వహింపు లే । దేని రాము
జననిసన్మానమునుజూచి । సైపలేను
చేయుచున్నయత్నంబుఁ ద్య । జింపవేని
చచ్చెదను నీవుచూడ వి । షమ్ముఁ ద్రావి.

వ. ఇట్లు పలుకుచున్న యామెతో మరల భూపతి యిట్లనెను. ఓసీ! కఠినహృదయ సతిపతిన్యాయరూపమగునట్టి కులవధూ సమాచారమును బరిత్యజించి దయావిహీనమైన వాక్యములనుపలికితివి.

గీ. శీలవతులందు ఘనతను । జెందవీవు
జనకుఁడభిషేకమిడుట రా । మునకు లేదు
నందనులఁగన్న సౌఖ్యంబు । నాకు లేదు
భరతుఁడిడరాదు నాకుని । వాపజలము.

వ. మరియుఁ గైకేయి!

గీ. వసనములగుత మతనికి । వల్కలములు
గృహములగుఁగాక నీరంధ్రి । వృక్షసమితి
పవ్వళింపులు కాఁబోవు । ప్రస్తరములు
నీదుచిత్తము కఠినమై । నెగడుపెట్లు.

వ. ఇట్లుభర్తచే బెదరింపఁబడియును మంథరాక్రాంతవృత్తిచే మేఘావరణాది ప్రతిబంధరహితంబై చంద్రుండుప్రకాశించుచుండ లతాచ్ఛాదిత చంద్రికాంతస్థలంబువలె నాయమార్ద్రచిత్త కాలేదు; కావున ముహూర్తమాత్రమైనను రామముఖావలోకన సుఖానుబుభూషుఁడగు దశరథుఁడు వెంటనే కుమారుని రామచంద్రునిఁ బిలిపింపుమని సుమంత్రునికాజ్ఞయిచ్చెను. సుమంత్రునివలన రాముఁడు శీఘ్రముగఁ బ్రాసాదముఁబ్రవేశించి తండ్రికినమస్కరించి సమీపమున ముఖవిలాసము మారుటఁగని భయపడినవాఁడై యిదేమిటని కైకేయినడుగ నాపాపచిత్తయిట్లనెను. వత్స! శ్రీరామ! నీతండ్రి పూ

ర్వమునాకిచ్చిన వరద్వయమును జెల్లింపుమన సానుశయతనయవాత్స ల్యంబున సత్యవ్రత్యాసత్రాసుఁడై గాఢశోకసాగరంబున మునింగి యున్నాఁడు. ఆవరయుగంబును జెప్పెదనువినుడు. ఒకటి నీవుముని వేషంబున నరణ్యంబునఁదిరుగుట, రెండవది భరతుఁ డవనినిబాలిం చుటయుననవుడు రాముఁడామాటలనువిని ప్రముదితహృదయుఁడై యామెకు వెన్నెలకోలుచేసి యిట్లువిన్నవించెను.

చ. భరతుఁడు ధాత్రిపాలనఁపు। భారముపూన భయంబునొందునో
అరయవనంబులందిరుగు। నప్పుడు తప్పుఁడనౌదునంచునో
దరమును బొందికావలయుఁ। దండిరిదుఃఖనిమగ్నుఁడయ్యెనం
బరొసగరాన్వవాయమున। మండనమూర్తియశోవిభూషుఁడుక్

గీ. దివ్యనిమ్నగ గంగధా। త్రికినిగోనిని
వాపమొనరించుకంటెను। బలముకాని
యీప్రతిజ్ఞయపూర్తి కా। దేనిమావ
లననెటులు పుత్రిశబ్దంబు। దొనరుమాకు.

వ. మరియు.

గీ. వనములఁ బొట్టఁబోసి కొ। మ్మనుచునాకు
వత్సనుభరింపుమనుచు న। వనిభరంబు
నాజ్ఞయిచ్చితిమాయందు। నరయఁదల్లి
పక్షపాతంబునాయందె। పాటెనీది.

వ. మరియు.

క. ఇరువురములనులాలించెడి
భరతుని నభిషేక్తుఁజేయ। స్వవచనమునఁ దం
డిరిపూననెంచెనే సం
బరమయ్యెడుఁగాదెనాకు। మాటావినుమా.

గీ. నావలననియ్యఁబడిన ప్ర । ణామమైన
పూర్వపాత్రికుఁ బాత్రిత । పుట్టుకున్నె
యనుచుభరతాభిషేక మి । య్యకొనునట్టి
పెద్దకొమరుని వాక్యముల్ । వినినతోడ.

వ. దశరథుఁడు రామునివియోగంబును సహింపలేక వజ్రవిదారిత పర్వతంబువలె నంతటను దవవహ్నిచుట్టుకొన్న వృక్షము మాదిరి దివస్పతి పదభ్రంశవిధురుఁడగు నహుషునిఁబోలె విచేతనుఁడై నేలఁగూలెను. అంతటఁగైక పితృనాజ్ఞనుబాలింపుమని రామునకాజ్ఞాపించెను.

గీ. తల్లియాజ్ఞమాలటుల సొ । దలధరించి
రాముఁడుసుజనవినుతుండు । ప్రథితయశుఁడు
క్షోణివలయంబుపాలించు । కోసమపుడు
వనమునకునేగఁ దానియ్య । కొనుచువేగ.

వ. కౌసల్యాదేవి సదనంబునకేగి యామెకునమస్కరించి నిజాభిషేకప్రతిబంధమ్మును గైకనిర్బంధమువల్ల దనవనవాసమును విన్నవించెను. ఆమెయావార్తనాలించి విదీర్ణహృదయయై విషదిగ్ధముఖశిలీముఖవిద్ధ శ్రవణయుగళయై వెంటనేభూమిపైఁబడి యిట్లు విలపించెను.

గీ. కంజశంఖరథాంగ రే । ఖలనమూఁడు
లోకములకు శుభకరము । నీకరమ్ము
నందుఁగాంతారకంద ఖ । ననముచేయఁ
గంకణమ్ము వసిష్ఠుండు । గట్టెనొక్కొ.

వ. ఇట్లు కౌసల్య విలపించుచున్న సమయంబున సౌమిత్రి యతిమాత్రప్రవృద్ధమన్యుఁడై శతమన్యుసమానుఁడగు నగ్రజునితో నిట్లనెను. ఆర్యా!లోకగర్హణమైన కైకవచనమున రజోగుణ జరా

సమాకాంక్షించిచిత్తంబునఁ గృత్యాకృత్య వివేకమూఢుఁడగు రాజుగారి ప్రతిజ్ఞాశైథిల్యంబున నిస్సృతంబైనవచనంబున రాజ్యమునువిడిచి య డవులందుఁ బర్యటనముసేయుటపాడికాదు. మరియునీకుఁ గోరకుం డఁగనే మొదటతండ్రివల్ల ధరణియొసంగఁబడినదికాదె! క్షత్రియన్న నో ప్రమాదముసంభవించినను ధర్మపథంబుకంటెను వర్ణాశ్రమరక్ష ణంబువలన శ్రేష్ఠమైనది. సాధారణముగఁ బురుషుని నిశ్శ్రేయస మునకు నియోజించునది. నిశ్చయముగ దైవబలము నతిక్ర మించి ధీరాత్ముఁడు పౌరుషముచేతనే ధర్మార్థకామమోక్ష చతుర్వి ధపురుషార్థములను సమర్థించవలయును.

సీ. అడవిఁజరించుట। నార్యనీపదపద్మ
యుగళమరుణిమందఁ। కుందుఁగాత
జ్యాకర్షణంబున। నాకరద్వయికిని
పాటలిమము సంభ। వమగుఁగాత
కైకేయిపరిభూత। క్ష్మావరుపలుకున
కును విధేయుఁడవుగా। కుందుకాత
నాధనువెప్పుడు। నమ్రిభావంబును
నిండుకూరిమిఁజూపు। చుండుఁగాత

గీ. మనుచుఁబలికెడుతమ్ముని। నాదరించి
సాంత్వవాక్కులతో రామ। చంద్రుఁడనియెఁ
బితృనిదేశమువత్స! స। విత్రకులజుల
కరయసర్వకర్మల గురు। వగునుగాదె.

వ. అనేకులు పితృనిదేశగౌరవంబునఁ గండు,రైణుకేయ,పూ రుప్రభృతులు,గోహత్యను, మాతృవధను, తారుణ్యవినిమయమును నిర్విచారంబుగఁగావించి యాచారవంతులలో నగ్రగణ్యులుగఁ బరి గణింపఁబడుచుండిరికదా! కావున నవశ్యము పితృనాజ్ఞచొప్పున నత

ణ్యమునఁ బ్రవేశించవలయు ననుడు విస్మృతపుత్రవాత్సల్యయగు కౌసల్య రామునితోడన కాననంబున కేగ నభిలషించుడు రాముఁడామె కు నమస్కరించి సవినయముగ నిట్లనెను.

సీ. గైకేయికార్కశ్య । కందలితవచన
మటవినేఁదిరుగంగ । నైనయట్టి
శోకానలంబున। సొక్కియున్నట్టి మా
తండ్రిదేహమునకుఁ । దల్లినీవు
ఉపచారమునుజేయు । చుండుమీ! యెన్నండ
నాదరణము సూప । రాదుదాన
నన్నయనంతర । మాయమతనయుని
మంగళముకోఱకు । మనమునందు
గీ. నమరపత్యగ్ని యమవరు । ణాదిసకల
దేవతాస్తుతిపూర్వక । దీవెనిచ్చె
నాశిషానంతరంబున । నాతఁడామె
పాదపద్మంబులకు నభి । వాదనమిడి.

వ. వెడలి యారబ్ధాభిషేకోచిత వేషయగు సీతాదేవిప్రాసాదమును బ్రవేశించెను.

చ. వనముననుండి మేఘపుర। వంబున మోదమునందు బర్హికాంతను ధనురావమాత్రమునఁ । ద్రాసిలఁజేయు పుళిందుమాడ్కి శోభనమున మోదమందు ప్రియ। భార్యనువేగఁగలంచె రాముకాననముచరించు ఘోరకథ । నంబునఁ దెల్పుటచేత నెంతయున్.

వ. అంత శ్రీరాముఁడు తనననుసరించుటకు సిద్ధముగనున్న సీతతోనిట్లనెను.

సీ. ప్రియశిరీషసుమంపు । మృదులంబుమాదిరి
ప్రకృతిపేశలమయి । కాల్చుచుండు

సీతను వెట్లు గ్లా । నింపనహించె దో
హరిణీగణగృహీత । మైనత్రికవి
సారినానాళి రా । తుతపరిసృతశోణి
తారుణశోక కాం । తారమందు
దుస్సహమైనట్టి । దుఃఖమేకాని సా
ఖ్యంబిసుమంతయుఁ । గానరాదు

గీ. అనుచుహితమగునట్టి వా । క్యములచేతఁ
బలువిధంబులఁ జెప్పమై । థిలికినపుడ
యడవులకుఁ దనతోడన । యరుగుడెంచు
నిచ్ఛకేమియు శైథిల్య । మెనయకుంట.

వ. ఆమెను తీసికొనిపోవనంగీకరించి యాతండనవసిత వ్యవసాయుని లక్ష్మణుని సమస్తభూషణంబులను శత్రుంజయాహ్వాయ మాతులదత్తమత్తేభంబును గజసహస్రంబుతోడ వాసిష్ఠుండగు సుయజ్ఞునకుదానముచేసి యగస్త్యకౌశికులకు మహార్ఘంబులగు రత్నంబులనొసంగి దానవవీర్యహారంబగు ధనువును నిరాతంకముగ రక్షించునట్టి కంచుకంబు ననఖ్యేయంబులగు బాణములతో ననుబంధించిన నిషంగమును నిర్వర్తితవీరపాణియగు కృపాణమును వరుణుని వలన జనకసదస్సునందొసఁగఁబడిన సమస్తాయుధజాతమును గైకొని నన్ననుసరింపుమని యనుగ్రహించెను. సీతాదేవియును నిజాభరణచయమును సుయజ్ఞునిభార్యకొసంగెను. అంతటలక్ష్మణుండును తనదగ్గఱనున్న ధనముతోఁ గౌసల్యాదేవి నాశ్రయించియున్న యుపాధ్యాయుని సంతోషపెట్టెను. అనంతరము సకుటుంబముగ నుంఛవృత్తిచేత జీవించుచున్న త్రిజటాభిధానుఁడగు బ్రాహ్మణునకు స్వహస్తనిక్షిప్త దండపతిత దేశావధికంబగు గోధనంబును కపింజలాది ద్విజులకు వివిధవిత్తములను రఘుపతిదానముచేసెను. తర్వాతవారు

పౌరనారీజన నిశ్వాసజంఝానిల చలదధరకిసలయాస్ర సలిలాసారమునను శోకాగ్నిచేతను దేహంబులును మనంబులునుదడిసి తగులఁబడి నిషిద్ధపరిజనానుగమనంబునఁ బ్రకాశిత ప్రవాససిద్ధాంతులై శుద్ధాంతమునుండి బయలుదేరిరి.

గీ. గగనచరులు సైతము మున్ను । గాంచనట్టి
జానకిని గాంచఁగారాదు । మానవులని
ధాత యోచించి జనులనే । త్రముల బాష్ప
సలిలములఁ గప్పివైచెను । సత్యముగను.

సీ. అడవులకేగు న । న్ననుసరించెదు సీత
యత్నాన వల్లకా । దన్న వినక
విడువడునన్ను బా । లుఁడు లక్ష్మణుఁడును
క్షణమాత్రమేనియు । ననుచుఁ దలఁచి
వారలు దనతోడ । వచ్చుటఁ దనతండ్రి
కిని తెల్పి వనమును । జనుటకొఱకు
రాజగృహంబు మ । రలఁ బ్రవేశించెను
రాముఁడప్పుడు దశ । రథునితోడ

గీ. మంత్రి రాముని రాక సు । మంత్రు విన్న
వించె భూపాలతిలకుండు । విష్టరంబు
నుండి మూర్ఛాగతుండయి । యుర్విమీఁదఁ
బడి పిశాచంబువట్టిన । వాఁడువోలె.

వ. సదారచిత పరిదేవనంబున సదారుఁడై వనవాసమును జేయుటకు నిశ్చయించెను. అప్పుడు సుమంత్రుఁడు కైకేయితో దేవీ! రామరాజ్యాభిషేకోత్సవ సముత్పన్నాహ్లాదాంకుర ప్రతిబంధకమైన యాగ్రహమును విడువుము. విడువుము. పూర్వకాలమున బ్రాహ్మణవరప్రసాదమున సకలప్రాణుల భాషల నెఱింగినవాఁడై శయన

సమీపమునఁ దిరుగుచున్న చీమలసంభాషణమునకు నవ్వినసీతండ్రిని నవ్వినకారణంబడిగి తద్వివరణము భర్తృమరణకారణంబని తెలిపినను వినక బహువిధంబుల నిర్బంధింపఁబడి కోపోద్దీపితుఁడగు రాజువల్లనవమానింపఁబడిన సీతల్లిమార్గము ననుసరింపకుమనెను.

గీ. అంతఁగేకయాత్మజ సగ । రాఖ్యవిభుఁడు
తనయుఁడగు నసమంజనా । మునివిడిచిన
కథను వేవేగముగ జ్ఞాప । కంబుచేసి
తనదుభర్తను వేనిరు । త్తరునిఁజేసె.

చ. సరయుతరంగిణిం బవయిచి । చంపఁగఁబడ్డ జనాపనిందచే
ధరణివరేణ్యుఁడాసగరు । త్యాగమునెన్న సమంజసంబగుఁ
బరయగసద్గుణంబులకు । నాకరమైనతగు రాముత్యాగమే
కరణిసమంజసంబగునొ । కర్కశచిత్త వచింపఁగాఁదగుఁ.

వ. అనుచు సిద్ధార్థుఁడను మహామాత్యుఁడనెను. కానికైకేయి తనపట్టుదల నెన్నివిధంబుల బోధించినను విడువకున్నంత దశరథునివలన సపరివారంబుగ నడవులకువెళ్లుటకు రాముఁడుసిద్ధేశింపఁబడి భూమినిత్రవ్వుకొనుటకు గుద్దలి, నడవిదుంపలను, బుడ్లను, దెచ్చుకొనుటకుఁ దగినగంపను నారచీరలజతను యాచించెనప్పుడు.

గీ. దివ్యలావణ్యసంపదఁ । దేజరిలెడు
నవనివిస్పష్టముగను సు । ఖార్హులైన
వారిమువ్వురకును నార । చీరలిచ్చెఁ
గటకటా! కయికేయియే । కఠినహృదయ.

చ. శివగుణవంతమైతనరు । చేలమునందు నిరాశఁజెంది యా
యవికులనాథుఁడానడిమి । యమ్మయనుజ్ఞ పరికారమప్పుడే
భువిసుతభాష్పసేకమున । మోటుతనంబును బాసినట్టి వ
ల్కవసనముఁ బరిమోదమునఁ । గట్టెనుజూచుచునుండనందఱుఁ.

వ. అప్పుడు సకలజనులు నాశ్చర్యమునుబొందిరి. నిర్వికార ముఖలక్ష్మీకుండగు నిక్ష్వాకుకులాధ్యక్షుని ప్రత్యక్షంబుగఁ జూచిన వారు శోకశంకుకీలితమానసులైరి. వారియాననములందుఁ బరంపరగా వికారముపుట్టెను.

గీ. నారచీరల రాముఁగ । నంగదుఃఖ
మందుటవసిష్ఠుఁడా విని । తాత్ముఁడయ్యె
రామయాథార్థ్యతత్త్వ ద । ర్శనముఁజూచు
నలమహర్షికి సాధన । మదియకాదె.

గీ. కాంచనాంబరమును విస । ర్జించినపుడు
వికి్రియనుగాంచు నారామ । విభునియందుఁ
బృథ్విఁబ్రత్యగ్ద్రుశులలో వ । రిష్ఠుఁడా వ
సిష్ఠుఁడేమాత్రమును వ్యథఁ । జెందలేదు.

వ. అపుడు సూర్యకులగురువగు వసిష్ఠుఁడు సుకుమారియు రాజకుమారియునగు మైథిలికిటువంటి వల్కలధారణ మయోగ్యమని వారించెను. అపుడు వనవాసయాత్రార్థము నమస్కరింపుచున్నకోడలినిఁ గౌగిలించుకుని సముత్పన్న పుత్రివాత్సల్యయగుకౌసల్య బాష్పగద్గదకంఠయై యిట్లనెను.

గీ. గ్రీష్మమున సూర్యునికఠోర । కిరణములను
నఖపచములగు కాననాం । తరముఁదప్పు
టడుగులనుబెట్టునినుఁగన్న । యడవిదేవ
తలనిమేషతకును హాని । కలుగునొక్కొ.

వ. అంతటశ్రీరాముఁడు జానకీలక్ష్మణసమేతుఁడై తండ్రికినిఁ దల్లులకును సప్రదక్షిణంబుగ బ్రణామమాచరించి నివారిత ద్వారపాలకనివహుండయ్యు నంతఃపురమునుండి బయలువెడలెను. దశర

థాజ్ఞాపరతంత్రుఁడగు సుమంత్రునివల్ల ముంగిట నరదము సిద్ధము చేయఁబడెను.

గీ. పచ్చగుత్తాలతేరెక్క । నిచ్చగించు
పగఁటిదొరమురుదటంజను । ప్రభవగిదిగ
వనముఁబోవఁ గోరెడు రఘు । వంశవిభుని
యగ్రిసరిసీత మొదటనే । యరదమెక్కె.

వ. దాశరథులును రథమునధిరోహించిరి.

గీ. సీతరాఘవధానిఁ ద్య । జించిమెట్లు
కాననోత్సుకయయ్యె నా । కరణిగానె
రావణాసురుని దగుసా । మ్రాజ్యలక్ష్మి
పోవనిచ్ఛగించెను లంక । పురమునుండి.

గీ. బాలులును వృద్ధులును రామ । భద్రునినుస
రింప నిర్ధనకాఁగూడ । దీపురమని
రజనిసమున బహుపరికా । రములఁజేసి
బయలుదేరెధరాదేవి । వానివెంట.

గీ. రాజభోగవిరక్తుఁడా । రాముతోడ
విధివశంబున నటవికి । వెడలుసుతకుఁ
బరిజనంబులబాష్పమ । భద్రమునుచుఁ
బాంశువులచేతనేధాత్రి । పరిహరించె.

గీ. రామవిభుననుసర రస । రహితులున్న
మాత్రిసంగణములు రాజ । మార్గములును
భోగనిర్ముక్త భుజగతఁ । బోలెనపుడు
రసరహితమయ్యె రాఘవ । రాజధాని.

వ. అంతదశరథుఁడు సావరోధుఁడై యయోధ్యానగరము నుండినిర్గమించి గత్యంతరాభావమున రామచంద్రునిఁ జిరకాలముఁ

జూచి సుమంత్రాక్రాంత స్యందనంబుననున్న రఘునందనుని యా లోకపథమతిక్రాంతమగుడు విగళ దశ్రు ప్రవాహుఁడై మూర్ఛనంది భూమిపైఁబడెను. అంతట సేవకజనవిరచిత మూర్ఛాపగమోచితోప చారంబులవలన లబ్ధసంజ్ఞుఁడగురాజు కౌసల్యసదనమును బ్రవేశించె ను. అంతటఁ శ్రీరాముఁడు నేను శ్రేష్ఠుఁడనను గర్వంబున బహుజనసం ఘమును దుష్ప్రవేశత్వమున మూర్ఛయందుముంచి మందాయమా నస్యందనవేగమున సమస్తజనవివేక రక్తోత్పలమును సంకుచింపఁజేసి మోహాతమసమునఁ దమసాతీరమును జేరెను. సహస్రభానుఁడును చరమగిరితటమును జేరెను.

గీ. రామునివియోగము భరింప । రామిజనిత
శోకమున వనముభజించు। లోకమునకుఁ
దమసతటభూజమూల స్థ । లములుగృహము
లయ్యెశయనముల్ పర్ణంబు । లాస్తృణములు.

వ. అంతనర్ధరాత్రమున శ్రీరాముండు సుమంత్రునితోనా లోచించి నిద్రించుచున్న జనసమూహమునువంచించి వైనతేయుని జవంబునతిక్రమించు నరదమున వేదశ్రుతి, గోమతి, నిష్యందికా,నా మనదీత్రియ విభూషితమై యిక్ష్వాకునకు వైవస్వతమనుదత్తంబైన వసుమతినతిక్రమించి సంచారయోగ్యంబులగు వివిధవనంబులును దు ష్ప్రవేశారణ్యములను లతాతృణపటలాచ్ఛాదిత రథార్వఖురన్యాస మార్గమున మందాకినీవీచికల సాహచర్యకారణమున గగనగంగాలిం గితశృంగంబైన శృంగవేరపురమను గుహుని నగరాలంకారంబగు తా పసతరువు నాశ్రయించెనప్పుడు.

సీ. శతసహస్రానీక । జన్మసమార్జిత
శుభకర్మముల దృశ్యుఁ । జూచిరాము

జననివరద్వయం । బునఁబాప్రిత్తమైనట్టి
తాపసేశ్వరుని వృ । త్తమ్మునువిని
శీతోష్ణగుణముల । చేతనుజ్జృంభిత
హర్షశోకంబుల । నవిరళమగు
బాష్పంబుల నిషాద । వర్యుఁడు సంపృక్త
వదనుఁడయ్యె నతండు । వచ్చికడకు

గీ. నంజలియొనర్చి రాముని । ట్లనియెస్వామి !
జనకుని నియోగపరతంత్రి । మనసులయిన
ప్రిభువరులతోడ మాటాడ । గాప్రియ్యభాష
నన్ను నెంతయుఁ బ్రేరేచు । చున్నదిపుడు.

వ. అనివార్యవిరోధ్యుద్భటభట దుర్గవర్గయుక్తమై యనుషక్త భోగ్యజాతనిర్భరమై మంథరాహృదయ వ్యథాకరమైన యానారాజ్యమున్నది. ఇదిక్రొత్తదికాదు. పూర్వమొకానొకకాలమున నొకమహారాజు దీనినిబాలించినాడు. ఇదేరీతిగ నీజనులు నన్నీ రాజ్యమునకు స్వీకరించినారు. కావున యించుకనుగ్రహించి పరిజనయోగ్యభాజనంబగు దీనినిబరిగ్రిహించి యీజనులను విడువక విస్మయనీయానుభావ మునిబృందంబైన యీదేశమున మందాకినీసందర్శన మందాయమాన జననీజనవియోగమున దశరథకథిత దుర్దశచతుర్దశవర్షంబులు మీరు గడపవలసినదనుచు.

గీ. ప్రార్థనాభాజ గుహునిస్నేహ । వాక్యములను
రామభద్రుండు ప్రీతిని । రాకరించెఁ
దల్లివాక్యముచే నల్క । ధారినైన
నేనుభూపాలనార్హుఁడఁ । గానటంచు.

వ. అంతట గుహునియనురోధంబున గంగానదీ తటరుహవృక్షాధఃప్రిదేశంబున సుమంతుప్రి నియంత్రితరథ్యములనున్న రా

మలత్కృణులకు మధుగుడాది మధురపదార్థమిశ్రితంబై పూజ్యులకి య్యఁదగిన మధుపర్కసహితంబగు నాతిథ్యమొసంగువానివలె నరవిందషండ స్యందమాన పుష్పరసశీకర నికురంబవాహినియై గంగాతరంగమారుతి మందమందముగ వీచుచుండ శ్రీరామునిగహనయాత్ర దుర్దశనుజూచుటకు సైపలేకనో యన నస్తగిరియందుఁదిరోహితుండైన దిననాథునిఁగూర్చి చరమసంధ్యను రాముఁడు పరిపూర్తికావించి యింగుదీ వృక్షాధఃప్రదేశమున సౌమిత్రికల్పితంబైన పర్ణతల్పంబున శయనించెను.

ఉ. భూమిజతోడ రాము తరు । మూలగృహాంనఁ బ్రవేశమాడు నా
రామునితమ్ముఁడిర్వురను । రక్షణసేయ భటుండుమాదిరికా
భూమినిఁబండినిద్దురను । బోయెడిభూపకుమారుఁడైన శ్రీ
రామునిఁగాంచి యేడ్చుచు ని । రస్యముచేసెగుహుండునిద్దురన్.

వ. అంతఁబ్రభాతంబగుటయు నుదయాచలశిఖరంబున సూర్యునియందుఁ దేజఃపుంజము కనఁబడఁగా జటాబంధులగు దాశరథులు భాగీరథీతటంబునుజేరిరి. అక్కడరాముఁడు ప్రహృష్టాంతఃకరణుఁడై సీతతోనిట్లనెను.

గీ. క్రితుతురగపథాన్వేషణ । కాలజనిత
కపిలకోపమహాజ్వరా । గదకరంబు
నయ్యతర్పణఁ బక్వభా । గ్యంబుగంగ
నాశ్రయింతము భగవతి । నాస్థతోడ.

వ. అనంతరము రాముఁడు సాంత్వనవచన నివారిత సుమంత్రుఁడై సౌమిత్రిసహితుఁడై శుభములనుగోరుచున్న సీతాసమేతుఁడై గుహానీతంబైన నావనధిరోహించి తనతోరానున్న నిషాదాధిపతినిసైతము నీవుమంచిభక్తినిజూపినావు; నీవిచ్చటనే యుండవలసినదని మంచిమాటల వానినివారించి శీఘ్రముగ గంగాప్రవాహము

నుదాటి వ్రీహ్యాది సకలసస్యసమృద్ధంబైన వత్సాభిధాన దేశంబునఁ బ్రవేశించి చలలక్ష్యవేధన చతురుఁడగునతఁడు వరాహాదిమృగము లను నాల్గింటినిజంపి యొకానొకచెట్టుక్రింద రాత్రినిఁగడపెను. మరు దివసంబున వన్యమార్గంబున వారుబయలుదేరి ప్రయాగ పుణ్యక్షే త్రంబున హోమధూమసమూహము వ్యాపించుచున్న భరద్వాజమ హర్షి తపోవనంబునఁజేరియుంచి యమందహర్షుఁడగు నామహర్షికి నమ స్కరించి యాయనవల్లఁజూపఁబడిన మార్గంబునఁ బూరోపప్లవంబై న యమునానదిని వెదురుపడవచేదాటి శమధనజన సంవిధానశమిత శాత్రవ సకలసత్వచరిత్ర విచిత్రంబగు చిత్రకూటాచలమునఁసేవించిరి.

చ. అనుజవినిర్మితంబునయి । యాత్మకునింపగు పర్ణశాలలన్
వనప్రియకంఠమున్ వెడలి । వచ్చెడునంచిత పంచమంబులన్
జనకునిపుత్రియోగమున । నందినిబొందిన సౌఖ్యమింపుగన్
గనియెనుచిత్రకూటమునఁ । గంజకులాప్తునివంశ్యుఁడెంతయున్.

వ. అంతవనసంచార నైరస్యంబున రాముఁడునన్నుఁజేరునని ప్రత్యాశాపరతంత్రుఁడగు సుమంత్రుఁడు గుహునిసమీపమునఁ గొన్నిదినములుగడపి నిరాశుఁడై యక్కడనుంచిమరలి యానందర హితమైయున్న యయోధ్యనుజేరి దాశరథిరహితుఁడై యీతఁడుతి రిగివచ్చుచున్నాఁడని విషాదాతిశయవిహ్వలులైన పౌరజనులవలనఁ బుట్టిన యార్తనాదంబున నంతర్హిత చక్రఘోషంబగు రథంబునుండి దిగి పుత్రవియోగంబును సైపలేక ప్రాణములనువిడువనున్న దశరథు నకు నమస్కరించెను. వానినిగాంచినతోడనే దశరథుండు విచేతనుఁ డై కౌసల్యాసుమిత్రలవలన నుపలాలితుఁడై రాముఁడెట్లు పోయెను? సీతయేమిచెప్పినది? సౌమిత్రి యేవ్యాపారముననున్నాఁడని పదేపదే బాష్పగద్గదవచనుఁడై సుమంత్రునడిగెను. అతఁడు రాజుతోనిట్లనె ను. దేవా! ఏమనివిన్నవింతును నేనుకఠినహృదయుఁడను.

గీ. సేవకోరిక వెంట వేం । చేయుజనమ
నోరథరథమ్ములకు నెంతొ । దూరులగుచు
జానకికినీకుమారులు । సావిదల్లు
లగుచు భాగీరథీవన । మందుఁజనిరి.

వ. మఱియు.

సీ. క్షోణీశ్వరాకామ । ధేనూద్భవంబైన
క్షీరంబుచే నభి । షేకవేళఁ
దడపఁగనావసి । ష్ఠుఁడునశక్తుండైన
శ్రీరామచంద్రుని । చికురభరము
అక్కటా!యిప్పుడా । యచలతనూజాత
నయననీరోత్పాద । నంబువల్ల
జటలుధరింప ని । షాదసమానీత
న్యగ్రోధదుగ్ధంబు । ననుతడిసెను

గీ. ధారణీదేవి సుతశాలి । గోరులందు
లక్కలేకెట్టునగపడె । నక్కటకట!
వనపథంబునఁ బ్రియునితోఁ । జనెడునామె
యాస్యమునెపుడు వైవర్ణ్య । మగపడదుగ.

గీ. రాత్రిలకిసశయ్యలయందు।రామునునిచి
దుష్టజంతువధార్థమై । దృష్టిఁబఱపి
వానిపదసేవ పుణ్యాల । భ్యమునధన్వి
వనములందుసౌమిత్రి య । స్వప్నుఁడయ్యె.

వ. ఈవిధముగ నుమంత్రునిచేఁబుత్రాదులచరిత్రమును దెలిసికొని దశరథుఁడు త్రియాతనువగు సూర్యుడస్తమించుచుండ దురంతశోకాక్రాంతయగు కౌసల్యను దత్కాలోచిత వాక్యంబుల నమాశ్వాసించి యిట్లనెను. పూర్వము నానావిధవృత్తు సమూహాము

చేత దివసప్రతిసంధఁన్నుండైయుండ సరయూనదీతీరమున మృగయే చ్ఛాకాలము సంభవించినది. అక్కడ.

సీ. మునికుమారుఁడు జలం । బును కమండలువున
ముంచుచుండంగ నేఁ । గాంచి యొక్క
మదకరీంద్రంబిందు । నుదకంబుద్రావెడుఁ
బుష్కరంబుననను । బుద్ధిఁజేసి
శబ్దానుసారము । శరముఁబ్రయోగింప
నాతండు నాచేత । నంతుఁగానిమె
నాతనితలిదండ్రు । లంధుల ముదుకల
కొమరునితోఁజావఁ । గోరి చితినిఁ

గీ. గోరుకొన్నట్టి వారల । కొమరుపేరిమ
చేతఁ జామన్న శాపంబు । సిద్ధమయ్యె
నాకునేఁటికి నీకును । నన్నుఁగూర్చి
విధివశం బేరికైనఁ ద । ప్పింపవశమె.

గీ. శూద్రసుందరియందు వై । శ్యునకునేను
పుట్టినాడను కావునఁ । బుట్టఁబోదు
బ్రహ్మహత్య దోషంబని । పల్కినాకు
దుర్గతుం డగు మునియేగె । స్వర్గమునకు.

వ. కనుక మునిశాపవశంబున మృత్యువశ్యమైతి నని రాము ని స్మరించుచుఁ గంతగతప్రాణుఁ డయ్యెను.

క. మునిశాప మమోఘుం బెం
దునుకాన ప్రతిక్రియేమి । తొడరని కతనం
బునఁ బదిరథములతని వ
శ్యునిఁజేసెను మరణమునకు । శూరతమెరయన్.

సీ. పరులచే నాక్రమిం ౹ పఁబడలేదు దివంబు
దివ్యకాంతలకు బం ౹ ధింపులేదు
సాకేతపురబహి ౹ శ్చత్వరము దివేంద్రి
భటుల సంకీర్ణతఁ ౹ బడయలేదు
ధారుణీమండల ౹ తాత్రిశార్థ మేనియా
దేశంబురాలేదు ౹ ధీవరులకు
నాకంబుఁజేరెను ౹ శోకవశంబున
దశరథుఁడాస్థర ౹ థములవిడిచి
గీ. దశరథావని విభుని స ౹ త్కథలవలన
గేకయాత్మజచేనైన ౹ కీడువలనఁ
రామచంద్రుని సుగుణకీ ౹ ర్తనమువలనఁ
గలుగు నంతఃపురాబలా ౹ క్రిందనమున.
గీ. దిఙ్ముఖంబులయందుఁ బ్రి ౹ తిస్వనములు
పుట్టె రాజులేనపుడు న ౹ భోతలమున
మ్లానమయ్యెను భగణంబు ౹ మహితలమున
దశరథుఁడుపోవఁగల్గు శాం ౹ తమ్ముగాంచి.

వ. తర్వాతఁ భరతాగమన పర్యంతము క్షితిపతిదేహమును రక్షింపవలసిన దను వసిష్ఠుని వాక్యముచొప్పున సచివుఁడు తైల భాండమ్మున శవమునునిచి దశరథుని కథనుజెప్పకుండ భరతుని వెంటఁబెట్టుకుని రమ్మని ప్రాతఃకాలమున దూతలను కేకయదేశమున కంపెను. వారు పవనాశ్వజవనజిత తురగములవలన సంకుచిత మార్గులై చని యశ్వపతిపురంబున దుఃస్వప్నదూయమానమానసుఁడై యున్న భరతునకు నమస్కరించి వసిష్ఠుని నిదేశమును దెలిపిరి. అతఁడు మాతామహుఁ డగు యుధాజితునివలన ననుజ్ఞాతుఁడై మాతులగృహంబు నుండి బయలుదేరిన యెనిమిదవనాఁడు కారణము

లేని సంతాపంబున సభయసంభ్రముఁడై సాకేతపురమును జేరెను.

గీ. పూర్వమున్నట్టి రీతిగాఁ । బురమునందుఁ
జారులందరులేకున్న । సరణిఁజూచి
పితృవనమ్మట్లుగా నున్న । పితృభవనముఁ
జేరె భరతుండు వ్యాకుల । చిత్తుఁడగుచు.

ఉ. తండ్రిని గాంచకుండుటను । తల్లిగృహంబున కేగి ప్రేముడిన్
దండముఁబెట్టి యాయమకుఁ । దల్లిరో యెచ్చటికేగినాడొ నా
తండ్రి వచింపుమా యనుడుఁ । దద్దయు భీరువుకాదుకావునన్
దీండ్రపువాక్కు పుత్రునకుఁ । దెల్పెఁదనివ్విధి నిర్దయాత్మయై.

చ. మునివలెరాముఁ డావిపిన । భూములయందుఁ జరించుకోసమై
జనకుని పంపుఁదీర్చుటకు । జానకితమ్ములతోడఁ బోవ నీ
జనకుఁడు వారిశోకమునఁ । జచ్చెను సంభ్రమచిత్తుఁడౌటచేఁ
గనుక యథేచ్ఛ నీవిఁకను । క్ష్మాపరిపాలనచేయు పుత్రకా.

గీ. ఆత్మజంబైన కేకచే । నహినిభీతి
లంగఁజేసెడు నల బర్హి । లాగు తనదు
వాక్కుచే భరతకుమారు । స్వాంతమప్పుడు
కలఁగఁజేసెను కైకేయి । కఠినహృదయ.

వ. అప్పుడు భరతుఁడు చిరకాలము విలాపించి విలుప్యమాన వివేకుఁడై కైకేయితో నిట్లనెను.

చ. పరిణతిఁజెందినట్టి ఖర । పాపపుటాకృతి వౌదుకాని న
ల్వురకును దల్లిగావనుచు । లోకులునిర్దయఁ బుత్రివంతులౌ
తరుణులు నిన్నుఁగూర్చి పురిఁ । దండములై పలుకాడునట్టియా
నిరసనవాక్యముల్ వినిన । నిక్కము నెమ్మదిఁదోచెనేఁటికిన్.

వ. అంత భరతుఁడామె వైపునుండి చూపునుమరలించి తమ్మునితో నిట్లనెను.

సీ. అవికలమైనట్టి । యర్యమవంశఁబు
దహియింపఁ బుట్టిన । తల్లికోప
మక్కటక్కట సజ్జ । నానీకహృదయంబు
నాశ్రయించికలంచు । ననవరతము
ననుసవనమునఁ బు । ణ్యాత్మలౌవారల
వల్లఁ బూజ్యుండగు । వహ్ని దేవుఁ
డాశ్రయాశాభిధ । నందుటమెట్లొకో
యనివిలాపించు వ । త్సనుఁగనుఁగొని
గీ. కామధేనువుసైతము । కంటనీరుఁ
గార్చె బహుపుత్రవతియగు । కారణమున
నిపుడు కోసలేంద్రునిపుత్రి । కేకపుత్రి
కెవ్విధంబున సుతశోక । మెనయునకట.
గీ. మంత్రములులేక వరముల । మహిపు ప్రాణ
వాయువును హరించెను కాల । వశముచేత
నగరముననుండి వెడలఁగ । నడచి పితృవ
నమ్ములందుంప నామెను । న్యాయమగును.
గీ. తనగుణమునకుఁ దగినట్టి । తరసభుజుల
అన్వయంబునఁగాక నీ । చాత్మకేకఁ
యకులమున నెట్టులుజనించె । నక్కటామ్రి
వనమునుత్పన్నమగు విష । వల్లరివలె.
గీ. ధర్మవిజ్ఞుండు భరతుఁడు । తమ్ముతోడ
నరకముననుండి వెడలెడు । కరణిగాను
తల్లిగృహమునసుండి తా । తరలెవేగ
జనపునీతివిహీననా । జననియంచు.
వ. అంతట మంత్రివర్గముతో భర్తృచితాధిరోహణమఖిల

పించుచున్న కౌసల్యాదేవిని సమీపించి యనేకశపథంబుల నామెను వారించి నిజకులాచార్యుఁ డగు వసిష్ఠమహర్షి నిదేశముచొప్పున స దా యాగశీలుఁడగు దశరథునకు యాయజూకానుమతంబునఁ బ్రేత కృత్యమును నిర్వర్తించెను.

గీ. జనకుఁడుపితృవనమునకుఁ । జనినవెంట
భ్రాతృవనమున కేగెడు । భ్రాంతితోడ
నైదుపదిచేసి భరతాఖ్యుఁ డచటనున్న
మంత్రివర్గంబు వేడ స । మంచితముగ.

వ. అంతటభరతుఁడు వసిష్ఠసుమంత్రాదులవలనఁ బ్రార్థి తుఁడై సుమిత్రాకౌసల్యాదులతో నితరావరోధ వధూజనముతో సంతోషగృహమును బ్రవేశించెను. అంతయథావిధిగఁ బరలోకక్రి యలుపూర్తియయిన పదునేనవదివసంబున దివసకర కులహితుండ గు పురోహితునితోను నగరంబునఁగల జ్ఞానవృద్ధులతోను సచివులు సమీపించి కిరీటమునుధరించుమని భరతుని బ్రార్థించిరి. తననుతిరీ టవహనార్థము నిర్బంధించుచున్న ధీవరులతో నాతఁడిట్లనెను.

మ. పలుమాటల్ పలుకాడనేటి కిపుడా । భవ్యాత్ముఁడైనట్టి రా
ముల కైంకర్యము సేయకుండఁగలనా । భూమిన్సుమిత్రాత్మజున్
వలెనాదండక నాకువర్తనఁపు సౌ । భాగ్యంబురాదేని మీ
రలు వాక్రుచ్చినయట్టులీధరణి భా । రంబెంతొ పూజ్యంబగున్.

వ. అనిపలికి శ్రీరామపద సేవా సక్తచిత్తుఁడై గృహంబునుం డి బయలుదేరెను. అప్పుడు.

చ. అనుపథిఁ బాంసులత్వమునె । యార్యపథంబున కబ్బఁజేసి స
జ్జనముని దేవతానయన । సౌఖ్యవిఘాతముగల్గఁ జేసి యా
జనపతిగేహమున్విడిచి । సంభ్రమఘూర్ణమనస్కుఁడై యాటచేఁ
జనియెనుమంథరాభిధప । సందనిసంబర మందనందనున్.

గీ. దానిధమ్మిల్లమును స్వహ । స్తమునఁబట్టి
అంతుగనుఁగొననున్న రా। మానుజాను
జుని కుత్రిధనుమాన్చెఁ గౌసల్య । క్షుదవ్రిధయు
స్త్రీహననదోషమిప్పుడు । చేకురునని.

వ. అపుడు భరతుఁడు కౌసల్యాద్యంతఃపుర స్త్రీసహితుఁడై శిల్పివర్గ సమీకృతమార్గమున ముందునడుచుచున్న నర, గజ, రథ, తురగ, చరణక్షుణ్ణక్షోణీతల సముత్కీర్ణ రేణు సమూహమున నాకాశగంగను పంకిలవతిఁజేయుచు సుమంత్రిభణితగుణ నివహుఁడగు గుహానుమంతంబున భూగంగానదినిదాటి యాశ్రమద్వారమునకు దూరముగ సేనానివహంబునునిల్పి భరద్వాజున కభివందనమాచరించెను. భరద్వాజమునియు వానిరాకకు సంతుష్టాంతః కరణుండై భరతుని జననీజనమును ప్రత్యేకంబుగఁజూచి సేనలనుగూడరప్పించి యథోచితా తిథ్యమునుజేసెను.

సీ. భూభ్రిభంగముననిర్జ । రులనెల్లరను తన
భటులఁజేసిన భర । ద్వాజమౌని
భరతునితోఁగూడ । వచ్చినబలమున
కంతకాతిథ్యంబు । నపుడయిచ్చెఁ
దీవ్రిమాతపమున । దేహముల్ శుష్కించి
యాఫలంబందెడు । నట్టిసురలు
మునికృతసత్కార । మున వారలందిన
సౌఖ్యంబుమాకొక్క । క్షణముగలిగె

గీ. నే గృతార్థులమయ్యెద। మేమటంచుఁ
దలఁచిరాయొక్కదినము శ । తదినములుగఁ
గడపియచ్చోటనందఱుఁ । గౌతుకమునఁ
జిత్రికూటంబు మునియాజ్ఞఁ । జేరిరంత.

వ. అక్కడ సైన్యములనువిడిచి రాముని వెదకుటకు గహన మార్గవేదియగు గుహునివెంటఁబెట్టుకొని చని దూరముననే హవ్య గంధముతోఁగూడిన గంధవహునితో హోమధూమములతో నను మీయమానమైచపలరహితమైనమృగగణముతోఁబూజాపుష్పంబుల తో వత్స్యమానులైన యదృశ్యరూపవతులగు వనదేవతలతో నశే షసిశితాశన పిశాచోచ్చాటన మంత్రాయమాణ లక్ష్మణచాపఘో ష శ్రవణసముచిత సామీప్యప్రదేశమును నూతనపరికల్పిత పర్ణశా లావాస్తవ్య వైఖానస కుటింబినిబిడ భూభాగంబు ననోకహ శాఖా వలంబ మాన వల్కలాజిన సురతరుశాఖాపరిచిత నూతనపల్లవ భంగకర్బుర వర్ణంబులచేతను గగనచరులగు సిద్ధ, సాధ్య, గంధర్వా ధిపతియగు నింద్రసైన్య కరకిసలయ చ్యుతావిరల కుసుమనికర సం పూజ్యమాన జానకి నివాసతరుమూలవేదిక నాలక్ష్యమాణ ఖడ్గకా ర్ముకనిషంగుఁడై యతిథిజన సపర్యోత్సుకుఁడైన సౌమిత్రిచేఁ దేరబ డిన కందమూల ఫలసమృద్ధప్రదేశంబును జానకిపాదపద్మ విన్యాసర హిత సాకేతపుర రామణీయకము లపహసించుచున్న రామాశ్రమ మును భరతుఁడు భజించెను. అతఁడు,

సీ. దుష్టజనములకు । దుష్ప్రాపమగువాని
దమశమముల నికే । తనమువాని
నీరదశ్యామ స । న్నిభశరీరమువాని
నలినోపమగు నయ । నములవాని
వల్కలనిర్మిత । వస్త్రములఁ గలవాని
నురగపతినిభ బా । హువులవాని
శీర్షంబునందున । శిఖయున్నవానిని
సీతాసమేతుఁడై । చెలఁగువాని

గీ. రామచంద్రునిఁగాంచె న । రణ్యమందు
వానిచెంగటసోమున । వకళయట్లు
జనకసత్క్రిత్వధీనమా । జననముగల
యంఘ్రివిన్యాసముల నయో । ధ్యాపురికిని.

వ. వనమునకును దృఢసాహచర్యమును కల్పించుచున్న వైదేహికి నమస్కరించెను.

సీ. భ్రాత్రాంతరులకు దు । ష్ప్రాపమైనట్టి యా
రామానుజపదంబు । లక్ష్మణుఁడు సు
మిత్రకుఁబుట్టిన । మాత్రమున నిసర్గ
సిద్ధముగ జగతిఁ । జెందినాఁడు
పాథోజయుగళంబు । ప్రీతినిధిగనతని
యక్ష్మియుగ్మంబున । కయ్యోనేని
నిశియందునయ్యవి । నిద్రపోవుటయేటి
కు? పమానవిహితమై । యొప్పవవ్వి

గీ. యనుచుభరతుఁడు లక్ష్మణు । నాస్థతోడఁ
గాంచిపృథుతర గ్రీష్మర్తు । కాలమందు
దైవవశమున నూషర । స్థలమునందు
నిర్మలంబైన నీటిచే । నిండియున్న.

వ. అంభోరుహ తటాకమునుచేరిన భూరితాపంబునఁ బిపాసాతురయగు కృష్ణసారంబువలె సరభసంబున సమీపించి రాముని పాదములపైఁబడి చిరకాలము విలాపించి దశరథునికథను వినిపించి సీతారామలక్ష్మణులను మూర్ఛిల్లఁజేసెను.

గీ. వారిశోకాబ్ధి వేలాతి । వర్తనంబు
కాఁగమర్యాదలోపంబు । కలుగునంచు

నాత్మవిదుఁడు వసిష్ఠమ । హర్షివలన
గుంభసంభవుచేతను । స్తంభనమ్యె.

వ. అనంతరము మూర్ఛనుడెలిసి వసిష్ఠనిర్దేశంబున గంగానదియందుఁ దత్కాలోచిత పితృతర్పణమునుగావించిన రామునకు భరతుఁడు నమస్కరించి ప్రతినివర్తనార్థమై ప్రార్థించెను. వికర్తనకులమున కేదియనుకూలమో గుణగణంబున కేదియనుగుణమో యశోరూపమున కేదియనురూపమో సమాచారులకేది సముచితమో ప్రాచీనభాగ్యులకేదియోగ్యమో లోకగర్వాణమున కేదియనర్హమో శాస్త్రమున కేదిసదృశమొ యావిధమైన యభిప్రాయమును భరతుని విజ్ఞాపన ప్రకటించెను. వెంటనే విద్యుత్కాంతివలె భంగురంబైన లక్ష్మీసమావేశచిహ్నంబై క్షోణిపులనేకులు ధరించివిడిచిన ముకుటమునందుఁ గోరికనువిడిచిన భరతునిశిరంబు సాదరంబున నమస్కరించి మీపాదుకలచే నన్నలంకరించుఁడనిపలుకుచు రఘువరునిచరణములను స్వయముగఁ బ్రార్థించి తనప్రార్థన నంగీకరించుటకు భూతలశయన వ్రతుఁడగువాని చరణములవలెఁబాదుకలను ధరించెనప్పుడు.

గీ. జనకునాదేశమైనట్టి । సత్యవాక్కు
చేయఁదగుమన యిర్వర । చేతననుచు
భరతసంబంధమైనట్టి । పల్కుఁగూడ
పలికె శ్రీరామభద్రుండు । భరతుతోడ.

వ. ఆసమయంబున భరతునిలాలించుచున్న ధర్మజ్ఞుండగు రామచంద్రునితో ధర్మోపేతమైన దీవాక్యము రాఘువా! నీబుద్ధి నిరర్థకముకారాదు ప్రాకృతనరుల బుద్ధివలె. పురుషునకు బంధువెవఁడు? హితుఁడెవఁడు ఒకఁడేపుట్టుచున్నాడు. ఒక్కడే నశించుచున్నాడు. కనుక రామా! తల్లిదండ్రులను ప్రేమంబున నెవ్వఁడుతగులుకొనుచు

న్నాఁడో వాఁడున్మత్తుఁడని తెలియవలయును; కాని యెవ్వనికినేమి లేదను జాబాలియను బ్రాహ్మణోత్తముని ప్రార్థనను సైతము రాముఁడు వ్యర్థపరచెను. భరతుఁడు.

గీ. అంతజాబాలి ప్రార్థనా । నంతరమున
లాభవిదులకు మిక్కిలి । లాభమైన
రఘుకులోద్భవుఁడైన శ్రీ । రామపాదు
కాకృతి మహార్ఘ్య ముకుటద్వ । యంబువడసె.

గీ. అన్నయాన ప్రకారము । సానుజుఁడయి
పోయె భరతుఁడు సాకేత । పురవరముకు
రాముఁడేగెను దండకా । రణ్యభూము
లకు జనకునాజ్ఞవిధిని స । లక్ష్మణుఁడయి.

గీ. దేశదేశముల్ భరతుఁడ । తిక్రమించి
రాముమాదిరి నారచీ । రలుధరించి
ఆత్మవిషయంబు కోసల । నాశ్రయించి
రాజ్యభోగంబులందు వి । రక్తుఁడయ్యె.

వ. అంతనతఁడు శ్రీరాముఁడు తిరిగివచ్చుదనుక నయోధ్యయందుండను. ఆతనిగడువగు పదునాలుగేండ్లు గడచినవెంటనే రాకపోయెనేని తత్క్షణమాశ్రయాశుని నాశ్రయించియైనను ప్రాణములను సంతోషపరచెదనని నందిగ్రామమందు నివసించెను. శ్రీరాముఁడు శమధనులగు మునులచే జెప్పఁబడిన రక్కసులమూఁకచేఁ జేయఁబడుచున్న పోరునణఁచుటకోస మడవినట్టనడుముకుఁ బోయెను.

చ. సరసిజ సంభవుండు శ్రుతి । శంకరులున్ గనలేని రామునిన్
అరుదుగనేడుకాంచుట భ । యంబుత్యజించి విశాలనేత్రమై
హరిణచయంబు దర్భలను । నైనభుజించుట మానిచూడదా
శరధినిసర్గ పూజ్యమగు । స్థానముఁ జేరెఁ గుతూహలంబునన్.

గీ. ఆస్థలంబున నత్రిము । హర్షిమూర్తి
నిచ్చునాతిథ్యమునుఁగొనె । నినకులుండు
పృథ్విజాతను సంతోష । పెట్టెమాని
భార్యయనసూయ సద్భూష । వస్త్రములన.

గీ. భార్యయయినట్టి భూమిహృ । త్పద్మతుహిన
కరుని ద్వేషంబు వారించు । కొఱకు మేఘ
మండలంబునఁ జండ భా । నుండువోలె
రాఘవుఁడు సేరె దండకా । రణ్యమందు.

క. సర్వాఘౌఘ విమోచని!
సర్వేశా! సార్వభౌమ! । సద్మోపధరా!
సర్వ సుమాంగల్య ప్రద!
సర్వజ్ఞా! సర్వదుఃఖ । శమనీ! మాతా!.

క. విశ్వామిత్రి వరప్రద!
శాశ్వత నాకప్రదాత్రి! । సారసనేత్రీ!
ఐశ్వర్యద!చోరఘ్ని! చ
లేశ్వరి! కారుణ్యనిధి! సు । రేశాదినుతా!.

గద్యము.

ఇది శ్రీగాయత్రీ కరుణాకటాక్ష వీక్షణలబ్ధ బీజాక్షరత్రియ కవితా
విద్యావధానవిధానధౌరేయ సహజపాండిత్యశ్రీవత్ససగోత్ర పవిత్ర
షట్సహస్ర నియోగిభూసుర శాఖాగణనీయ పూసపాటివంశ
పయఃపారావార సంపూర్ణ సుధాకరాప్పయామాత్య
దత్తపుత్ర రంగనాయక విరచితంబైన
శ్రీమదాంధ్ర చంపూరామాయణమునందు
అయోధ్యాకాండము.
సమాప్తము.

ఓమ్

శ్రీగాయత్ర్యైనమః

ఆంధ్ర చంపూ రామాయణము.



—అరణ్య కాండము.—

కథాప్రారంభము.

—o—

క. ఓంకార శిఖారూపిణి!
హ్రీంకార! హకారరూప! హృద్యా! హితకృ
ద్ధ్రీంకులజాత! హిమాద్రిజ!
శంకరపరమేష్టివిష్ణు సన్నుతచరణా!.

వ. అవధరింపుము.

సీ. సంచలించెడునీల శైలంపుకాంతికి
సరిదైన దేహంపు ఛాయవాఁడు
అవనిజాధిపుఁడు మ హాబలయుతుఁడు మ
హత్తరమైన గ హనముఁజొచ్చి
దనుజదవానలం బును శమన మొనర్ప
గగనంబునందు మే ఘంబుమాడ్కి
శరములతోడుత సశరాసనుండయి
సంచార మొనరించె సత్వరముగ

గీ. మదకరీంద్రగండతల సం ఘర్షణమున
విదళితామిత విటపాది వృక్షషండ
నిర్గతంబైన నిర్యాస నివహగంధ
ములను బీల్చుచునెంతొ స మ్మోదమంది.

వ. ఇది ఋష్యాశ్రమమని యూహించి సర్వత్రజలాశయములున్న యాశ్రమభాగమునంతటను జరించుట విగతమార్గశ్రములగు రామలక్ష్మణులను విరాధుఁడను రక్కసుఁడడ్డగించెను. సహజామర్షణ త్రిలోకభయంకరవేషుఁడును త్రిశూలశిఖాగ్రప్రోత వివిధమృగశవశత కళేబరుండును, శతహ్రదాతనయుండగు నతఁడు సీతనపహరించి రామలక్ష్మణులతో యువకులగు మీరెవ్వరు? ఎక్కడనుండివచ్చితిరి? మాయాచారములకు భిన్నులైయున్నారు. దేహములందు నారచీరలు శిరములందు జడలు కరములందుఁ గోదండము, ఈయాకృతియెక్కడ! కల్పలతాసదృశయు సకలాభరణభూషితయునగు నీసుందరియెక్కడ! అనెను. దాశరథి నిజాన్వవాయమును దెలిపి విరాధునికటిప్రదేశముననుండి వణఁకుచున్న వైదేహినిఁజూచి సామర్షుండై సలక్ష్మణుఁడై రక్షసుని వక్షమున సప్తబాణములను నాటెను.

గీ. వనజసంభవువరమైన । వర్మముగల
వాఁడుతనయందుఁ బడుచున్న । బాణమునకు
విప్పులతనయను సీతను । విడిచిపెట్టి
రాముపై వేసె శూలంబు । రక్కసుండు.

గీ. రామబాణంబువెంట వి । రాధుఁడేయు
శూలము శితవిశిఖఁదుంచె । లీలనంత
వానివైరులైనట్టి దే । వతలహృదయ
శూలమునుగూడఁ దునిఁగెను । శోకమడఁగె.

వ. విరాధుండు కోపంబున సరసభసంబున సమీపించి స్కంధముపై రామలక్ష్మణుల నెక్కించుకొని నిజగమన ప్రతిబంధన నివారణార్థమై సూర్యచంద్రులను ధరించిన వింధ్యాద్రివలెఁ జలిం

చెను. అప్పుడు విరాధవధోద్యుక్తుఁడగు సౌమిత్రితో రాముఁ డిట్లనెను.

క. దనుజుఁడు పోయెడిదారిని
జనుదము మనకునుసుఖమ్ము । సమకూరుఁజుమీ
చననిమ్మా తనితెరువున
జనువానినిఁ జంపనగునె । సౌజన్యనిధీ.

ఉ. వారలవీడివేగనను । భక్షణసేయుమటంచు నేస్ఫునా
ధారుణిజాత సీతఁగని । దానవుబాహు విహీనుఁజేసి యే
తేరెద మిప్పుడేయనుచుఁ । దెల్పిరి యెంతయు రోషచిత్తులై
శ్రీరఘువంశనీరధికి । శీతమయూఖులు రామలక్ష్మణుల్.

వ. అట్లువారు రక్కసుని చేతులునరికినపిమ్మటఁ దీవ్రతరప్ర ఘాణమున ఛిద్రితుఁడగు నాతఁడు చావకున్నఁజూచి యగోచర భుజపరాక్రములగు రామలక్ష్మణులు వానిశరీరమునుండి స్రవించు చున్న రక్తప్రవాహమునఁ దడిసి కాననభూమియందు రాక్షసశవో చితమైన గుంటను మిక్కిలివిశాలమైనదానిని ద్రవ్వనుద్యుక్తులైరి. అప్పుడు యాతుధానుఁడు పూర్వజ్ఞానముగలవాఁడై రామునితో న య్యా నేనుగంధర్వవంశ్యుఁడను. తుంబురనామము గలవాడను. రం భాసంభోగంబునఁ దగులొ్కనియున్న నన్నుఁజూచి వైశ్రవణుఁడు రాక్షసరూపమును బొందుమనిశపించెను. వెంటనేయాతఁడు నావల నఁబ్రార్థితుఁడై దాశరథులవలన యథారూపమును బొందుమనియ నుగ్రహించె.

చ. అనుచునతండు చచ్చి దివి । నందెనుగాయక నామధేయమున్
దననువధింపనున్న రఘు । నాయకుముంగల విన్నవించుచున్
దనుజుని దేహమంతటను । ధాత్రితలంబునఁ బాతెనిట్టి వా
ర్తనుబలిసద్మమందు రఘు । రాముఁడు వేగమరవ్వసేయఁగన్.

వ. తర్వాత స్వర్లోకభజనార్థము పురుహూతునిచేఁ బిలువఁబడిన పూజ్యుఁడగు శరభంగుని యాశ్రమపదమును శ్రీరాముఁడు చేరెను.

గీ. అతనుశరములు భంజించి । నందునశర
భంగుఁడను నామధేయంబు । వడసినముని
కబ్బె దశశతనయను న । కందరాని
రాముపదసేవ యాతఁడ । బ్రమునఁజూడ.

వ. ఆమునీశ్వరుఁడు తనయాశ్రమంబుననున్న కాకుత్సునాతిథ్యంబున నారాధించి వానిసాన్నిధ్యంబునఁ బవిత్రమైన తనశరీరంబును ఋగ్యజుస్సామాది మంత్రంబులవలనఁ బవిత్రమైన యాజ్యాహుతివలె నతనూష్ముండగు తనూనపాతునియందు నిక్షేపించి శాశ్వతపదమగు బ్రహ్మలోకమునుజేరెను. అంతటరాముఁడు తీక్ష్ణతపోధనుఁడగు సుతీక్ష్ణమహర్షి నిదేశంబున నాదేశంబునుండివెడలి సముద్రోదకపానంబున సంభావితజీవనాభావ శంకశరణమును వేడుటకు లంబమాననీలమేఘ నికురుంబ సందేహావహంబున నానానోకహానివహంబునఁ గప్పఁబడిన విశాలప్రదేశంబగు నగస్త్యాశ్రమంబును సంభ్రమంబునఁ జేరి సీతతోనిట్లనెను.

గీ. అబ్ధియెవ్వాని కుంభకు హ । స్తారవింద
మందు సుమరసావస్థను । బొందెమును ప
నేకమాహాత్మ్యముల ముఖ్య । నిలయమాన
గస్త్య ఋష్యాశ్రమంబిది । కంజనేత్ర!

గీ. మత్తగజభక్షణార్థమై । మార్గమందు
ఛిన్నశాఖలౌ సల్లకీ । క్షితిజములివి
వింధ్యపర్వతమొం తేని । పెరుగనీని
మునికరన్యాసమందుల । ముగుదయొప్పు.

గీ. పథమటంచుఁ బ్రవేశించి । వదనగుహలఁ
దిరిగిరాలేక పొట్టలోఁ । దిరుగుచుండు
నడవిగజములచేత నా । యజగరములు
దానవులచేత వాతాపి । దనుజవిభుని.

వ. దశను జెప్పించుచుండును మఱియు.

గీ. విషధినాపోశనంబుగా । వించుకుంభ
సంభవునిరస్తమత్శక్తో । త్సారరీతి
గగనగతివిహీనులగుచు । ఘనులుపల్వ
లములఁ బొరలాడునటవిలు । లాయములటు.

వ. ఇట్లు విపినవిలోకన విస్మితమతియగు రాముఁడుటజము
ను సమీపించి శిష్యులతోఁ బ్రవేశించుచున్న సకలలోకవంద్యమా
న చరణారవిందుఁడగు నరవిందసంభవునివలె వృందారకులచేతను,
మునిబృందారకులచేతను, పరివృతుఁడగువానిని గోపహుంకారమున
భుజంగత్వమును దూషించునట్టి నిరహంకారునకు భుజంగత్వముని
చ్చినవానిని ఖగగతి నిరోధకల్య వైపుల్యములై దురవగాహంబులై
మహావనంబులగు వింధ్యశైల సింధురాజములకుఁగల యాన్యత్య
గాంభీర్య తస్కరకరోదరుండును, జఠరజాతవేద విరచిత వాతాపిదా
నవావలేపలోపుండును, లోపాముద్రావల్లభుఁడును, సకలసరిద్వల్లభ
నిశ్శేషీకృత బాడబుండును, బ్రాహ్మణపరిశస్తపాత్త దక్షిణరూప
ద్రవ్య వితృష్ణుండును, సకలధర్మనికేతనుఁడగు కుంభజన్ముని భగ
వంతుని నగస్త్యునిఁజూచి.

గీ. ఇనుని తేజంబువలెఁ దమ । స్సును హరించు
నియమబ్రహ్మతేజంబున । నెగడుచుండు
శౌర్యనిధి తపోనిధియుఁ బ్ర । సన్నమునిని
నేనురాముఁడననుచు వ । న్నెలసఁజేసె.

వ. అనంతరము సాక్షాత్పరబ్రహ్మరూపమగు శ్రీరాముఁడు నాదర్శనాపదేశంబునవచ్చి స్వయముగఁబ్రత్యక్షమై నమస్కారము గావించెనని సంతోషితస్వాంతుఁడగు మహర్షివలన నొసంగఁబడిన యాశీర్వాదములతో వైష్ణవచాపమును, బ్రహ్మాస్త్రమును, సౌత్రామణ తూణీరయుగ్మమును, రుక్మమయకోశంబును, ఖడ్గమునుఁబరిగ్రహించి వానియాజ్ఞవల్ల గోదావరీతట నికటప్రసిద్ధ పంచవటినిసేవించెను. అచ్చటశ్రీరాముఁడు విశాలమగు పక్షద్వయంబును సమానరహితమగుదానినిగలిగి మహాశౌర్యాధీనమై ప్రత్యక్షమైన తార్క్ష్యునివలె మహామహీధ్రకల్పమగు గృధ్రరాజమును జూచెను.

చ. మునివరుపానమాత్రిన స । ముద్రముసీర విహీనమాట నా
మునిని సమాశ్రయించుటకు । భూమికివచ్చినయట్టి యాయుమా
యనుజుఁడొకోయటంచుహృద । యంబుననెంచెడిరాముతోడఁదా
ననుడుజటాయువుఁ దశర । థాప్తుఁడకాశ్యపుఁడఁ రఘూత్తమా?.

వ. రాముఁడును దశరథునిమాడ్కిఁ గాశ్యపకుల సంభూతుఁడగువానిని సంపాతునిసోదరుని బహూకరించి పంచవటీతీరంబున ననుజవిరచిత పర్ణశాలయందుఁ గొంతకాలము గడపెను. అంతట బంచవటియందు శరత్కాలమునుగడపి మనోభవు వైభవము వృద్ధియగుచుండఁగాఁ శాకకపిశకలమ మంజరీపుంజ పింజరీభూత కేదార ప్రపంచంబును, పంచబాణరణ ప్రయాణోచిత వీరపాణవత్పత్రి పుటపాతదృశ్యావశ్యాయ బిందుసందోహమును, చంద్రాతపంబున గంధము నలందుకొనుటయందుఁ బ్రీతిలేమి, చంద్రశాలలందు నభిలాషరాహిత్యము, చందోపలస్థలంబులందు నాసక్తిరహితము, వాతాయన సేవనంబుల నిరుత్సుకత, వాసీకూపోపకంఠంబుల నిరుత్కంఠత, వాసరావసానంబుననవాదరణత, వారివిహారంబున నిరాకాంక్షత, ఉత్పలమాలలందు పేక్షత, ఉపవనసేవనమునందు గ్విగ్నతయు, జనులకుఁ

గీ. పథమటంచుఁ బ్రివేశించి । వదనగుహలఁ
దిరిగిరాలేక పొట్టలోఁ । దిరుగుచుండు
నడవిగజములచేత నా । యజగరములు
దానవులచేత వాతాపి । దనుజవిభుని.

వ. దశను జెప్పించుచుండును మఱియు.

గీ. విషధినాపోశనంబుగా । వించుకుంభ
సంభవునిర స్తమత్కీర్తి । త్సారరీతి
గగనగతివిహీనులగుచు । ఘనులుపల్వ
లములఁ బొరలాడునటవిలు । లాయములటు.

వ. ఇట్లు విపినవిలోకన విస్మితమతియగు రాముఁడుటజమును సమీపించి శిష్యులతోఁ బ్రివేశించుచున్న సకలలోకవంద్యమాన చరణారవిందుఁడగు నరవిందసంభవునివలె వృందారకులచేతను, మునిబృందారకులచేతను, పరివృతుఁడగువానిని గోపహుంకారమున భుజంగత్వమును దూషించునట్టి నిరహంకారునకు భుజంగత్వమునిచ్చినవానిని ఖగగతి నిరోధకల్య వైపుల్యములై దురవగాహంబులై మహావనంబులగు వింధ్యశైల సింధురాజములకుఁగల యాన్యత్వ గాంభీర్య తస్కరకరోదరుండును, జఠరజాతవేద విరచిత వాతాపిదానవావ లేపలోపుండును, లోపాముద్రివల్లభుఁడును, సకలసరిద్వల్లభ నిశ్శేషీకృత బాడబుండును, బ్రాహ్మణపరిశ స్తపాత్ర దక్షిణరూప ద్రివ్య వితృష్ణుండును, సకలధర్మ నికేతనుఁడగు కుంభజన్ముని భగవంతుని నగస్త్యునిఁజూచి.

గీ. ఇనుని తేజంబువలెఁ దమ । స్సును హరించు
నియమబ్రిహ్మ తేజంబున । నెగడుచుండు
శౌర్యనిధి తపోనిధియుఁ బ్రి । సన్నుమునిని
నేనురాముఁడననుచు వె । న్నెలనఁజేసె.

వ. అనంతరము సాక్షాత్పరబ్రహ్మరూపమగు శ్రీరాముఁడు నాదర్శనాపదేశంబునవచ్చి స్వయముగఁబ్రత్యక్షమై నమస్కారము గావించెనని సంతోషితస్వాంతుఁడగు మహర్షివలన నొసంగఁబడిన యాశీర్వాదములతో వైష్ణవచాపమును, బ్రహ్మాస్త్రమును, సాత్రా మణ తూణీరయుగ్మమును, రుక్మమయకోశంబును, ఖడ్గమునుఁబరిగ్రహించి వానియాజ్ఞవల్ల గోదావరీతట నికటప్రసిద్ధ పంచవటినిసేవించెను. అచ్చటశ్రీరాముఁడు విశాలమగు పక్షద్వయంబును సమానరహితమగుదాసినిగలిగి మహాశౌర్యాధీనమై ప్రత్యక్షమైన తార్క్ష్యునివలె మహామహీధ్రకల్పమగు గృధ్రరాజమును జూచెను.

చ. మునివరుపానమాత్రిన స ॥ ముద్రముసీర విహీనమాట నా
మునిని సమాశ్రయించుటకు ॥ భూమికివచ్చినయట్టి యాయుమా
యనుజుఁడొక్కోయటంచుహృద ॥ యంబుననెంచెడిరామతోడఁదా
ననుడుజటాయువుర్దశర ॥ థాప్తుఁడకాశ్యపుఁడర్క రఘూత్తమా?.

వ. రాముఁడును దశరథునిమాడ్కిఁ గాశ్యపకుల సంభూతుఁడగువానిని సంపాతునిసోదరుని బహూకరించి పంచవటీతీరంబున ననుజవిరచిత పర్ణశాలయందుఁ గొంతకాలము గడపెను. అంతట బంచవటియందు శరత్కాలమునుగడపి మనోభవు వైభవము వృద్ధియగుచుండఁగాఁ బాకకపిశకలమ మంజరీపుంజ పింజరీభూత కేదార ప్రపంచంబును, పంచబాణరణ ప్రియాణోచిత వీరపాణవత్పత్రి పుటపాత దృశ్యావశ్యాయ బిందుసందోహమును, చంద్రాతపంబున గంధము నలందుకొనుటయందుఁ బ్రీతిలేమి, చంద్రశాలలందు నభిలాషరాహిత్యము, చంద్రోపలస్థలంబులందు నాసక్తిరహితము, వాతాయన సేవనంబుల నిరుత్సుకత, వాసీకూపోపకంఠంబుల నిరుత్కంఠత, వాసరావసానంబుననునాదరణత, వారివిహారంబున నిరాకాంక్షత, ఉత్పలమాలలందుపేక్షత, ఉపవన సేవనమునందు గ్లానతయు, జనులకుఁ

బుట్టుచుండ గంభీరాభోగ గర్భాగారమునకును, ఘనేష్టకారచిత కుడ్యశ్లక్ష్ణ ప్రతిసీరనికరమునకును,శశోదరరోమ మృదుకంబలమునకును, కాలాగరుధూమమునకును, కుంకుమవిలేపనమునకును, నిర్ధూమాంగారభరిత హసంతికాయంత్రమునకును, భాగ్యకరమును, చేణుకణాయమాన తుషారధూళి ధూసరవాసరమును, సరసీరుహదావకతుహిన వ్రణితలాసికా ధరదలదూరీకృత దంశకృత్యంబును, ప్రక్షీణతారుణ్య పణ్యాంగనాంగంబువలెఁ, బ్రియాతసౌభాగ్య ప్రవాసన్నివేశతాలవృంత విశ్రాంతికాలము కామినీస్తనభరగిరి దుర్గసీమయందు నిర్భయనిలీన నిదాఘభానము, దివాభీతవ్రాతమున కనతిభయంకరము, దివాకర చకోరనికరమున కనతిక్షేమంకరుఁడగు సుధాకరుఁడు కాదంబకదంబమున కనతిప్రియంకర కమలాకరము కృతకరయుగల స్వస్తికాబంధనమున నీహారాంతకసందియంబున హృదయకమలమువలె నశ్రాంతమును లక్షించుచున్న దంతవీణవ్యాపారవేప మానాధరపుటమున శీతికాపిశాచికా నిర్వాహరణార్థము నిపుణమైన మంత్రజపము చేయువారివలె నవిరలపులక పాలీకకంబలిత కళేబరమును సకరుణవిధి వితీర్ణరోమకంబల కృతాంగరక్షకమువలె భిక్షుకునకుఁదిరుగుచున్న దుర్గతవర్గమును, నిర్దయచేతనొకప్పుడైనను కమలాదేవిచూడదని యామెకునయిష్టముగ నామెకునివాసమగు తామరసమును పత్రకోశముతోఁగూడ వినాశముచేయు గగనమతంగజ కరపుష్కరోద్ధతశీకర నికరాకారముల నతిపరుషస్మరశరతాపప్రతప్తగగనాంగ నాంగమునుండి స్రవించుచున్న స్వేదసదృక్షములైన యక్షీణహిమ ప్రకరంబుల పాంథహృదయంబుల విదారించునట్టి హేమంతము విజృంభించెను.

గీ. ప్రియవియోగాగ్నిచేత ని । వీడితలగు
సారసాక్షులు రాత్రియవ । సానవేల

వ్యసనసాగర వేల నె । ప్పటికినైనఁ
గాంచఁగాలేరు హేమంత । కాలమందు.

వ. అట్టిహేమంతంబునఁ బర్ణశాలమధ్యాసీనుండగు లక్ష్మ ణాగ్రజునిదగ్గఱకు శూర్పణఖవచ్చెను.

సీ. ప్రాలేయధారాక । వచితమైయంబర
పరిపూర్ణదిక్చక్ర । వాలమాచు
స్తనతటోజ్జృంభితో । ష్ణతదయితవిహీన
సంహారమొనరించు । సమయమందు
గమలంబులోనుండు । కమలాలయనునూత్న
తరసమంచెంచు గృ । ధ్రిమ్ముబోలెఁ
గామాంధమైన రా । క్షసినాకుమైథిలీ
పతిపతియగునంచు । భ్రాంతిపడుచు

గీ. జనకరాట్సుత సౌభాగ్య । శాలినిప్రియ
నికటముననున్న దే కప । త్నీవ్రతుండ
భార్యదగ్గరలేనట్టి । వానినజన
బలునిఁదనవెంటనున్నట్టి । వానిఁదమ్ము.

వ. ఆశ్రయించుట యుచితంబని రాముఁడుచెప్పవిని యామె శ్రీరామునివచనంబు తనకనుకూలమనిభావించి సౌమిత్రినిడాసి తనయభిలాష నాతనితోఁదెల్పెను. అతఁడు కల్యాణి నీవుప్రథమము న వరించినపూజ్యుఁడగు శ్రీరామునకు దాసుఁడను. దాసభార్యాపదమనార్యము. కావుననీవు నాకుభార్యవుకారాదు. నిశ్చయముగ నీవార్యకులజాతుఁడగు శ్రీరాముని సేవింపుము. అకూరసత్వయుభయానక కాననసంచారచతురయునగు వైదేహినివిడిచి నిన్నాతఁడు పరిగ్రహించుననిచెప్ప నామెవివేకశూన్యయై యావచనములు తనకనుమతమని తలంచెను.

గీ. రామలక్ష్మణులనుగాంచు । భ్రాంతిచేత
దానవాంగన డోలాయ । మానయయ్యె
నుభయకూలతటంబుల । నున్న శాద్వ
లమ్ము నకు ఛిన్నయగునావు । లాగునప్పుడు.

క. కాముకి సేవించెమరల
రాముువృషస్కంధుఁబరము । రవికులసోముఁ
కామునిబాణాతురయై
రామానుజుమాటవలన । రావణుచెలియల్.

వ. వెంటనే పరయువతులకు యోగ్యముకాని జానకీదేవి రామపత్నీత్వభాగ్యమును రాముని రూపరామణీయకమును నిర్దేశించి మరలయిట్లుచింతించెను.

శా. లావణ్యాంబుధి రాముభార్యయటులే । లానన్ను నిర్మింపఁడో
మావంశంపుగురుండు పద్మమున జ । న్మంబంది నాతండు హా
యీవిశ్వంబు సృజించువాఁడడవిలో । నేయుంచి యాయమ్మ నా
లావణ్యంబు నరణ్యచంద్రికటు లే । లాచేసెనో నిర్దయుఁ.

శా. సీతాదేవిహరించుమార్గమునుతాఁ । జిత్తంబులోనెంచుచుఁ
సీతారామునిఁగూడఁ గోరుదనుజఁ । శ్రీరామతమ్ముండుఁ వే
చేతఁ ఖడ్గముఁబూని ముక్కుచెవులఁ । ఛేదించె నిర్భీకుఁడై
సీతారాముని మాటమాత్రమున వీ । క్షింపంగ శ్రీరాఘవుల్.

వ. అంతట దండకారణ్యమధ్య ప్రదేశమగు జనస్థానాధిపతి నికృత్తకర్ణనాసికయగు చెల్లెలిపరిభవంబును వదనమునఁజూచి వాక్కులనువిని సమరముఖముఖరుఁడై ఖరచతుర్దశ సహస్రసంఖ్యాక శాఖమును చతుర్దశాధ్యక్ష రక్షితంబునైన రక్షోబలమును రామలక్ష్మణులను జయించుటకుఁబంపెను. అంతట శ్రీరాముఁడపసర్పభూతయగు శూర్పణఖ చూపించుచున్న మార్గముఁగ సమీపించుచున్న రక్షోగణము

నువీక్షించి మంథనమునకుఁబూర్వ మరణివలె నప్రకటిత ప్రసరయగు సీతారక్షణార్థము లక్ష్మణుని నియమించి యథావిధిగ యాతుధానవ ధగావించెను. ఇది తపోధననిధనకర కరనికురుంబము. ఇది పరుష భాషణ స్పృహయాళుతాలుజాతము. ఇది పరదారనిరీక్షణ నిరప త్రపనేత్రబృందము. ఇది తాపసగృహచారణ చతురచరణయుగమ నుచు, నిశితతర నిజశరశకలీకృత నిశిచర కళేవరావయంబులనుగై గొని ప్రత్యాశ్రమంబునకుఁ బ్రదర్శనార్థము తపోధనాధ్వశుద్ధి కా వింపఁబడినదని తెల్పుటకోయన గృధ్రరాజ నిదేశంబుననోయనునట్లు దేశాంతరములకేగుచున్న కంక కాక ప్రాచీకాది పతంగములచే నా కాశమనవకాశమయ్యెను. అప్పుడు నికృత్తశీర్షుఁడగు త్రిశీర్షుఁడా మగంధమ్మగ్న శరీరసుస్రిత వసాప్రవాహంబున క్రియమాణాశ్రమ దూషణుండగు దూషణుఁడు రోషభీషణ వీక్షణఖరుఁడగు ఖరుఁడు రాఘవు నాహవమునకుఁ బిలిచెను. అప్పుడు విద్వాంసులచేసైతమ నిశ్చీయమానమగు జయాపజయ మనిమేషులచేసైతమనుసంధీ యమానమగు శ్రీరామఖరుల శరసంధానమునకు మోక్షముకలిగె ను. తర్వాత ద్వంద్వయుద్ధముజరిగెను. అప్పుడు గృహీత కోదం డుఁడై సకృదనుభూయమాన నమనోన్న మనాయాసుఁడు ఖరుఁడు సమరసమాపనచతురయు బ్రహ్మాస్త్రసంధాన దశార్హాయు దాశా ర్హుని శరాసనమునగు పురాతనమైన చాపమును గ్రహించు కోరిక కలవాఁడై రామునిహస్తమునుండి శరముల నపహరించెను. అప్పుడు రాముఁడు కోపశోణితాననుఁడై ఘటసంభవదత్తంబైన వైష్ణవధను వును గ్రహించెను.

గీ. రామచంద్రుండు విష్ణు శ । రాసనంబు
నిబిడపర్వముల్ గల్గుదా । నిని గ్రహింప

గాడ్డెసింగంబులకునట్లు । క్షణములోనఁ
బోరుముగిసెను ఖర రఘు । పుంగవులకు.

చ. సురరిపుచాపుచేతఁ బరి । శుద్ధతనందిన దండకావనిన్
బరమముదంబునంది ముని । వర్గమొసంగెడునట్టి స్వస్తివా
క్కులకు నపాత్రతన్ బడసెఁ । గ్రూరగుణమ్ముల మంథరాఖ్యసో
దరయుతుఁడైన రాముని వి । ధంబునఁ బాత్రతనందకెంతయున్.

వ. మఱియు.

సీ. పౌలస్త్యహీనత । భాగ్యంబువడసిన
ముల్లోకములలోన । మూహామునకుఁ
దొల్లిదిమంథర । దోరసానిరెండవ
దివరయుగ్మంబు మూఁ । డవదినాలు
గవదిధర్మచ్యుతి । కాందిశీకతభూపుఁ
డాడినయట్టి వా । క్యంబులన్ని
కాకుత్థ్సశాసన । కథసంజ్ఞలయ్యె జ
నస్థానమట్లు లం । కాపురంబు

గీ. దాశరథిచేత నిర్జన । స్థానముగను
రావణానుజచేయింప । రావణాఖ్య
దైత్యునికటంబునంబడి । మృత్యువట్లు
పంక్తిరథునికుమారుల । వాస్తవంబు.

వ. వైదేహాసౌందర్యంబును ఖరప్రముఖులు చతుర్దశ సహస్ర సంఖ్యాకమైనసేనతోఁ బంచతాకరకారణ భూతమైన తనయవజ్ఞతను విన్నవించెను.

గీ. దండకావనమునఁ గృత । దండకాయ
మైనచెలియలివీక్షించి । యందురాము

చరితమునువిని ప్రథితస్వ । సారుఁడైన
దానవేంద్రుండు మిగుల క్రో । ధమువహించెఁ

వ. అనంతరము జనస్థానమున నష్టరాక్షసులను ప్రస్థాపించి నష్టనీతియగు రావణుండు తాటకకుమారుఁడగు మారీచుని బంగారులేడివాలకమును వేసికుని సీతానామకహరిణీ గ్రహణార్థమై వెడలుమనుటకు వానియింటికిఁ జేరెను. మారీచుఁడు రావణుని యభిప్రాయమునువిని తనయన్న సుబాహుచరితమును జ్ఞప్తికిఁదెచ్చుకుని ప్రయత్నశతముల నివారింపఁబూని గత్యంతరములేక రావణునిప్రార్థన నంగీకరించి జాతరూపమయ మృగరూపంబునుధరించి సీతనువంచించుటకుఁ బంచవటికిఁజేరెను. దశముఖుఁడును జలధరపథస్థాపితరథుఁడై దాశరథుల విఘట్టనంబునకు విహితాదరుఁడై యుండెను.

గీ. కనులయందప్పుడపుడు నీ । గ్గార్చుకొంచుఁ
బథమునందంకుశములట్లు । పథికచరణ
ములను బాధించునలకుశ । ములఁ గొఱుకుచు
రాక్షసకరోటియేడ్చు చ । రణ్యమునకు.

వ. చేరెను.

గీ. అంతజానకికోర్కె మా । యామృగమును
బట్టుకొన వెంటఁబడెను చా । పముగ్రహించి
రాముఁడు కుశికసుతమఖ । భ్రష్టుఁడైన
వీనిమ్రింగుట కిదిమంచి । వేళయంచు.

వ. మృత్యుదేవత నోరుదెఱచుకొని సిద్ధముగనుండెను.

సీ. ఆకులయింటికి । నతిదూరముగ రామ
చంద్రుఁగొంపోయి రా । క్షసుఁడుదాపు
నకువచ్చినట్టు క । నంబడి యాశను
గల్పించిమెంతయుఁ । గష్టపెట్టి

అతనిబాణమ్ములఁ । నాతండువిద్ధుఁడై
　　కార్తస్వనమున మృ । గంపుతనువును
విడిచినేఁజచ్చితి । ప్రియజనకాత్మజ
　　తమ్ముఁడా యంచు నా । ర్తస్వరమున
గీ. రామచంద్రుండుపల్కు స్వ । రముకుసరిగఁ
బలుకదాని నాకర్ణించి । ప్రాణనాథు
ప్రేమచేజానకి విదీర్ణ । హృదయయగుచుఁ
జేయఁదగినది మఱియును । చేయరాని.

వ. కార్యమునెఱుఁగని యామె మీయన్నవార్తను గనుంగొనుమని సౌమిత్రినాదేశింప లక్ష్మణుఁడు భవతి! యీయాదిష్టము చేయఁదగినదికాదు. కాలవిపర్యాసంబునఁబుట్టిన మిథ్యారామార్తస్వరంబుగాని రాముని స్వరంబుకాదు. నీవుభ్రమపడుచున్నావు. త్రిభువనైక ధనుర్ధరుఁడును శౌర్యరాశియునగు నార్యునకు రాక్షసకీటక మూలమున విపత్తుకల్గునని విశ్వసింపఁదగునా! యనినమస్కరింప వానితో హృదయతోదకారములగు మాటలు మోహవిహ్వలయగునామెపలికి బెదరించెను. మరల లక్ష్మణుఁడు పరుషభాషిణియగు నామెతో నిట్లనెను. జానకీ!

ఉ. ఇప్పటిదాక నెమ్మదిని । నెంచితినిన్ను సుమిత్రవంచు నా
　కెప్పుడుతల్లిమాదిరిగ । నిచ్చుహితంబునుబట్టి కానినా
　కిప్పుడు మధ్యమాంబవయి । తీవనియెంచితి కాననంబునం
　దిప్పరుషోక్తులాడుటను । హేయమనాక మనంబులోపలన్.

వ. అనిపలికి లక్ష్మణుఁడు భ్రాతృసమీపగామి యగుడు వెంటనే రంధ్రాన్వేషియగు దశకంధరుఁడు స్యందనమునువిడిచి గగనతలంబునుండిదిగి నిజాంతఃకరణరాగము నమూంతముగ వెల్లడించుటకుఁ గపటసన్న్యాసివేషుఁడై పర్ణశాలోపకంఠమును సమీపించెను.

గీ. అల్లసౌమిత్రి లేనిరా ! మాశ్రమమున
జానకిహరించెదనుజుండు ! చాపలమున
మాంసమనుభ్రమ సత్వల ! మాలఁగాంచి
జనులులేనట్టి గుడినుండి ! శ్వానమట్లు.

శా. శ్రీరామాయెటనుంటివోయనిమదిన్ ! జింతిల్లనేత్రాంబువుల్
జారన్ దిక్కులుసూచుచున్నయలకా ! సల్యాన్నుషన్ గాంచుటన్
చేరేరాక్షస మావధూంప్రిరుదతీం ! రే; ముంచముంచేతి గృ
ధ్రోరుధ్వాపథమస్యరాక్షస విభోః ! క్రోధించెఁదానెంతయున్.

క. సమరము సంభవమయ్యెను
సమరంహసులైన రాక్ష ! స ప్రభువర గృ
ధ్రములకు నాక్షణమన్యో
న్యమథనమునఁగల్గు క్రోధ ! నావిషినమునన్.

గీ. రావణుఁడు వేయుచున్న శ ! రములుపక్షి
తనదు ఱెక్కల విరుగంగఁ ! దన్నివాని
రథమునందున్న సూతుని ! రథ్యములను
శిథిలతరవరూథమ్మును ! శిథిలపరచె.

గీ. దనుజపతి చంద్రహాస వి ! దళితుఁడగుచు
గృధ్రనాథుఁడు పడిపోయెఁ ! బృథ్విమీఁద
మైథిలీపక్షపాతంబు ! మదినిఁగలిగి
నందుచేఁబక్షపాతంబు ! నందివేగ.

వ. అంతట మరియొక రథంబుపైనెక్కించి రావణునివలన మరలఁగొంపోఁబడుచున్న జానకిశిఖరోపవిష్టమైన సుగ్రీవాది ప్లవంగపంచకఁపు పంచశిఖలుగల రాజకుమారునివలెనున్న ఋష్యమూకపర్వతముమీఁద సుగ్రీవసాత్కృత దశగ్రీవ ప్రతాపానల సాదృశంబును వాలి వినాశన సూచకంబై మహోల్కాపాత ప్రతిమంబు

ను రామసాహాయ్యైక ప్రోత్సాహనార్థము పుత్తునిబంపుటకు వచ్చు చున్న పతంగబింబ శంకావహంబుననగు కనకపిశంగ కౌశేయ మ హోత్తరీయంబున నాభరణములను గట్టిపడవేసెను. ఆపతనము స్వ తేజఃపతనమని తెలిసికొనక లంకాలంకారభూతయగు మైథిలిని నీతి విదూరుఁడగు దశగ్రీవుఁడు తనవిహారోపవనమగు నశోకవనమునకుఁ దీసికొనిపోయెను.

గీ. అలయశోకవనంబున । నాసురిపరి
వేష్టితంబయియున్నట్టి । విప్రులజాత
వాయుసూనుసి వాల వై । శ్వానరుండు
స్తంభమానార్హమైన యో । షధిగఁబడసె.

సీ. కాకుత్స్థుఁడపుడు రా । క్షసచమూనాథుని
పల్కులవలలోఁ ద । గుల్కొనుటను
హాటకమృగమైన । తాటకేయునిఁబట్టి
శార్దూలమట్టులు । చక్కడంచి
తరలివచ్చుచుదారిఁ । దమ్ముని(గనుఁగొని
యతఁడుచెప్పెడివార్త । లాలకించి
సత్వరంబుగఁబర్ణ । శాలకే తెంచెను
ప్రియురాలిఁగనుఁగొను । ప్రేమతోడ

గీ. నిట్టులగుటకుఁ గారణ । మేమియంచు
నడవివేల్పులచేఁ జూడఁ । బడుచునున్న
కేవలము పర్ణశాల వీ । క్షించిరాముఁ
డెచ్చెనెంతయును వినష్ట । హృదయుఁడగుచు.

గీ. కారణంబేమి జానకి । కానరాదు
పాదముద్రలుగనుపించు । భయదములయి

క్షణములో మృగమును తేర । నినుఁగాంచి
తరులకడసీత కోపాన । దాగెనొక్కొ.

సీ. నీయభిలాషను । నెఱవేర్చుకోసమై
వంచింపఁబడితిని । పంచవటిని
మోహభాజనులగు । పురుషులకెన్నండు
మోహంబుకడముట్టఁ । బోదుమతియు
సంచరించెద నగు । పించుదాకనునీవు
సరలబుద్ధిదరోష । సమయమగునె
సీతావియోగంబు । నేతీరునభరించు
నాముఖమిప్పుడో । నలిననేత్ర!

గీ. నీకపూర్వమృగంబుపై । నెమ్మియున్న
సన్నిధికిరమ్ము తెచ్చెదఁ । జాంద్రిమృగము
దానినెందాకవిడువ వం । దాకనీదు
మోమునకు సాటియగుచుండు । సోముఁడబల.

సీ. ప్రాణంబుతోఁగూడి । జానకియుండునే
యున్నచోననుఁజూడ । కుండునొక్కొ
హింస్రసత్వములచే । హింసింపఁబడెనొక్కొ
యైనచోఁదడియదే । యవనినల్ల
విపులసైకతముల । విహరింపఁజనెనొక్కొ
రాములేకయ చేయ । రాదుకాదె
నిశ్చయమ్ముగనాపె । నిశిచరభక్షణ
మున నష్టమైనది । మొనసి చూడ

గీ. స్వర్గముననున్నమామకుఁ । బ్రాణమిలుటకుఁ
గానఁపోయితె చెప్పిన । గడువుదాటి

భరతునకునిడు సౌమిత్రి । వసుమతనుచు
వానితోఁదెల్పినను బిలు । వంగరాదె.

చ. ఇటువిలపించిభార్యకయి । యెంతయుధైర్యమువీడె రాఘవుం
డటువలెనే సుమిత్రిసుతుఁ । డయ్యెను రామువిలాపుఁగాంచుటన్
గటకట యీకథన్ దెలుపఁ । గాఁగడగెన్ నిజభాషతోడ నెం
తటికఠినాత్ముఁడోకదరె । నాకుఁజుఁడైన మునీంద్రుఁడిత్తరిన్.

వ. అప్పుడు పరలోకమునకేగనున్న ప్రాణములను నిలుపుకొనియున్న జటాయువు సీతాన్వేషనార్థమై సలక్ష్మణుఁడై యిటునటుతిరుగుచున్న రామునిఁజూచి ఆయుష్మంతుఁడానన్ను చంద్రహాసవిదళిత పక్షునిఁజేసి భూమిపైఁబడవైచి రావణుఁడు మైథిలిని యెత్తుకొనిపోయెననెను.

చ. వనతలమందుమున్ను శర । భంగుఁడుపొందిన భంగహీనమై
తనరెడు స్వర్గమున్ బడసె । ధాత్రిజవార్తనుదెల్పి గృధ్రిమా
వనజహితాన్వయాధిపుఁడు । పంక్తిరథుండెనయంగలేని రా
మునినయనాంబుసమ్మిళిత । మున్ బితృదానమునందెఁబుణ్యాత్మన్.

వ. అంతజటాయువు ముక్త్యనంతరమున దక్షిణమహారణ్యమునకు జటాయువు చెప్పినచొప్పున రాముఁడుబయలుదేరు డయోముఖినామరాక్షసి సౌమిత్రిని పరాభవించి తదీయశస్త్రంబున శూర్పణఖవలెనయ్యెను. అంతటఁ గ్రౌంచారణ్యమార్గంబునఁ వీరిరువురునుబోవుచుండఁగా స్థూలశిరుఁడను మహర్షిశాపవశంబున రాక్షసత్వమునుబొందిన యథార్థనాముఁడగు కబంధుఁడు పన్నగభీషణ బాహువులచేబంధించెను. తర్వాత భాష్పయోగ్యంబులుగాని రాక్షసినేత్రంబులనుండి సర్వదానీరుగారుచుండ రామలక్ష్మణులతరవారులచేఁ గబంధబాహుయుగళము కదలీకాండమువలె నఱకఁబడెను. అంతట

గీ. దనుకబంధార్థితులగుచు । దాశరథులు
వాని దేహంబు కాల్చిరి । పర్వతభువి
నతఁడు శాపవిముక్తుఁడై । యనియెనిట్లు
సీతఁబడయుము సుగ్రీవు । చెలిమివలన.

వ. అనుచు సుగ్రీవాధిష్ఠితంబైనఋశ్యమూకపర్వతమార్గంబు నుజూపి కబంధుఁడు స్వర్గమునకేగినపిమ్మట మతంగాశ్రమ వాసినియగు తపస్విని శబరియిచ్చు నాతిథ్యమునుగ్రహించి తదనుజ్ఞచే రాముఁడు వివిధవిహంగ మనోజ్ఞకూజితంబును మృగగణ విహరణమనోహరంబుననగు గహనంబుఁజొచ్చి వ్యాకోచకుశేశయ పరిచయ సౌరభంబుల వనదేవతా లతాదోలానుకూలంబులై కూలాయత లీలాపరవశవశంబునవల్లభమదాంబు చుంబనమ్ముల శంబరారాతి శరధి సదృశతటరుహ సహకారశిఖరవిసరదాసవాసారసీకర శేఖరముల వివిధలతాలాసికాలాస్యోపదేశ దేశికాయమానంబులఁ గాయమాన సమానాభోగలతా గృహకేలీలుబ్ధలుబ్ధకపురంధ్రీశిథిలధమ్మిల్లమల్లికాగంధమాంసల మల్లికాక్షపక్ష విక్షోభక్షోదీభూత పాథస్సును పాథేయతట వనపవనానుకంపమానమగు పంపానదినిఁజేరెను.

క. భవసాగర సంతారిణి!
భువనేశ్వరి! సామరూప! । భూతిద!విమలా!
నవమీ పూజనరక్తా!
నవర్షిగణ పూజితాంఘ్రి! । నలినీ!మాతా!.

క. నరకార్ణవ సంతారిణి!
విరోధిజన హారణదేవి! । వివిధాకారా!
అరవిందాసనసన్నుత!
పరమేష్ఠ్యస్త్రస్వరూప! । పంకజగంధీ!.

గద్యము.

ఇది శ్రీగాయత్రీ కరుణాకటాక్ష వీక్షణలబ్ధ బీజాక్షరత్రియ కవితా
విద్యావధానవిధానధౌరేయ సహజపాండిత్యశ్రీవత్సగోత్ర పవిత్ర
షట్సహస్రి నియోగిభూసుర శాఖాగణనీయ పూసపాటివంశ
పయఃపారావార సంపూర్ణ సుధాకరాప్పయామాత్య
దత్తపుత్ర రంగనాయక విరచితంబైన
శ్రీమదాంధ్ర చంపూరామాయణమునందు
అరణ్యకాండము.
సమాప్తము.



ఓమ్

శ్రీగాయత్ర్యైనమః

ఆంధ్రచంపూరామాయణము.



—కిష్కింధాకాండము.—

కథాప్రారంభము.

—o—

క. మహిషాసుర సంహారిణి!
మహాభయవినాశిధీర! మంత్రాధీనా!
మిహికాద్రినిలయ! మోహిని!
మహానుభావాసుదతి ర మాగాయత్రీ!.

వ. అవధరింపుమతఁడు.

చ. సరసులబుద్ధిమాదిరిఁ బ్రసన్నముగాఁ దనరారుపంపనాఁ
బరగుచు ఋష్యమూకమను పర్వతసన్నిధినున్న యాపగన్
మురిపెముతోడఁజూచి రఘుముఖ్యుఁడు లోకనివిష్టకీర్తి దా
శరథివియోగరోగమున శంబరశాత్రవు వాఁ పురన్ బడెన్.

వ. అంతటఁ బంపాతటవనమున నానానోకహ నివహ విభూషిత నిభృతేతర భ్రమణ పరభృతవ్రాత చంచూమయ విపంచీసముదంచిత పంచమాంచితంబై సంతతాకుంచిత పంచశర శరాసనవంచిత పథికజనసంచార ప్రపంచంబై ప్రమదచంచల చంచరీకకులకంచుకితమాధవియగు మాధవీభూతి విజృంభించెను.

గీ. మగలచేఁద్యజింపఁబడిన మగువలకును
పతులతోఁగూడి యున్నట్టి పడఁతులకును

మానసంబులు తనువులే । మధువునందు
నుయ్యెలలవోలె సతతంబు । నూఁగుచుండు.

గీ. చంచలాక్షుల హస్తాప । చ్ఛాయమున్ను
వాలుచూపులచే నప । హారమున్ను
వనములందు సుమములకు । జనములందు
మనములకుఁ గల్గుచుండునే । దినమునందు.

వ. అట్టి విషమశరసమర సమయంబునఁ బంపానదీసమీపం
బున సంచరించుచుఁ బర్యాకులహృదయుఁడై ప్రాణేశ్వరియగు సీత
నుదలంచి లక్ష్మణునితో నిట్లనెను.

సీ. ఆధిజనించిన । యప్పుడుసిద్ధాప
ధంబుమాదిరిగ హి । తంబయగుచుఁ
గేలికాలంబున । నాలిగానగుచును
బత్నిగాఁ దేరితాగ్ని । భజనమందు
జగడఁపువేళల । క్షత్రియాణియగుచు
దుఃఖకాలమున బం । ధువయితనరి
పితృదేవమహనీయ । ద్విజసమారాధన
వేళలశిష్యుని । వితమునగుచు

గీ. నైజసాహచర్యంబున । నాకుమున్ను
సేవచేసిన భూజాత । సీత నేఁడు
కాననంబునఁ జేయదు । కారణంబు
తెలుపుమిప్పుడు తమ్ముఁడా । తేటపడఁగ.

సీ. స్వాంతజాధోరణా । జ్ఞాపరికారంబు ప
థికజనమ్ములను మ । థించునట్టి
మలయగిరిజమైన । మారుతవ్యాజక
రీందరింబువేగ నా । హృదయమందుఁ

దిరివిధమదముల స । మృద్ధమై శైత్యసౌ
రభ్యమాంద్యముల వ । ర్థిలసనము
గల్పించుచుండె ల । క్ష్మణయని దుస్సహ
విరహానలంబున । వేగుచుండి.

గీ. మరల లక్ష్మణవచన సం । భావనమున
ధైర్యమునుబూని యున్నట్టి । దాశరథినిఁ
గాంచి సూర్యునిసూనుఁ డ । గ్రిమ్మునందుఁ
బాకశాసనుసూనుచేఁ । బంపఁబడిన.

వ. గూఢచారునివలె నిలిచి మంత్రులచే సంమ్మంత్రితుఁడై రామలక్ష్మణుల యాశయము నెఱుఁగుకోర్కెకలవాఁడై ప్రభంజనాత్మజుఁడగుహనుమంతుని వారలచెంతకంపెను.

గీ. విద్యచేజన్మచేతను । విమణిపవను
లకుఁగుమారుఁడై యింద్రకృ । తాంకుఁడగుచు
పంక్తిముఖయశోబ్జాపర । పక్షమైన
తనువువాఁడు శ్రీరాముని । దాపుచేరె.

వ. సన్యాసివేషధారియగు నాహనుమానుఁడు సవినయముగ వారితోనిట్లనెను. సుందరాకారులగు మీరు కాంతారమ్మునకేలవచ్చిలిరి? విచిత్రితరజిష్ణు కోదండమండితులగు మీదర్శనమున యీదినంబునకు సుదినత్వమ్మన మీరుమేఘములుకారు. జటావల్కలయుతులయ్యును జంగమత్వమునఁ గల్పవృక్షములుకారు. తమోపహాలోక కలితులయ్యును యుగపత్ప్రకాశన శీలురగు మీసాన్నిధ్యంబునఁ బుష్పవంతులుకారు మీరెవరు?

గీ. దర్భకాండమ్మునందు గం । ధమ్ముపుట్టు
రీతితపసివేషములు ధ । రించినట్టి

తరుణయోగులౌ మీరు సాం । దర్యమిపుడు
వెల్లుచున్న దికనులకు । వేడ్కతోఁప.

వ. మీవార్తాసుధాస్వాదనలుబ్ధశ్రోత్రసుఖమును నానాలుక స్వాయముగ గ్రహించుటకు నమ్రియగుచున్నది. సమస్తవానరము లకీశ్వరుఁడు సుగ్రీవుఁడుకలఁడు. భ్రాతృభయంబున ఋష్యమూక మున నివసించి మీతోఁసఖ్యమునుగోరుచున్న యాతనిచేఁ బంపఁబ డితిని. హనూమదభిధానుండను, భిక్షురూపచ్ఛన్నుండను, వానరజ నుఁడనగు నేనంజనాగర్భ సంజాతుఁడను. వాయుకుమారుఁడను.సు మా! అనిన కర్ణరసాయనంబులగు వానివాక్యములాలకించి దేవర్షిస మానుఁడగుదాశరథి వానినిగౌఁగిలించుకొని యాతఁడుచూపుచున్న మార్గమునఁజని తపనతనయునితో నగ్నిసాక్షిగ నిఖిలభువన విరచిత సౌఖ్యంబగు సఖ్యమ్మును జేసెను.

సీ. వైవస్వతుఁడగు సు । గ్రీవునకును సమ
వర్తియౌ శ్రీరఘు । వరునకు హను
మానుఁడుచేర్చుడు । మైత్రినివెంటనే
వైవస్వతుఁడు సమ । వర్తియగు య
మునిచేతనింద్ర పు । త్రునిరూపుమాపింప
బ్రహ్మదేవుండెంచె । భావమందు
నానమయంబున । నాతనిమైత్రిచే
సంజాతమైన వి । శ్వాసవశత

గీ. వాలివధకుఁ బ్రతిశ్రుతిఁ । బలికినట్టి
నిజమనోజుని దశనెటిం । గించినట్టి
దశరథుని పెద్దకొడుకు సీ । తావిభునకుఁ
బంక్తిగళనీయమానయా । పాళమందు.

వ. సీతాదేవిచేఁ బడవేయఁబడిన కొన్నియాభరణములను సుగ్రీవుండుచూపెను.

గీ. అర్కతనయునిచేతఁ బ్ర । త్యర్పితమగు
కాంతభూషణములకు సం । స్కారహాని
ధూళిధూసరమగుటఁ బ్రి । క్షాళనంబు
చేసెనిజబాష్పములచేత । సీతవిభుడు.

వ. అంతసౌమిత్రి ఫణితనిర్బంధ సంధుక్షిత ధైర్యుండగు రాముఁడు వాలివైరకారణమునడుగ సుగ్రీవుఁడిట్లు చెప్పెను. పూర్వకాలమున సకలరిపుకుల తిమిరనిచయ మరీచిమాలియగు వాలిని మాయావియను దానవుఁడొకఁడు దుందుభిజ్యేష్ఠుఁడు యుద్ధమునకడ్డగించి వానిబలమునకోడి పాతాలగుహకుఁజేరెను. వెంటనే మానశాలియు హేమమాలియునగు వాలిగుహానుప్రవేశింప బిలముఖపాలనార్థము నియుక్తుఁడనై వాని పునరాగమనమును వీక్షించుచు నేను చాలకాలముగడువ ఫేనఘనీభూతంబైన మాంసముతోఁగూడిన రక్తప్రవాహమునుగాంచి మాయన్న హతుఁడయ్యెననియెంచి వెంటనే యాబిలముఖమ్మును విపులోపల పటమ్మునఁగప్పి యేడ్చుచు వాలికి నివాపనమునొసంగి శోకాంధమైన కిష్కింధనుజేరితిని. అంత జరిగిన వృత్తాంతమును దెలిసికొని సచివులు నాకురాజ్యాభిషేకమును గావించిరి. వాలి మాయావినిఁజంపి ఖరతరభుజపరిఘ విఘట్టిత బిలముఖపిధానుండై రంహసమ్మున రసాతలముగుండఁ బురమునుప్రవేశించి మిక్కిలికోపమున భ్రష్టాశయుండనై పదేపదే నమస్కరించుచు వాస్తవమును విన్నవించుచున్న నిరపరాధినగునన్ను నగరమునుండి వెడలఁగొట్టెను. అప్పుడు వానితరుమువలన భయపడుచున్న నాకు నీపర్వతమ్మున నిర్భయముగ సంచరించుటకుఁగల కారణమ్మును వినుము. పూర్వమొకప్పుడు ఘనభుజబలుండును సకలకులాచల చల

నచతురుండును చతురర్ణవ లంఘనవేగవంతుఁడును నగు వాలిని దిర స్కరించి దుందుభినామకుండు వృందారకవైరి లులాయదేహుఁడు సమరమునఁజచ్చెను. అంతఁ జచ్చినవానిశరీరమును వాలిబలగర్వ మున సకలలోకవిలయ విలోల లలితాతుల బలపవనచలిత లఘుతూ లలీల మతంగాశ్రమభూమిఁ బడవేసెను.

గీ. వృత్రవైరికుమారుచే । విసరఁబడిన
దుందుభిశరీరమున రక్త । బిందువులనఁ
పాటలంబయ్యె నామని । వనతలంబు
పాటలంబయ్యె రోషాన । వానిమోము.

వ. అంతట మతంగమహర్షి శాపబలమ్మున వాలిప్రవేశిం చుటకు వీలుకాని ఋష్యమూకమును విమృశించె. ఈఋష్యమూ కమునఁ బురనివాస సౌఖ్యమును మరచి చాలకాలముండ.

సీ. నష్టతేజుండనై । త్రస్తుండనై నట్టి
నను విడనాడకం । జనిసుతుండు
వాలినివైరిగ । భావించి దేవధీ
మానుఁడు తమపరా । మర్శనమున
సలిలసంపర్కశీ । తలమారుతాంబుము
గ్ధవహుతవహధూమ । తండఁపుభ్రమ
భయమందుచుండెడు । బర్హిణమట్లుగ
నీతండు సౌఖ్యంబు । నెనసినాఁడు

గీ. అనెడుసుగ్రీవు దీనవా । క్యములరాముఁ
డాలకించి మహాభాగ । యడలఁబోకు
నాశిలీముఖము త్వరగ । కీశువాలి
ప్రాణములనుహరించుట । వాస్తవంబు.

వ. అనిపలికి సుగ్రీవుని నమ్మకముకొఱకుఁ బేరితుఁడై పాదాంగుష్ఠంబున దుందుభికళేబరమును పదియామడలదూరము పోయిపడునట్లు తన్నినను తృప్తినందని సుగ్రీవునిప్రార్థనంబునసప్తభువన భవనస్తంభ సంభావనంబున సప్తవిధంబుల బ్రహ్మచేఁ బ్రవర్ధ్యమానంబై విశాలోచ్ఛ్రయంబులైన సప్తసాలమ్ముల నవిధేయయాతుధానకుల వధవిధాయకమైన సాయకమ్మున భేదించెను. ఆబాణము నికటగిరితటకటకమును సైతము పెకలించెను.

గీ. ఎట్లుకటకసాలములు భే । దించితట్లు
రక్కసుని సాలకటకముల్ । వ్రక్కలించు
మనుచుసుగ్రీవునకుఁదెల్పె । నవికులుశిఖి
ప్రస్తరదళనజాతర । వమ్ముచేత.

వ. అంతట సుగ్రీవుఁడు రాముఁడు సాలములను దున్ని(?)చిన పిదపనీతఁడు వాలినిఁజంపఁగలఁడనుధైర్యమునఁబోయి వాలినిఁబిలిచి యుద్ధము చేయసాగెను. అట్లుపరివృద్ధమైన యాతలాతలయుద్ధమ్మున సుజనదుర్జనులకుఁగల భేదమును రూపమాత్రమునగ్రహింపఁజాలనట్లు సభయందు మానమునువహించిన వావదూకునిభావము గనఁజాలనటులేక వేషధారులై పోరుచున్న వారల రూపభేదముగనఁజాలక రామచంద్రుఁడు బాణమును విడువఁడాయెను. సుగ్రీవుఁడు వాలిబలమునకుఁ దాళలేక దైన్యమున వదాన్యునివలె శ్రీరాముని సాయకాగమన మార్గంబునఁజూచి వేసరి ధైర్యమునువిడిచి పారిపోయెను. అంతట ఋష్యమూకమునఁబారిపోయినసిగ్గుచేత మూఁగవానివలె విషణ్ణహృదయుండై కూర్చున్న సుగ్రీవునిఁ దైన్యలోకైకథన్వియు, దయాళువునగు రామచంద్రుఁడుగాంచి భేదమునెఱుఁగునిచ్ఛగలవాఁడై గుఱుతుగా నొకమాలను సుగ్రీవునిగ్రీవంబున బాణనివారణనిపుణంబైన సిద్ధౌషధంబువలెఁగట్టి మరల వాలినియుద్ధమున

క్షుఁబిలువుమని వానికాదేశించెను. అంతటనాతఁడు కిష్కింధకువచ్చి పర్జన్యునివలెగర్జింప సుత్రామపుత్రుఁడు సుగ్రీవుఁడెవ్వనిసహాయమునో పొందివచ్చినాఁడు సుమాయని చెప్పుచున్న తారహితోక్తి నతిక్రమించి విధివశంబునుదాట శక్యముకాక పోరఁదొడఁగి దాశరథి నిశితతర శరశకలిత నిజవిశాలవక్షస్స్థలుండై క్షితితలంబున వెంటనేపడెను. అంతట విదితవృత్తాంతయై సంతతాశ్రు నిష్యందకలుషితతర తార యగు తార నగరమునుండి బయలువెడలి వారివారితమైన వారణ యూథపతివలె లేవనశక్తుఁడయ్యును ద్గతగ్రీవుఁడై సుగ్రీవునినిర్భయంబుగఁ జూచుచున్నవానిని భూతలార్పిత కూర్పరయుగమువానిని గళదసృక్ప్రసర కృష్టరక్త సితవర్ణయుక్త శరీరంబువాని శరాసనశిఖ విన్యస్తహస్తమ్మున సమీపముననున్న కాకుత్థ్సునితో సల్లాపముచేయుచున్నవానిని సంరంభహీనునివలె నంబుధియందుఁగ్రుంకు మయూఖమాలినివలెనున్న వాలినిగౌఁగిలించుకుని వానిశిరంబు తన తొడపైనునుచుకొని రఘునాథునితో నిట్లనెను.

గీ. ఆర్తిహారి శిశిరత శీ । తాంశునకటు
రవికులమునకు సహజమ్మ । రమ్యకీర్తి
నిరవధి కరుణయేటికి । నిన్నువిడిచె
నేనుగావించినట్టి పా । పాననేమొ.

గీ. తాటకారి రాఘవప్రియ । తముఁడునైన
ప్రాణనాథుతోఁ జావని । రాక్షసినని
నాపయినియిష్టు నీదు బా । ణముపడలుము
శ్రేయమగు దైతుసంగము । చేరునాకు.

క. జననాథుల యాఖేటము
జనసమ్మత మంటిమున్ను । సభవానరిసా

ననుఁజంపు నీశరమున మ్రృ
గినివిడువంగ మృగయునకుఁ । గృపయెక్కడిదో.

చ. తమకుసుమిత్రుఁడైన యల । తారణిమున్నల ఋష్యమూకభూ
ధ్రిమునుభజించినెమ్మదిని । తాృిసమువీడిన మాదిృిసీదు బా
ణముల కభేద్యమైతనరు । నాహృదయాద్రినిఁ జేరినాడు త్రా
సము తనకుండఁబోదనెడి । స్వాంతముతోడ మదీయనాథుఁడున్.

గీ. నేను తాటకయనుదాన । గాను సప్త
సాలిగాను ప్రిసిద్ధుఁడౌ । వాలిగాను
బాణములకు నభేద్యమౌ । వజ్రిహృదయ
తారననుఁజంప కేరీతి । ధన్వివాదు.

గీ. పుట్టుభోగులౌ క్షితిపతి । పుత్రకులకు
శౌర్యమట్టులు మాధ్యమ్మ । సహజముగద!
నన్నువిడక నపాయత । నున్నవాలి
యసువులకుఁ జాపపాణివై । తకటరామ!.

వ. ఇట్లు కంటికిమంటికి నేకధారగాఁ గన్నీరుగార నేడ్చుచు
న్న తారయొక్క పరిదేవన రవరంబులచేతను నేతాృింబు నేకమ్ముచే
తను సంతతాశ్వాసానిలంబులచేతను మూర్ఛ తెలిసినవానివలె వాలి
లబ్ధసంజ్ఞుండై నిజనందనుఁడగు నంగదుని రఘునందనునకు సమర్పిం
చి యంగసంగినియనుకాంచనమాలను శోకావనగీృివుఁడగు సుగీృివు
నకొసంగి నిజభుజబల ప్రిశాంతాసురుఁడగు వాలి ప్రిశాంతాసుఁడ
య్యెను. అప్పుడయ్యెడ సకలభువన బహుమత బాహుబలగోల గం
ధర్వ సింధురనిధన విధానసింహ దశముఖ భుజభుజంగ భోగనిరో
ధాహితుండి కాయితలారిగూల మండలవాలి యెందుఁబోతివని బా
ష్పావిలముఖులైన వలీముఖులాతనికి రామాజ్ఞచొప్పున ప్రేతకృత్య
మును సర్వమును నిర్వర్తించిరి. అనంతరము జాంబవత్ప్రిముఖ వలీ

ముఖసంఘము దాశరథినిదేశమున సుగ్రీవుని కాంచనకలశోదకంబు లనభిషేకించి వానరసామ్రాజ్యాభిషేకము గావించెను.

క. అభిషేకింపఁగ రాముం
డభిమానమునఁ గపిరాజ్య । మా సుగ్రీవున్
అభిషేకింపఁగ నిమ్మహి
నభిమానముఁ జూపెజలద । మతనిసతనుచున్.

గీ. ఆర్యశరదృతువందున । నవనిసుతను
వెదకసౌకర్యమంచును । విన్నవించి
నిలువుమందాక కిష్కంధ । నెమ్మిననుచుఁ
బ్రార్థితుండయి ప్లవగుచే । రాఘవుండు.

గీ. నగరమందు వసించుట । న్యాయమగును
తండ్రియానమెయి యనుచుఁ । దమ్ముఁడైన
భరతుప్రార్థనసాటిగాఁ । బ్లవగనాథు
ప్రార్థనమ్మును జేసెను । రాఘవుండు.

గీ. అంతలో జలదసమయ । మరుగుదెంచె
ధార్తరాష్ట్రిమ్ములకుఁ గల్గెఁ । దగనిమేన
కకుభతరుపుష్పరాజి వి । కాసమందె
నంతయును కృష్ణకల్పమై । యలరుచుండె.

సీ. తనదేహకాంతిచే । తనమాదురూప ల
క్ష్మిని యపహాసంబు । చేసినాడు
మాభర్తయైనట్టి । మఘువానుఁ జూడక
యతనిపుత్త్రినివాలి । నడఁచినాడు
యనుచువైరమ్ము తా । మాత్మలోపలఁ బూని
మేఘబృందమ్ములు । రాఘవేశు

నాహవోత్థాశను। నాశనిరోధించి
గర్జితమిషసింహ। గర్జనంబు

గీ. చేసెఁదూరుపుగాడ్పునఁ। జెదరఁబడి
నట్టినూతనమేఘమ్ము। లధిపులట్లు
దానధారలచేఁ బ్రివృ। ద్ధమ్ములగుట
విగతసంతాపులైరట। గగనచరులు.

వ. ఆకాలమున శ్రీరాముఁడు మిక్కిలికోపమువహించు శత మన్యుశరాసన శారతర తారాపథమును ఘనతర ఘనరవముఖరిత హరిన్ముఖాభోగంబును కదంబవన పవనాకంపనిరాడంబర కాదంబ కుటుంబంబు నంబుదకవలితాంబరమ్మును శిలీంధ్రసంబంధ బంధు రవసుంధరను, వికచకుటజనిచయ కవచిత మహారణ్యంబును పావృ షేణ్య ప్రక్రియనఁజూచి లక్ష్మణునితో నిట్లనెను. ఈకాలము.

గీ. నీలకంఠగళాభమా। నీరదములఁ
దరుణవంతుల ధైర్యంబు। తరుగుచుండె
మన్మథోద్దీప కలపవ। మానములును
వీచు నాత్మవియోగమే। విధిఁగడచునొ.

గీ. అతను సమరసూచకమటు। లన్నిదిశల
నీలగళకాహళీధ్వనుల్। నెగడుచుండె
నిట్టిదుర్దినమందున। నెవరుపొంద
కుందురు వియోగసంతాప। ముల్లములను.

గీ. అబ్దములనుండి జారెడు। నంబుధార
సాంద్రమాంసల వాయుప్ర। సారగంధ
వీచినిచయకుటజ సూన। వితతిచేత
నీగగనమిప్పు డవకాశ। హీనమయ్యె.

గీ. ధాత్రితలమునఁబడువారి । ధారరాజి
ఘనములే పచ్చనాకులై । కాలునట్టి
గగనతలమనున్యగ్రోధ । జగతిజంపు
జడలమాదిరిగాఁ గనఁ । బడుచునుండె.

గీ. అంబుపూరసు సంపూర్ణ । మైన యాత
టమ్ము దినదినమును పరివృ । ద్ధమ్ములగుచుఁ
బుష్పవంతములైనట్టి । భూజములను
నాపగనుఁజూడు సౌమిత్రి । యనుజవర్య!

గీ. అబ్ధిసలిలంబు త్రావెడు । నప్పుడు బడ
వానలజ్వాలలును వీయ । మానమగుడు
తప్తకుక్షికుహరము ల । బ్దమ్ములిందుఁ
జంచలోన్మేషమిషను వ । మించుచుండె.

వ. ఇట్లు వర్షఁపుదినములు దాశరథిగడపుచుండ వాని యా శారకాంతిని బొందినదానివలెఁ గ్రమక్రమమ్ముగ మేఘమండలము పాండురమయ్యెను. అతని చాపవ్యాపారకాలమున సన్నిధానమున నుండరాదని పాకశాసనశరాసన మంతరిక్షమునసంతర్హితంబయ్యెను.

గీ. రామచాపఘోషమ్మునఁ । బరిబలుననుచు
జలదవృందజస్తనితముల్ । శాంతమయ్యె
సితనినిశ్వాసములచే జ । యింపఁబడియోఁ
బరిచితకుటజ కేతకీ । పవనుఁడున్ను.

గీ. సరులతాప శాంతికొఱకు । నాట్యమాడి
పరిమదమిడు వర్షనటిన భో । రంగతలము
నుండిచనెనబ్ద వాద్యముల్ । నిండుకొనియోఁ
జంచలపరిదీపంబులు । శమనమయ్యె.

వ. క్రమముగ సకలవాహినీజాతము భావినివానర వాహినీపూర్తిని సహింపలేక నోయనందనుత్వమును బొందెను. అప్పుడు దుర్దినాంతమున లంకయందుసైతము రాజహంస నిశ్శంకసంచారము కలుగునని తెలిసి యోయనభూమియందుసైతము రాజహంస నిశ్శంకసంచారంబుకలిగెను. ఇట్లు ప్రోషితజనశేముషీముషియగు ప్రావృషిచనుడు.

సీ. కామసంతప్తాసు । గవిభిన్నమానస
రంధ్రోదగమన మా । ర్గమునమైత్రి
సారంబుచెడి ప్రీతి । శ్రీవముసమర్థింప
నసమర్థుఁడైయున్న । యవికుమారు
చిరకాలసంస్థిత । స్మరకేళిసంబంధ
రాగాంధతనుమాన్ప । రామునాజ్ఞ
శిపరింబకిష్కింధఁ । జేరెనుసౌమిత్రి
రోషాత్తహృదయ స । రోజుఁడగుచు
గీ. నంతలక్ష్మణుఁడతికోప । మందియింటకు
వచ్చినాఁడంచు నంగదుఁ । డెచ్చరింపు
చున్న మదనుని కేళిచే । సాక్కియుండి
మేలుకొనకున్నయట్టియా । మిహిరసుతుఁడు.

వ. లక్ష్మణసందర్శనమున భయసంచలిత సకలప్లవంగబలకిలకిలాయితంబున జాగరూకుఁడైన ప్లక్షుపరిభావనాముఁడగు సచివుని పరిభావంబునఁ బూర్వావస్థనుబొందెను. అప్పుడు రాఘవుని రోషకారణము సుగ్రీవునకు నిరూపించుచుండ నాక్షణముననే లక్ష్మణుని ధనుష్టంకారము దశదిశలమ్రోగెను.

గీ. అంతఁగపిపతివిడిచి సిం । హాసనంబు
ధనురవము నమ్రివదనుఁడై । త్రిస్సుఁడయ్యె

సంతసవినాశ తరుణాభ్రి । శబ్దమున ము
దమ్మునుద్యజించునల భుజం । గమ్ము వోలె.

వ. అప్పుడు ప్రతిశ్రుత కార్యప్రోత్సాహనార్థము కుపితుండ గు నన్నచేఁబంపఁబడెనని మారుతివల్లఁ దెలిసికుని ధైర్యమునువహించి సుగ్రీవుఁడు సౌమిత్రిసాంత్వనార్థము తారనుబంపెను.

గీ. వారుణీసేవచేరాజు । ప్రభతోలంగెఁ
దారనిర్గతమయ్యెను । తమముమాసె
సత్పథచరుండు పూర్వాశఁ । జనెను మిత్రుఁ
డంతటనిశాంతసమయము । కంతమయ్యె.

వ. ఆరామరామానుజు నాసాదించి యిట్లనెను.

సీ. కాననంబునఁ దిరు । గాడుసుగ్రీవున
కలయిందుసూనుఁచేఁ । గలిగినట్టి
పూర్వఁపువ్యసనమ్ము । భోగొట్టెనప్తసా
ల విదారణంబయి । నవిశిఖమ్ము
అలయుపేంద్రతనూజు । నైదుబాణములచే
నతనికిఁగలిగిన । వ్యసనమిప్పుడు
సౌమిత్రిరామాను । జా! యదియేనినీ
జ్యాఘోషమాత్రాన । సమసిపోయె

గీ. ననెడు నాయమసాంత్వ వా । క్యములచేత
శమితకోపిమైనట్టి ల । క్ష్మణునిఁగూడి
తపనతనయుండుఁ వినయుఁడై । దాశరథిని
నాశ్రయించి ప్రాంజలియయి । యనియెనిట్లు.

వ. దేవ! నిఖిల కులాచలనిలయంబైన కపిబలంబును హనుమంతునిచేఁబిలువబడినది. పులోమజాపహారియగు ననుహ్లాదదానవునిఁ బురుహూతునివలె రణంబున రావణునిఁజంపెదవు. తర్వాత.

గీ. భూమిజాతను వెదక తూ । ర్పునకు వినత
నాముదక్షిణముకుఁ బ్రిభం । జనకుమారుఁ
బడమరకు సుషేణుని శత । బలినినుత్త
రంపుదిక్కునకునుగపి । రాజుపంపె.

వ. వానరప్రేషణానంతరము కొన్నిదినములుగడవ నియత మాసములోపలఁ జేరకున్న చండశాసనుఁడగు సుగ్రీవుఁడు శిక్షించు నని వేగిరమ యితరదిక్కులకుఁ బోయిన వానరబలము సీతవృత్తాం తము నెఱుఁగక యె తిరిగివచ్చెను. పితృపతి దిక్కున కంపఁబడినమా రుతి, జాంబవతాంగద, నల, నీల, ప్రభృతులు సీతవృత్తాంతము నె ఱుఁగక తనయనాశనమునఁ గోపమునందిన కండు శాపమున నిశ్శే షిత చరాచరమై యపరిచిత చారప్రాంతంబగు కాంతారంబునుదా టి కాంతారముననొక రాక్షసునిఁగాంచి రక్షఃపతియని తెలిసికొని యుద్ధసన్నద్ధులైరి.

గీ. నిశిచరేశ్వరుఁడనియెంచి । నెమ్మదిఁగుపిత
నశనితాడన సన్నిభ । మైనతాడ
నమున నసురహితునిఁజేసి । యమరరిపుని
సురహితముచేసె నావాలి । సూనుఁడపుడు.

వ. అంతటఁ దాచేయునివచనంబున నిందునందువెతకి నిక టగిరిసానుశయమ్ములను సలిలాశయమ్ములను మార్గశ్రమంబున వెతక్కి జలచరపతంగ పతనోత్పతనానుమీయమాన పల్వలోపశయంబగు నొ కబిలమునుబ్రవేశించి హేమమయమై మయమాయానిర్మితంబై హేమయను సురాంగనకు మయతపోధనార్థము ద్రుహిణపీతిర్దత్తంబై మేరుసావర్ణికుమార్తెచే స్వప్రకాశమున రక్షింపఁబడుచున్న యొక వనప్రదేశమును బ్రవేశించిరి. అప్పుడుకృతాతిథ్యులై స్వబలంబున బి లంబునుండి గడువుదాటిన సుగ్రీవుఁడుదండించునని పోవుచున్నవార

లకు వికృతినిఁబొంది సంగతమనోగదుండై పవనతనయుని విశ్వాసవచనంబులఁ దేబడిన ప్రకృతితోనున్న యంగదునితోఁగూడ ప్రకృతితోఁ బ్రాయోపవేశులైన ప్లవంగపుంగవుల పరిదేవన కథాప్రసంగమున జటాయువు నిధనమునువిని వింధ్యరంధ్ర విహితసంపాతుఁడగు జటాయువుసోదరుఁడు సంపాతియనువాఁడు వారితోనిట్లనెను.

గీ. అతులబలులు మీరెవ్వరో । యనుజునిధన
మువినిపించి కాలిచితిరి । శ్రీవయుగమ్ము
భానుకిరణ సందాహిత । పక్షుఁడనను
తపనువాక్కులచేత శీ । తలముచేయు.

వ. అంతవానివలన జరిగినవృత్తాంతమును విన్నవాఁడై సంపాతిచనిపోయిన జటాయువునకు నివాపాంజలిని నిర్వర్తించి పూర్వమొకనాఁ డామిషాన్వేషణార్థమై పంపఁబడిన సుపార్శ్వనామునిచే సమామ్నాతమైన మహేంద్రపర్వత రంధ్రమ్మునుండి పోవుచున్న దశవదనునిచేఁ గొనిపోఁబడుచున్న జానకీపరిదేవనంబు నెఱింగిన సూక్ష్మదృష్టి మరలనిట్లనెను. భయపడవలదు లంకాభిధానంబగు యాతుధానుని రాజధానియందు సీత దశవదనునిచే దీసికొనిపోఁబడియున్నది. మీరచ్చోటకుఁబొండు మఱియు.

గీ. దివసకరదగ్ధ భవమచా । ర్తిని నిశాక
రాభిధేయుఁడు ముని నిర । స్యన మొనర్చి
మీదుకార్యమ్ముఁ దెల్పెను । మేరుధీరు
లార! సీతను చూడఁగ । లారుమీరు.

గీ. అనుచుసఖ్యమ్ముగోరుప । రాపరజ్ఞుఁ
డైన సంపాతినడిగి కా । ర్య విరచనకు
బయలుదేరిరి కపియూథ । పర్యులంత
ఖ్యాతబల పౌరుషులమంద । హర్షులగుచు.

గీ. దశముఖునిమార్గ మార్గణా । ర్థమ్ముదారిఁ
గనిన(బరిపూర్ణమోదంబు । నెనసినట్టి
ప్లవగపతిశాసనమ్ము సం । బళముగఁగల
కపులనేత్రగోచరమయ్యెఁ । గంధివెంట.

గీ. దుస్తరంబయి కనఁబడు । తోయనిధినిఁ
బాకశాసనసుతవైరి । బాణమహిమ
వానరగణంబు తలపోసి । మానసములఁ
బలుకకుండెను మూకభా । వమునవహించి

వ. అప్పుడు మితిలేని భయమ్మునను్న వానరసేనతో నం
గదుఁడిట్లనెను.

చ. సగరనిఖాతపల్వలము । సాగరమియ్యది దాటలేకనా
విగళితమానులై తిరిగ । వేకపినాథులు కుంఠితాత్ములై
జగతిన కీర్తిఁబొందెదరు । చప్పునదీనిని దాటకున్న ము
న్ను గరళబాడవాదులను । పూన్కినగస్త్యుఁడు మ్రింగలేదొకో.

వ. అప్పుడు పారావార లంఘనార్థమై నేనుపదామడలదూర
ము నేనిరువదామడల దూరము నేను ముప్పదామడలదూరము దు
ముకఁగలనని ప్రత్యేకంబుగ తమతమసామర్థ్యంబును దెలుపుచున్న
వానరయూథంబునఁబ్రభంజన కుమారుండగు నాంజనేయుని నిర్దే
శించి జాంబవంతుఁడిట్లనెను. వీరులగు యూథనాథులారా!

చ. మనమిపుడాడు మాటలకు । మాత్రము లాభములేదునుమ్మియా
వననిధిదాటశక్తి మన । వద్దఁగనంబడకుంటఁ జేసి సూ
ర్యునిసుతునాజ్ఞనెంచి మది । సన్ముఖుఁడై చనుదెంచునేని పా
వనికిఁక గోష్పదంబగును । వార్ధిమనందున భేదముండునే.

వ. మఱియు.

గీ. బాల్యమందుననీతండు । పండనుకొని
మిహిరమండలమునుబట్టి । మింగఁజనుడు
కులిశహతి భగ్నగండుఁడై । కూలునతని
కఁజుఁడిడెన మేయమను వర । మనిలుకొఱకు.

గీ. జాంబవతుచేత నైజతే । జంబెఱింగి
ఆత్మతనువును బెంచి య । త్యద్భుతముగ
నదిౕతట మెక్కి గెల్చి సై । న్యాధిపులను
వార్ధిలంఘింప యత్నించె । వాయుసుతుఁడు.

క. సంకటహారధృతిరూపా!
పంకజముకుళ యుగహస్త! । పద్మదళాక్షీ!
కుంకుమ విలేపనప్రియ!
శాంకరి! ధనదా! ధనాఢ్య! । శశిధరమకుటా!.

క. నవవస్త్రపరీధానా!
నవరత్న విభూషణాఢ్య! । నలిననికాయా!
నవసిద్ధి సమారాధ్యా!
నవచందన దిగ్ధదేహా! । నరహరివినుతా!.

గద్యము.

ఇది శ్రీగాయత్రీ కరుణాకటాక్ష వీక్షణలబ్ధ బీజాక్షరత్రియ కవితా
విద్యావధానవిధానధౌరేయ సహజపాండిత్యశ్రీవత్సగోత్ర పవిత్ర
షట్సహస్రి నియోగిభూసుర శాఖాగణనీయ పూసపాటివంశ
పయఃపారావార సంపూర్ణ సుధాకరాప్పయామాత్య
దత్తపుత్ర రంగనాయక విరచితంబైన
శ్రీమదాంధ్ర చంపూరామాయణమునందు
కిష్కింధాకాండము.
సమాప్తము.

ఓమ్

శ్రీగాయత్ర్యైనమః

ఆంధ్ర చంపూ రామాయణము.



—సుందర కాండము.—

కథాప్రారంభము.

—o—

క. అణిమాది విభూతిప్రద!
వనజాక్షీ! భక్తలోక । పాలనచతురా!
మునిబృంద వినుతచరణా!
ఘనసారసుగంధి! మాత! । కారుణ్యనిధీ!.

వ. అవధరింపుము.

గీ. గఱుడవేగంబుగలిగిన । గాలికొడుకు
దనుజవిభుహృతమైన సీ । తనుఁగనుఁగొన
గరుఁడగంధర్వ సిద్ధమా । ర్గమ్మునుండ
చనెమహేంద్ర భూధరంపు ప్ర । స్థమ్మునుండి.

వ. బయలుదేరు సమయమున నుదన్వదుల్లంఘన దృఢతర నిహితచరణ నిష్పీడనమ్మును సహింపలేక యాభూధరము నిశ్శేష నిఃసరనిర్ఝరౌఘత్వమ్మున నిరంతరము గురియుచున్న బాష్పవర్షమువలె నందుండు వితీర్ణ మేఘ సమూహంబుతోఁ బారిప్లవ శిథిలధమ్మిల్లమువలె సంత్రస్యమాన కుంజరయూథంబుతో సంజాతశోఫమువలె భయపలాయమాన హరిణగణచరణ ఖరతర ఖురకోటిపాటనోద్భూత ధాతుఘూళీపాటలిత వికటకటకత్వంబుతో నిఃసృతర క్తవ

లెందక్షిణపరిబుద్ధ కంఠీరవ ముఖరితకందరత్వమ్మున నాక్రిందనము చేయుచున్న దానివలెంబరిసరగహ్వర నిబిరీసనిఃసృత సరీసృపత్వంబున నిర్గళితాంత్రమాలవలె ఘూర్ణమానతరు విటపకోటితాడిత జలద వృందస్యందితసీకర నికర కోరకితాకారమున స్వేదముగలిగినదానివలె స్ఫటికతటోపల పతనగళిత కీచకసుషిర సమ్మూర్ఛత్పవన పూత్కార పరిపూరిత గగనత్వంబున నూర్ధ్వశ్వాసము ప్రవర్ధిల్లుచున్న దానివలె జెప్పుటకు శక్యముగాని దురవస్థనుఁబొందెను.

చ. అనిలకుమారు లంఘనర । యంబున నాతనివెంటనంటి యా
వననిధి మధ్యమందుఁబడు । పర్వతగాహన వృక్షజాతి శం
కునివహమొక్కదారమునఁ । గూర్చినమాద్రిగఁ గానవచ్చెఁడి
వననిధిభావిఁ గట్టఁబడు । వంతెనకుండు శిఖాళిమైతగన్.

గీ. పవనసుతుని విశ్రాంతికై । పక్షనిహతి
రయవిశేచిత వీచియా । రసధినుండి
నాకపర్యంత విస్తృతమై । నాకమనెడి
పర్వతము విజృంభించె నం । భ్రమముతోడ.

వ. అప్పుడుతనయాత్ర కంతరాయముకలుగుననియెంచి యా మైనాకంబును వక్షంబున క్రిందికినెట్టిపోవుచున్న హనుమంతుని నుపలాలించి హిరణ్యనాభుండగు మైనాకుఁడిట్లనెను.

గీ. పంపఁబడితినినేను ప్ర । భంజనసుత!
నీదువిశ్రాంతిదీర్పంగ । నెమ్మితోఁ గృ
తజ్ఞుఁడైనట్టి సాగరో । దన్వచేత
వెడలుమీా సౌమ్య!నాయందు । విశ్రమించి.

గీ. పర్వతవిభేదిచే మున్ను । భయమునంది
బ్రతుకుఁగాంచితి మీాతండ్రి । రక్షణమునఁ

గనుక నేను విపక్షుఁడఁ । గాను కాన
విక్రమించు సపక్షుఁడన్ । వేడ్కతోడ.

వ. అనుచుఁ బ్రార్థించునాతనిని నేనునిలిచిన కార్యాలస్యము సంభవించునని సమాధానముచెప్పి స్వామికార్యవశంబున హనుమంతుఁడు పోవుచుండఁగ.

గీ. వార్ధిఁగనియును మైనాక । పర్వతమును
జలనశీలమహా వజ్రిమున్ । గలిగినశత
మన్యుఁడా వేళయందున । మన్యుఁడయ్యెఁ
బవనసుతు సేవ కేగిన । వానియందు.

వ. అంతట మొదటివలె లంకాపురమునకు నాంజనేయుఁడు పోవుచుండ సూర్యునిమార్గము నాటంకపరుచు వింధ్యపర్వతమువలె ద్విరసనజననియగు సురసరంహాసమ్మున శతయోజనవిస్తీర్ణంబైన తన వదనముతో నడ్డగించెను.

గీ. వేగసురస జయింప బ్ర । వృద్ధుఁడైన
యాంజనేయునిపాదంబు । లబ్ధినుండె
నతనిశీర్షంబు గగనస్రి । వంతివీచి
గళితసీకర స్రజధారి । గాఁదనర్చె.

గీ. తనువుదగ్గించి మరల నం । జనిసుతుండు
సురసకుక్షికుహరమునఁ । జొచ్చియంతఁ
జక్రిపాణితివిక్రిమ । సరణిఁజూపి
నోరుమూయక పూర్వమే । చేరిబయట.

గీ. సింహికాంగంబు వెంటనే । చీల్చివైచె
వాఁడిగలిగిన నిజనఖ । పాళితో నృ
సింహుఁడు హిరణ్యకశిపునిఁ । జీల్చినట్లు
రామదూతుఁడు ఛాయని । గ్రహమువలన.

వ. అనంతరము పారావారతీరంబున లంబపర్వతంబును ప్రవేశించినవాఁడై యత్యంత సూక్ష్మశరీరుండయి లంకాపురోత్తర గోపురద్వారమ్మును సమీపించి నితాంత చింతాతంతు సంతానితాంతఃకరణుఁడై యీయంతరాయమును గల్పించుచున్న యీసముద్రమును వానరసేన యెట్లుదాటును? దాటునేని యాతుధానుని రాజధానినేరీతి సమీపించును. సర్వథా దాశరథి వితతమనోరథుండు. చాలా కష్టముమీఁద నుదధినిదాటితిని. జానకి జీవించియున్నదో లేదో! తెలియదు. సుమా! యని తలంచుచు భగవతియగు సీతాదేవి నన్వేషించుట కాంజనేయుఁడభిలషింప నాతని ప్రచ్ఛన్నసంచారము నిమిత్తము గభస్తిమాలి కేవల మస్తమయము నభిలషించెను. అంతట నగస్త్యుని సాన్నిధ్యంబున నుంచఁబడిన శాతమఖు వైష్ణవచాపముయొక్క కార్యావసరము సమాగతమయినదని వరుణదేవునకుఁదెలుపుటకోఁయనఁ బడమరదిక్కున సూర్యుఁడస్తమింపఁగా గగతలమ పరమహీధర కటకకాంతార సముద్భవదావపావక జ్వాలజాలలచే శోణితమయినదా! లేక సమీపసమపతత్పతంగ రశ్మిభృశతర వేష్టన నిరతానలతట సూర్యకాంతమణి శాలసముల్ల సజ్జ్వాలాపటలంబు నంతటను పాటలముచేయబఁడినదా? ఆహా! వచ్చుచున్న మిత్రునకు మహార్ఘమగు నర్ఘమునొసంగుటకుఁ బ్రముదిత చేతనుఁడగు ప్రచేతసునివలన సత్వరము సాగరోదరోద్గీర్య మాణమాణిక్య కిరణంబులచేత నరుణితమయినదా! ఆహా! తారాపథ తరంగిణీనీరముసైతము త్రాగుటకు జృంభితంబైన చరమసాగర బడబానల జ్వాలాజాల నరుణీకృతమయినదా! యనుకొను సకలజనుల సందేహ సందోహములను సముత్పాదించుటకు సంధ్యారాగము ప్రకాశింపఁగాఁ బత్రపుటకపాట పిధానంబులుకాఁగా నంభోరుహమ్ములు, ప్రతికుముద భవనమ్మునకును మకరందభిక్షార్థమై మధువ్రత బ్రహ్మచారులు వికచ కువల

య కలికాకర్షణ కషాయితములగు సాయంతనవాయువు లందిటున టు చీఁకటులందుఁదిరుగుచుండఁ గాలాగరు ధూమస్తోమ శ్యామలితం బైన దిక్పాలపురగోపుర వ్యూహంబులందుఁ బ్రతికమలాకరంబును విశ్లేష వేదనాప్రారంభమునఁ జక్రవాక దీనక్రేంకారము త్పన్నమ గుడు గగనగజము నక్షత్రమాలాలంకృతముకాఁగా.

గీ. పొడిచెనావేళయందునఁ । బూర్వభూధ్ర
శృంగమందున శృంగార । జీవితంబు.
తమమనియెడి తమాల కాం । తారమునకుఁ
బరశువనునట్లు నక్షత్ర । వల్లభుండు.

గీ. సరసిలోపల శైవల । చ్ఛన్నమగు బి
సాంకురమ్ముల మాదిరిగ । నాకసమున
జమ్మచీఁకటిచే నడ్డ । గింపఁబడిన
చంద్రకిరణముల్ వెలుగఁగ । సాగెనపుడు.

గీ. ఆప్రదోషకాలమున లం । కాపుర ప్ర
వేశ నవనాటకంపు న । టేశుఁడగుచు
నరియశచ్ఛట జవని క । నపనయించి
చనియె సుమనహర్షమున కం । జనియుతుండు.

వ. ఆసమయంబున స్త్రీరూపధారిణియై మార్గమును నిరో ధించి తనను బెదరించుచున్న లంకాధిదేవతను ముష్టిఘాతముల జ యించివానరవిరచితావజ్ఞను నిజనిలయ విలయంబును సరసిజాసను శాసనవశంబున మారుతివచ్చి లంకాపురమ్మును వికలపరుచుటయు న్నామెచేఁ జెప్పఁబడుచున్న రాక్షసచక్రవర్తి ప్రాసాదమునకు మైథిలి నివెదకుచు హనుమంతుఁడు చనెనపుడు

క. రాక్షసవిభునగరము సం
రక్షింపంబడుచునుండె । రక్షస్సులచే

నక్షత్రమార్గమంటి న
దీక్షుపచరు సదనహేమ । శృంగమ్మహహా.

క. ధనదుని జయించిమును తె
చ్చిన పుష్పకమిద్దియనుచుఁ । జింతించుచు నిం
దుని కిరణద్యోతితహరి
తనిశ మహాబలసుతుఁడు ము । దంబునఁగనియెన్.

వ. మఱియు నప్పుడు.

గీ. సాయమొనరించి శ్రీరామ । చంద్రునకుఁ గృ
తార్థుఁడై కీర్తినందెదు । నాత్మజుఁడని
అర్యముండు స్వయమ్ముగ । ఖ్యాతిఁబడయఁ
గొలిచెఁ జంద్రుఁడై రాముని । కొలువుకాని.

వ. అప్పుడు మారుతి సంచరించుచు నస్వప్నసుందరీ సౌంద ర్యముగలిగి నిద్రావస్థ నతిక్రమించియు శయ్యాగృహమ్మున నిదు రించుచు వేశ్యాయువతి పరివృతమైన యవరోధవధూజనమ్ము నప్రతి బంధమ్మునఁజూచి యక్కడ వ్యర్థమనోరథుఁడైపలురీతుల విచారించి ప్రాకారమును దుమికి యశోకవనమ్మునఁగూడ మైథిలినివెతకుట కిష్టదేవతలకు నమస్కరించెను.

గీ. అతఁడు జానకివెతకుచు । నచ్చటచట
నఖిలకిల్బిష శమన ది । వ్యౌషధంబు
నగు నశోకవనంబున । కరిగెనంతఁ
బరమగతిఁగోరు శమధన । ప్రవరువోలె.

వ. అనంతరము నాగపున్నాగ, తాల, హింతాల, తమాల, కృతమాల,సరళ, వకుల, వంజుల, తిలకామలక, కుటజ, లికుచ, కతక, కక్కోలాంకోల, లవంగ, వికంకత , కేత,కదంబో, దుంబర,కపిత్థా,శ్వ త్థ, కురబక,మరుబక, మాకంద, కుంద , తిందుక, చందనస్యందన,చం

పక, చాంపేయ, పనస, వేతస, పలాశ,పాటల, రసాల,ప్రియాళు,ప్రాయానేకానోకహ నివహ పరివృతంబై నదానియందుఁ దిరుగుచు నభ్రంకష విటప నిబిడిత గగనప్రపంచంబయి కాంచనమయంబగు నొకశింశుపవృక్షమ్ము నధిరోహించెను.

క. ఆవృక్షఁపుటాకులచేఁ
బవనునికొమరుండు కప్పఁ । బడియుండుటచే
తనటదళలీనమగు మా
ధవుదశయాతనికి నబ్బెఁ । దక్షిణమందుఁ.

సీ. ఆమ్రవనమునుండి । యవనుండుమల్లియఁ
గైకొని స్నిహివని । నాటినట్లు
శునకంబు దేవళం । బుననుండి మాలను
బలలంపుభ్రాంతితోఁ । బట్టితెచ్చి
కనికరపుంజోట । నునిచినరీతిగ
నారావణునిచేత । నాశ్రమంబు
నుండి తేఁబడియట । నుంపఁగఁబడినట్టి
యఘగత వేషయా । నవనిజాత

గీ. వైనసీతనువీక్షించి । యనిలసూతి
యీవిధమ్ముగఁ జింతించె । భావమందుఁ
జంద్రికనువీడి విలసించు । జంద్రుఁడునిశిఁ
జాయవిడిచి ప్రకాశించుఁ । జాయమగఁడు.

క. కాని రఘుప్రవరుండీ
మానినివిడనాడియెట్లు । మదిలోధైర్యం
బూని యెటులుగాజీవము
తోఁనున్నాడొక్కొ తెలియ । దు విచిత్రమహో.

వ. యిట్లు హనుమంతుఁడు చింతించుచుండ నడురేయిగడవ రేమగఁడు పడమటికొండశిఖరమును గొలుచుకోర్కెఁజన పదితలల వాఁడు నిద్దురలేక పచ్చవిల్తునిధాకకాగలేక కన్నులెఱ్ఱపడ మంచి గంధఁపుఁబూతతో జానకినిజూచు కోర్కెఁగలవాఁడయి మెడయందు వైకక్షకముగ మాలలువైచుకొని దిక్కులమాలల ధిక్కరించుచున్న కిరీటరతనఁపుకాంతితో మెల్లమెల్లఁగ నశోకవనమును జేరెను.

గీ. అపరరాత్రింబునఁ వెల । యాండ్రవల్లఁ
దేఁబడిన దీపములన శో । భింపఁబడుట
దశదిశలయందు నున్నట్టి । తమముపోయి
యసురనాథుని హృదయంబు । నందుఁజొచ్చె.

గీ. రావణుండు మదాంధుండు । రాముసతిని
నీతిరహితుఁడై సీమంతి । నిగఁదలంచె
వారణేంద్రంబు వైతాన । పావకశిఖఁ
గని మొదలుకొని చివరదా । కను చిగిర్చి
నట్టి సల్లకియను భ్రాంతి । నరిగినట్లు.

వ. వానిదర్శనమున వేపమాన తనూలతయగు మైథిలికా పురుషవిషయ పరుషవాక్పరంపరచే విశీర్ణమాణహృదయయై ప్రాణేశ్వరునియందు భక్తినిలిపి వానితోఁగడ్డిని నడుమ నుంచినదై యిట్లనెను. ఓయి! సమస్తసదాచార నిర్వహణ ధురీణుండగు పరమేష్ఠి మీకులగురువుకదా. మీగోత్రజాతులకుఁ బరకళత్రరతివలన లజ్జకలుగునుకదా! మఱియుఁబ్రభంజనంబునఁ బరిభ్రష్టమయిన నావనను కూలమైనగాలి చక్కనిదరిచేర్చునట్లు నన్నుమరలఁ బంచవటికిఁ జేర్చితివేని ప్రత్యర్థ్యంతకుండగు నాకాంతుండు దయాలుఁడు శరణాగతవత్సలుండు కాకాసురునివలె నిన్ను ననుగ్రహించును. అజేయుఁడగు దాశరథిసఖ్యమును గోరుము. దాననీవు సుఖంబువడయుదువు

మఱియుఁ బ్రిముఖనిశాచర బలమథన సమయ రుచిరలగ్న సాంద్ర వసాపంకిల ముఖుఁడగు నార్యపుత్రునియొక్క శిలీముఖమున నీ హృదయమునుండి జారు రక్తధారలను తుడుచుట కెవఁడోపును? జనస్థాన సమరంబు మొదలు సమరాభావావగ్రిహంబున దాహంబు గొనియున్న సౌమిత్రి బాణచాతకములకు నీరక్తాంబుపారణము గావించుటకు సిద్ధముగనున్న నిన్ను మరలించుట కెవనికి శక్యమగును?

గీ. పంచబాణ విభున్నఁడా । పలలభోజి
కెక్కఁడయ్యెను సీతప । లొక్కటయిన
సర్వదష్టత విషమెక్కి । చావనున్న
వానికోషధిఫలమేమి । కానఁబడును.

వ. యిట్లు పలుకుచున్న జానకీదేవియొక్క యవమానవాక్యమ్ములనువిని కోపములో దశముఖుఁడామె రక్షణకై చుట్టియున్న రాక్షసస్త్రీలను వీక్షించి సామదానభేదదండమ్ముల నీమెనువశ్యను జేయుడు. ఈమెవశ్యముకాదేని ప్రాతఃకాలభోజనమునకు మహానసమునకుఁ దెండని చెప్పి తెల్లవారు సమయంబున నిజభవనమునకుఁ జనెను. అంతటఁ ద్రిజటాద్యారక్షక రాక్షసస్త్రీలయొక్క భయంకర వీక్షణమ్ములచేతను వాగ్ఘోషోన్మేషణమ్ముల చేతను ముకులిత హృత్పుండరీక, పుండరీక నివహ పరివృతయగు సారంగాంగన పరిపాటిన నువర్తించుచు శాపబలమ్మున భూలోకమ్మున జనించిన సురసుందరివలె జనకనందిని యిట్లుచింతించెను.

గీ. నిజముగఁ దెలిపియుండుఁ బ్రా । ణేశ్వరునకు
గృధ్రిరాజమునేన ప । హృతమగుటను
ఏనులంకలోనుండుట । నెఱుకపడియు
నేలరాడొక్కొ నాప్రిభు । వీస్థలముకు.

వ. రాక్షసమాయా విపర్యాసమ్మున శ్రీరామచంద్రునకు నాయందనాదరణము కలిగినదా! లేక.

క. ననునపహరించునప్పుడే కా
కనురాముని కృపనుగూడఁ । గ్రవ్యాదుహరిం
చెనొకో లేకున్న నుశ్రిత
జనవత్సలుఁడూరకున్నె । సౌమ్యముతోడన్.

వ. అనివిలపించుచు రామచంద్రునిమూర్తిము నిరంతరము తలంచుచుఁ బ్రాణసంకటమైన మూర్ఛను సీతపొందెను.

క. నిరవద్యశీలయగు నా
ధరణిజ బెదరించు ననుర । తరుణులవారిం
చిరహిఁ ద్రిజటవాక్రుచ్చెను
సురహితమై తానుకనిన । సుస్వప్నంబున్.

వ. అంత.

గీ. దనుజులాడు దుర్నీతులఁ । దల్లడిల్లి
రాఘుఁడు సరసలేని కా । రణముచేత
ధరణిచక్రమ్ము పైఁబడి । పొరలుసీత
కురులుసవరించి త్రిజటాఖ్య । కూర్చెజడగ.

వ. అంతట హనుమానుఁడాత్మత్యాగమును గోరుచు మైథిలి దుఃఖించుచున్నను నీతిని విడచినది కాదని విచారించి యామెను సమీపమునకు వచ్చెను.

గీ. పంక్తికంఠుని దుర్వాక్య । వజ్రదీర్ణ
మైథిలీకర్ణ ప్రాణములు । మాన్పనట్టి
దాశరథికీర్తనమధువు । దడిపెనతఁడు
నమ్మకము పుట్టునట్లుగ । నెమ్మితోడ.

వ. అంత సీతాదేవినలువైపులనుఁజూచి లక్ష్మణ సహితుఁడగు ప్రాణేశ్వరుని శుభమును దెలుపుచుఁ దరువునందున్న తపమృగం బునుగాంచి దుస్స్వప్నమని భయపడి నిదురలేనినాకు స్వప్నమెట్లు వచ్చుననియెంచి రాక్షసరాజుమాయవల్ల వచ్చినవాఁడనితలంచి మా రుతివల్ల భయపడెను. అపుడాంజనేయుఁడు వృక్షమ్ముమీఁదినుండిదిగి నిజవచన రచనావిశేష చాతుర్యంబున జానకినిసమాశ్వాసించుటకుఁ గృతాంజలియై యిట్లనెను.

గీ. నీవిరోగవేగమున వ । హావిపినము
నందు ననవరతమ్మును । గుందుచున్న
రామచంద్రుని దూతుని । గా మనమునఁ
దెలియుమి పెరవాడననుచుఁ । దలపకమ్మ.

ఉ. రాత్రుల జక్రిముల్ దమదు । రామలయందు మనంబుఁజేర్చున
ట్లాత్రియివంద్యుఁ డెల్లపుడు । నాత్మనునీపయిఁజేర్చి యుండెనో
ధాత్రిజ నీసుముక్ దెలుపఁ । దానిటకంపెను నన్నుఁజూడు మే
మాత్రము సంశయింపకుము । మానసమందుననో కృశోదరీ.

వ. మఱియును.

క. వెన్నెలనోనర్చెను విబుధ
సన్నుతుఁడగునట్టి రామ । చంద్రాత్మజుఁడుక్
మన్నన నీసేమంబును
గ్రన్నన గనుమంచుననెను । కంజహితజుఁడుక్.

వ. ఈవిధమ్ముగఁ జెప్పుటచేత భయమునువిడిచి విశ్వాసము గలిగియున్న సీతవలన సుగ్రీవసఖ్యకారణ మడుగంబడినవాఁడై పవన తనయుఁడు వాలిమరణకారణమును సుగ్రీవునిస్నేహమ్మును దెలి యఁజెప్పి వాల్మీకిమనంబువలె సంతతరామనామ మంగళమైన యం గులీయక మాయమకిచ్చెను.

గీ. అనిలసుతుచేతఁ దేఁబడి । నట్టిరామ
ముద్రికవిలోకనంబైన । భద్రదినఁపు
శతతమాంశమునకునైన । సాటిరాదు
జానకికి నిజపరిణయో । త్సవదినమ్ము.

వ. అపుడు జానకి మితిలేనియానందమ్మున నాతనితో నిట్ల నెను. ఓయీ! మహాభాగ నిశ్చయమ్ముగ నీదురాత్మునకుఁ జావు సమీపించినది. యిదినేనను మాటయేకాదు. ఆతనితల్లియగు ననలాభిధానయు విభీషణుని పుత్రియగు సరమయు నిట్లేయనెను. అనార్యాచారుఁడగు నీతఁడు తురీయోపాయమునఁగాక నన్ను రామునకు సమర్పింపడు. దీనముననున్న నాప్రాణములను మాసమునకుఁబైన నిలుపఁజాలను సుమా!యన విని మారుతి మహానుభావా! భయపడవలదు. నిన్ను భుజములపయి నెక్కించుకుని శీఘ్రముగ సాగరమును దాటి రఘువరు చరణసరసిజ సమీపమున నుంచెదను. నన్నసమర్థునిగాఁ దలంపవలదు. మఱియు.

గీ. గొప్పకొండకు సాటియై । యొప్పునట్లు
వృద్ధిపరచంగనాడు శ । రీరమేను
చెన్నుదొరఁగి యపాంనిధి । చిన్నపడియ
గతినిబొందెను నిజమిది । క్ష్మాకుమారి.

చ. అనవుడు మైథిలిట్టులను । నాతనితోడఁ బ్రహృష్టమానసయై
వననిధికాల్నడర్గ గడచి । వచ్చిననీకు నసాధ్యముండునే
ననుఁగొనిపోవనిప్డు జత । నంబును జేసెద వేనికీశ! యం
జనిసుత! నీపదంబునకు । సంభవిలుర్గ జుమి దుర్యశంబిలర్గ.

వ. మఱియు.

శా. పాతివ్రత్య మహాతాశిచేనతని నే । భస్మంబుగాఁ జేయుచో
డై తేయాంతకుఁడయిన రామునళిక్రి । సంతృప్తిలేకుండెడిర్గ

సీతానాథు యశోనిశావిభునకున్ । జేరున్ గళంకంబు సూ!
భాతాగా రావణుఁజంప రామవిభుఁడే । రానాకు లగ్గయ్యెడిన్.

వ. అనియిట్లు వినయంబునఁబలుకుచున్న సీతతోఁ బవనసు
తుఁ డిట్లనెను.

గీ. భర్మమృగమున వంచింపఁ । బడినసీవు
కీశుతోమళ్ళి రానప । కీర్తియగును
విష్టపంబున నీకథ । విస్తృతమైన
రాఘువుని బాణమున కేడ । ప్రథితకీర్తి.

వ. పలుమాటలేల? ఇదియాలోచింపఁదగినది. రాఘువుని గృ
హి కేదియర్హమో! అదియే నిశ్చయింపఁదగినది. ఈపాతివ్రత్యధర్మ
మునకుఁదుల్యమైనదానినే ప్రకాశింపంజేయఁదగును. రావణాపరాధ
మున కేదియనుగుణమో, దానినే యామోదింపఁదగినది. కులవ
ధూశీలమున కేదిసమ్మతమో!యదియే చెప్పఁబడినది. క్షత్రియాణివ
చనప్రకార మేదియుచితమో దానినే యారంభింపవలెనని పలువి
ధంబులఁ బ్రస్తుతించి జానకీ! యేవిధముననయినను రామలక్ష్మణులు
లంకఁ బ్రవేశింతురని తెలియుము. అట్లే యాతఁడును చేయునని
తెలిసికొనుము. మఱియును రాముని విశ్వాసముకొఱకు నేదయిన
నొకగుఱుతునిమ్ము, నావుడు నామెదీర్ఘముగ నాలోచించి పూర్వకా
లమునఁ దరుణతర తరురమణీయంబున నందనవైభవంబును దిరస్క
రించుచున్న చిత్రకూటతట వనమ్మున రఘునందనునకుఁదొడను దిం
డుగనేర్పరచియున్న నాపయోధర పరిసరమ్మున ఖరతర నఖరాగ్రవి
రచిత విదారుణుండు ధారాధరనాముఁడు కాకాసురుని రఘుపతి
వీక్షించి.

గీ. అంబుజాసను నస్త్రమ్ము । నమరవిభుని
సుతుఁడుకాకిపై వేయఁగ । నతఁడువేఁడ

రాముకృపచేత వానిసే । త్రిమ్ముపోయి
క్షితితలమున నతఁడు చిర । జీవియయ్యె.

వ. అని గుఱుతు దెలుపుమని పరిచితకథాస్మరణంబున ద్విగుణితదుర్దశయగు నామె కేశపినద్ధమయిన మఱియొక సంజ్ఞనుజూపి మఱియును.

గీ. అసురభీతిఁ బుంజితము రు। పాగ్న్యవస్థ
నున్న చూడామణిని హను । మన్నకొసఁగె
నురగనాయక సదృశ బా । హువులవాఁడు
వినయమున దానిఁగైకొని । వెడలెనచట.

వ. అంతట వాయుకుమారుఁడు కృతకృత్యుఁడై సీతసాన్నిధ్యమువనుండి నిష్క్రమించి నిజాగమనమును నిశాచరపతికిఁ దెలుపుట కశోకవనమును బెఱికివైచెను.

సీ. ఆత్మకృత్యములచే । నత్యంతమవనతి
వెల్లడించుచుశాఖ । విసరమునకు
నన్యమార్గంబున । నంతటఁదిరుగుచు
సుమసౌఖమునకు భం । గమునొసఁగుచు
శ్రుతిమనోహర వచ । స్సులుగల ద్విజులకు
భీతినెంతేని క । ల్పించుచుండ
ననిలసుతుఁ డశోక । వనమందుఁ బంక్తికం
ధరుని విభ్రమమును । దరిగివైచె

గీ. నపుడు సరభసప్రవృత్తి ను । ద్యానపాలు
రేగిజరిగినకథ నివే । దింపఁ బంక్తి
కంధరుఁడు కోపమంది తత్ । క్షణమునఁ బిల్చె
వల్లభుని కింకరసమహా । బలముగలుగు.

వ. వారినేఁబదివేలమందినిఁ బ్రహస్తపుత్త్రుఁడైన జంబుమాలి తోఁబంప హనుమంతుఁడు వారినిబిల్కుమార్చి ప్రాసాదద్వారో ప రిభాగమును సమీపించెను. మరల నిశమితానిత నిశిచరగణమా రణుఁడగు రావణుఁడు పంచానన పరాక్రములగు సచివపంచకమును వలీముఖమును జీవముతోఁ దెమ్మనిపంపెను. అంతట వారలనుగూ డఁజంపి నేను శ్రీరాముని దూతనుసుమా!యని పదేపదే చెప్పుచు న్న హనుమంతుని నిగ్రహించుటకు సకలరక్షసాధ్యక్షుఁడగు నక్షకు మారుని రావణుఁడుపంపెను.

సీ. దనుజసంఘట్టన । ము నక్షోదమగుహేమ
భిత్తులలో నుద్భ । విలినధూళి
సనియతకాలమం । దాకాశమార్గమ్ము
నరుణిమ మొనరించు । ననిలసుతుఁడు
జయలక్ష్మియుతుఁడు ర । క్షశ్శూరశారముల్
క్షితితలఫలకముఁ । జేర్చియక్ష:
క్రీడనుగావింప । గీర్వాణశత్రువు
ప్రాంగణమందునఁ । ద్వరపడిమెను
గీ. వెంటనేక్షణదాచర । వీరులుగన
నక్షునిధనంబుచేసి గృ । హంబుఁజొచ్చి
స్తంభములు పెకలించెడి । సమయమందుఁ
బ్రభవమందిన యగ్నిహో । త్రిమ్ము వల్ల.

వ. గోపురమునుగాల్చి మరల సమీరసుతుఁడు తోరణము నుసమీపించెను. ఈవృత్తాంతంబునువిని నిశాచరపతికుపితుఁడై గౌ రవంబునఁ గుమారుఁడగు నింద్రజిత్తువైపున కొక్కసారి యువది చూపులనుబరపి యిట్లనెను.

గీ. స్వర్గమునభూమి నంతరి । క్షమునసయిన
నిన్ను నెదిరించఁగలవారు । సున్నయనుచు
స్తుతివచనముల మేఘనా । దుని స్తుతించి
పంపెదనుజుఁడు ప్లవగునిఁ । బట్టితేర.

గీ. క్రవ్యభుగ్వల్లభునకు శో । కంబుఁ గూర్ప
దనుజసేనను వేగ ని । ధనమొనర్ప
వానియవరోధ జనమును । మానమునువిడి
పించివేవేగముగను సే । డ్పించుటకును.

గీ. సూర్యచంద్రులకయినను । చొచ్చరాని
దనుజపట్టణ మగ్నిశు । ద్ధంబొనర్పఁ
దోరణము మేఘనాథుని । తోడనపుడు
కయ్యమొనరింపఁ బొల్పెడె । గాలికొడుకు.

క. శరములువర్షించెడి సం
గరదుర్దినమందుఁ గౌతు । కంబందెను దా
శరథి ప్రియదూతుఁడు మే
ఘరవునిఁగన మేఘరవము । గనునెమిలివలెఁ.

వ. వెంటనే యాతుధాన బలప్రధాననిధన కుపితుఁడైన దశకంధరాత్మజుఁడు తననానాస్త్రముల వ్యర్థత్వమును వీక్షించి విజయశ్రీసంగత గంధుండగు గంధవాహనందనుని సదానందాస్త్రమ్మున బంధించెను. ఆదివ్యాస్త్రమ్మున వివశశరీరుఁడైన హనుమానునిఁ బళితాళనులు నారమోకులతోఁ గట్టివైచిరి.

గీ. పావని దనుజసత్పాశ । బంధనమ్ము
మున్ను రావణుండను నట్టి । పూర్వసురుఁడు
బందెలోనునిచిన సుర । సుందరులకు
బంధమోక్షణ హేతువై । పరిగెనహహా.

వ. తర్వాత నితరాస్త్రములకు మించిన దివ్యాస్త్రప్రభావ మునుతలఁచి రాత్రించరపతి తనూజుఁడు పవనతనయునిఁ దనతండ్రి సమీపమునకుఁగొంపోయెను.

గీ. ఆంజనేయుండు శంభు లీ । లాద్రితోల
నపరిశోధిత భుజబలుఁ । బాదెనైన
వేల్పుసానులు కరముల । విసరుచామ
రానిలంబునఁ గదలు సం । వ్యానుగాంచె.

గీ. పాటలాధర పుటసమీ । పమున వెలుఁగు
దంతకాంతి ప్రసరశార । తనువువాని
సంధ్యమేఘాంతరితమధ్య । చంద్రరేఖ
వెలుఁగువృషనీల ధరమట్లు । వెలుఁగువాని.

గీ. రణవిహారవిఘట్టన । మున శకలిత
లీనదిగ్దంతి దంతము । ద్రిత సువక్షుఁ
బ్రతితరంగమ్మునందు వి । రాజమాన
ఛాయచంద్రు సపత్న్యబ్ధిఁ । జేయువాని.

గీ. అమృతపర్ణయినిమార్గమ్ము । నడ్డగింప
మూఁడుజగములపాపంపు । మూర్తియైన
పూషచంద్రాగ్నుల విభత । సోబలమున
గెలిచి తిరిగెడి చీఁకటి । వలెనువాని.

గీ. పలలభుగ్విభుఁడంతటఁ । బ్లవగుఁజూచి
స్వాంతమందున నెంతో యా । శ్చర్యమంది
తలఁచెఁగైలాస పర్వత । చలనమాతు
శాపదాయియౌ నందికే । శ్వరుఁడటంచు.

వ. అంతట ప్రహస్తునివలన ననేకవిధములఁ బ్రశ్నింపఁబడి మారుతి రావణునితో నిట్లనెను. నేను సూర్యకులతిలకుండును సత్య

సంధుఁడును పితృనియోగమున వనవాసము చేయుచున్న వాఁడును శూర్పణఖారాతి బాధితయై వైరూప్యమునఁబొందిన శూర్పణఖనుగాంచి కోపముపడిన ఖర ప్రముఖ నిశిచర బల నిష్ఫలప్రీహిజాల ప్రలయకాలాగ్ని కల్పశిలీముఖుండును కపటహరిణ హననసమయంబునఁ బరిముషిత దారాన్వేషణ సమయమున సుగ్రీవసఖ్యమును బడసినవాఁడును వాలినిఁజంపినవాఁడును దుర్వృత్త క్షత్రివంశ వనాగ్నియుఁ దపోనిధియునగు జామదగ్ని భుజబలావలేపలోప హేతువును శ్రీమంతుఁడునగు దాశరథిదూతుఁడను. సీతామార్గణార్థము నలుదిక్కులకును తపనతనయునివల్లఁ బంపఁబడిన వానరులలో నొకఁడను. సముద్రలంఘనము నభోమార్గమునఁ గావించినాడను. నీనగర ప్రమదవనసీమయందున్న రఘువరుని ధర్మపత్నికి నమస్కరించి నారాకను వెల్లడించుటకు నశోకవనమును బాడుచేసి నిన్నుఁజూచు కోరికె కలవాఁడనై రాక్షసులచే లూతాతంతువులచేఁ గట్టఁబడి నీపరిసరమునకు వచ్చినాను.

గీ. త్రిదివలోకంబుదాక కీ । ర్తితచరిత్రుఁ
డైన రామునిభార్యనుదెచ్చి । యడ్డగించి
యజనవేది జనితమయి । నట్టి యగ్గి
గుడ్డతోఁగట్టనెమ్మదిఁ । గోరుచుంటి.

వ. మఱియు.

సీ. రణభూమియందు ల । క్ష్మణుని బాణక్షత
త్వద్గాత్రము పలాశ । వచ్చినట్టి
యవనిజౌకసముల । యాతపత్రచ్ఛవిఁ
బడయకుండునుగాత । పంక్తికంఠ
నీనిమిత్తంబున । నెగడునేనిలయంబు
మహినిఁబౌలస్త్యవం । శమునకకట!

కాంతలనయనాంత । వాంతజలమ్ము కా
కుండుగావుత నివా । పోదకమ్ము

గీ. అన్యసతులపై నీకెంత । యాస్థయున్న
రాముభార్యను బట్టఁగో । రకుముమూర్ఖ!
నేనువాతాశనుఁడనను । నిగ్రహమున
దార్ఢ్యశ్వాసకు భుజగము । తాళునొక్కొ.

క. కరపాటీరేషుధికో
టరమునఁ ద్రిప్పి బయలు వె । డలురామ శరం
హరియంచు నీదుప్రాణము
హరిహరి యినుమంతకాల । యాపనలేక౯.

వ. పలుమాటలేల?

గీ. సుమహమ్మృగయుద్ధనాటక । సూత్రధారి
కుజచరుండగు నీప్రాణ । కూలవాలి
యవికులేశ్వరు సాయకో । ద్యమముగని ప్ర
ణామకవచమ్ము విడిచె వే । రేమిలేక.

గీ. ఇట్లనవిని క్రోధించి నై । ఋతవిభుండు
వానిజంపంగ భటులకు । నానయొసఁగె
సహజశుద్ధచిత్తుఁడు విభీ । షణుఁడువాని
మాన్పెదూతుఁడవధ్యుడ౯ । మాటఁజెప్పి.

వ. రావణుఁడు విభీషణునిమాట నంగీకరించి ప్లవంగముల కంగములలో లాంగూలము శ్రేష్ఠము కావున వానితోకకు కార్పాసవస్త్రమునుజుట్టి నిప్పంటించి ప్రతిచత్వరంబునఁ జాటించుచుదెబ్బలు గొట్టుచు నగరమంతటను ద్రిప్పుడని రాక్షసుల కాజ్ఞాపించెను. వానియాజ్ఞప్రకారము రాక్షసులు చేయఁగా.

గీ. కర్ణికారమంజరివలెఁ । గర్బురమయి
ఋషభగణభాగధేయస । మృద్ధిఁగొలకుఁ
గమ్మతెమ్మెర కొమరు వా । లమ్మునుండి
యగ్ని దేవుండు వెలిఁగెను । హద్దువిడిచి.

వ. ఆరక్షిక రాక్షసీగణ గర్వోదీర్ణ వర్ణితమయిన యీవృత్తాంతము నాకర్ణించి జానకి దూయమాన మానసయై యగ్నినుపాసించి హనుమంతునినుంచి చల్లపడుమని పాంజలియై ప్రార్థించెను.

గీ. భూరితరమైన సీత త । పోగ్ని కేను
ఇంధనమ్ముఁ గారాదంచు । నెంచివెంట
శైత్యమునుఁబొంది దహనుడం । జనికుమారు
వాలము మణిదీపంపుట । వస్థనొందె.

వ. అప్పుడు పవనతనయుఁడు రాత్రిరీపురమును జూచుటచేత సువ్యక్తముకాలేదు;కనుక యనలసాక్షికముగఁబురమునంతటను జూచెదనని యామినీచరగణమ్మును బరిచితతోరణ పరిఘములతో వినాశన మొనరించెను.

గీ. రాముసకుసీత నామక । రమనొసంగ
క్షుభితసైన్యోర్మి లంకాబ్ధిఁ । బ్రభువుబ్రహ్మ
వాసుకితనువు రజ్జువై । వరలుననిల
తనుజుఁడను మందరమున మ । థన మొనర్చె.

వ. లంకాపురిదాహానంతరము.

సీ. అసురనారీవద । నార విందరజని
యవనిబర్హిణికి వ । ర్షాగమంబు
దశకంఠకీర్తికా । దంబకాదంబినీ
వైధవ్యనిశ్చిత । స్వాంతజలజ

మైన లంకానగ । రీనారిజటకును
మాహేయత్రిజట స । మంబుకాఁగ
నాకాశపథమున । నంజనిసూనుండు
ధూళినిలేపెను । తోడవీని

గీ. విక్రమంబునుజూడ నా । విర్భవించి
నట్టియానందబాష్పము । లసురవిభు భ
యమ్ముచే మాటనెంచు వి । ద్యాధరులకు
నెట్లుభూమిపైఁ బ్రసరించె । నట్లుగానె.

వ. స్వర్లోకమునందు మాకునఁకలిగెనని కళిందశైలతనయ కల్లోలశంకావహ వ్యాజవ్యాహృతమ్మును ముదంబునఁదెలిపెను.

సీ. దశముఖునగరంబు । దాహంబుగావించు
సమయంబునందు సం । జనితమైన
ధూళిదిక్సతులకుఁ । దొ ల్త నీలాంశుక
శ్రీయుదాపిమ్మట । మృగమదంబు
భంగిగారుత్మత । బద్ధనీవివిభూతి
యిందీవరసక్స । దృశ్యముగజ
ఘనకుచతటకట । కంఠనేత్రములందు
క్షణకాలమందు సం । జనితమయ్యె

గీ. హాజనని! తాతహాసుత! । హాసహాయ!
హాహతోస్మిపౌత్ర! సఖమెం । దరిగితనెడి
పౌరజనవిలాపన భార । వాక్యములను
నిండె ననలపరీవృత । నిబుతధాని.

సీ. ఆరాత్రికమ్మయ్యె । నమర సుందరిజన
వదనమ్ములందు నె । వ్వానివలన

గగనమ్మునందు మే । ఘమ్ములేకున్న మే
ఘజ్యోతి నివహంబు । కలిగదేన
నట్టి వాలానలో । ద్యత్కృణ సంహాత్య
పాంనిధియందునౌ । ర్వానలంపు
టాడంబరమ్మున । నతిశయించుచురెండు
మూనాళ్లకును శాంతిఁ । బొందకుండె
గీ. ననిలసూనుని వాల సా । యమున వెలుఁగు
ననలశేష సమృద్ధ లం । కనుగనుఁగొని
గగనముననున్న దనుజుల । గారములను
గంటినీటఁ దడుపునట్లు । కానఁబడిరి.
సీ. ఇంద్రజితాజ్ఞచే । నేకర్మరణమునఁ
గడగెనో చేయరా । క్షసగణంబు
దానినేచేయంగ । దానవనాథుండు
తోనయుండియుశ క్తి । హీనమయ్యె
హనుమన్న పరిచితం । బైన సప్తార్చి లం
కాపురంబేరీతిఁ । గాల్చెనట్లు
హానితండిరియయిన । వాయువుగూడియు
దాహమంద సమర్థ । తను వహించె
గీ. నాహనూమదరణిజ హ । తాశనమునఁ
గోరెనిజపతిఁ జేర నం । స్కారమంది
రణకుతూహలుఁడైన రా । వణునిబాహు
బలమునం దేఁబడిన మఘ । వానులక్ష్మి.
గీ. పలువిధంబులమాటలు । పల్కనేల
రావణుఁడు పాలనమొనర్చు । రాజధాని

శమనదూతలు సుఖముగఁ । జనెడునట్లు
చేసె శ్రీరాఘవునిదూత । చేరిదాన.

గీ. దనుజపాతకి సాంగత్య । మునఁ గలిగిన
యంహమంతయుఁ బోకీశ । యాయజూకుఁ
డశ్రువిజయంబుచేసి వా । లాగ్నియందుఁ
గాలిచి పలాశసమిధ సు । గతినిబొందె.

సీ. గగనచరోక్తిని । గ్రహియించి లంకదా
హమునకెంతేని య । నార్తయగుచు
సానందయయియున్న । యారాముదైతకు
వెన్నెలకోల్చేసి । వెళ్లుటకయి
యామెనియోగంబు । నందియరిష్టశై
లంబు నారోహించి । యంబునిధిని
స్వేచ్ఛగాలంఘించి । వేగంబుతోఁబోయి
చేరిమహేంద్రమహీ । క్షితిధరమ్ము

గీ. ప్లవగకుల నాయకులనెల్ల । వాయుసుతుఁడు
పూర్ణకాములఁ గావించి । పూర్ణభక్తి
క్రమముగా వాహినిపుల మ । ర్యాదచేసి
వారిచేఁ బ్రోచితుండయి । స్వచరితమ్ము.

వ. అంతయునుదెలిపెను. వెంటనే పవనతనయుని వచనంబున నానందమందిన వానరవరూథిని జాంబవదాది యూథనాథులతోఁ బోవుచు సీతాదర్శన జనితానందమ్మున నానందశేరధియగు దాశరథికిని సుగ్రీవునకును సంవిభజ్యముగఁ దెలుపుటకు నహమహమికతోఁ బరుగెత్తుచు మార్గమధ్యమ్మున సుగ్రీవుని మేనమామయగు దధిముఖరక్షితమగు మధునామక సుగ్రీవోద్యానమును హనుమంతునియాజ్ఞవలన నాక్రమించిమధుపానంబున సుఖముననుభవించెను.

గీ. దధిముఖుండంజలినిడి క్రో । ధంబుతోడ
వాలిసుతుఁడైన యంగదుఁ । బలికెఁగపులఁ
బుష్పరసమానుఁ డను శిలీ । ముఖములనీఁక
మానుపుమనీవు సుగ్రీవు । నానతెలిపి.

వ. అనవుడాతఁడిట్లనెను.

గీ. కానఁబడ్డదిసీత లం । కాపురిసని
శ్రవణమధువార్త వినిపించె । రాముదూత
గానకపులనుమాన్ప నె । వ్వానితలము
వాహినిని స్వేచ్ఛమధువుఁద్రా । వంగనిమ్ము.

వ. అని యంగదుండు పలికినవెంటనే భయవశమ్మున సమీపించిన దధిముఖవచనమున జానకిదర్శనమ్మున గలిగిన సంతోషమున మధువనము భంగమైనదని తెలిసికుని దధిముఖాగమన నిమిత్తసంపత్తిచేఁదపనతనయుండు ముఖవికాసనేత్ర విస్ఫారణస్కంధోన్నమన రోమాంచాది తనువికృతులను బొందెను. దధిముఖుఁడిట్లనెను.

చ. నగమునునెక్కి డిగ్గి విపి । నంబులఁజొచ్చి ఫలాలుమెక్కుచున్
మొగములచేతవాద్యములు । మ్రోగఁగజేసి ప్లుతంబుచేయుచున్
అగములఁగౌగిలించుకుని । యక్రమతన్ దమలోఁకలూపుచున్
అగచరవాహినీమధువు । నానుచునున్నది యందుపాటునన్.

వ. నేను మొదటివాఁడను రాజునకీ వార్త తెలుపుటకని బలిసియున్న కపియనుచుండ.

గీ. అనిలపుత్రుండు నిద్రాక్షి । యాగుణమున
లక్కుమను కన్నుఁగవచూపు । ల ముదమంది
మౌళిరత్నమ్ము కరతల । మందునునిచి
వందనమొనర్చె రాముని । పాదములకు.

గీ. దుస్తరంబయి యొప్పారు । తోయనిధిని
రాకపోకలయందున । శ్రమనదాటి
నందుచే నక్షహంతకుఁ । డమితమైన
ముదమునందెను కపిసేన । ముంగలహాహా.

గీ. మారుతివలనఁ దేఁబడ్డ । మాళిరత్న
మును గనుటఁ గల్గినట్టి ప్రి । మోదవశతఁ
దరణికులజుండు సీత వృ । త్తాంతమడుగ
మారుతీరీతిఁ బల్కెన । మస్కరించి.

గీ. గరుడలోకంబునన్ బాత । కంబుచేత
బంపెనిడఁబడ్డ భుజగరా । ట్సుందరివలె
రావణోద్యానమందున । రాక్షసిగణ
బాధితయగుసీతనుఁగంటిఁ । బ్రవిమలాత్మ.

గీ. రామచంద్ర!మీవంశ కీ । ర్తనమువలన
ముద్రిచే జానకీశోక । మునుహరించి
దండయాత్రికుఁబోవన । ఖండమైన
వార్తమీనోట విననుంటి । వాస్తవముగ.

గీ. సరసిజాసను నస్త్రాన । సభయయగుచు
నటవిఁ గాకాసురుని యకృ । త్యంబుదెల్పి
చిరముదుఃఖములో బ్రుంగు । క్షితితనూజ
నీకుఁబంపిన చూడామ । ణి యిదినమ్మ.

వ. పలుమాటలేల?

గీ. దేవ శీఘ్రకాలమ్మునఁ । బోవనుండి
నీదురాకను జూడంగ । నిల్చియున్న
ప్రాణముల నీవొసఁగిన ము । ద్రవలనేను
ముద్రికావించివచ్చితి । పుణ్యపురుష.


వ. అనుటయు.

క. సనకాది మునిధ్యేయా!
దనుకుల విధ్వంసచతుర! । తధ్యతపనజా!
వినతసుతాంసా రోహా!
వనితా! రాజీవనేత్రి! । వాంఛితఫలదా!.

క. రత్నద్వీపనివాసిని!
రత్నాంగిని! రత్నదాయి! । రాఘవవినుతా!
రత్నాభిషేకతుష్టా!
రత్నాఢ్యా! రాజజనని! । రాకేందుముఖీ!.

గద్యము.

ఇది శ్రీగాయత్రీ కరుణాకటాక్ష వీక్షణలబ్ధ బీజాక్షరత్రియ కవితా
విద్యావధానవిధానధౌరేయ సహజపాండిత్యశ్రీవత్ససగోత్ర పవిత్ర
షట్సహస్రి నియోగిభూసుర శాఖాగణనీయ పూసపాటివంశ
పయఃపారావార సంపూర్ణ సుధాకరాప్పయామాత్య
దత్తపుత్ర రంగనాయక విరచితంబైన
శ్రీమదాంధ్ర చంపూరామాయణమునందు
సుందర కాండము.
సమాప్తము.



ఓమ్

శ్రీగాయత్ర్యైనమః

ఆంధ్ర చంపూ రామాయణము.



—॥ యుద్ధ కాండము. ॥—

కథాప్రారంభము.

—o—

క. గోపాలిని! గుణవిగ్రహా!
పాపఘ్నీ! భద్రకాళి! । భద్రద! భాగ్యా!
గోపాలచేష్టతుష్టా!
భూపాలత్వప్రదాత్రి! । పూతచరిత్రా!.

వ. అవధరింపుము.

—() దేవస్తుతి. ()—

చ. అనిలజుచేతఁ దేఁబడిన । యట్టివిదేహజమౌళి రత్నముం
గనుఁగొనినంతమాత్రమునఁ । గౌతుకమంది త్రిలోకకంటకుం
దనుజునిరావణాఖ్యు నిధ । నంబునొనర్పఁగ నెంచెనెవ్వఁడా
జనకజవల్లభుండు కృప । సాఁకుతమమ్ముల నెల్లకాలముం.

— సుకవిస్తుతి. —

ఉ. మానవులెవ్వనిం గనిన । మాత్రనవాణి ప్రసన్న మౌనొ యె
వ్వానినిఁ జూచినం సభల । వాక్పటిమంబు కవిత్వమబ్బునె
వ్వానినిఁగన్న శ్రద్ధయున । వంబగు కీర్తికళల్ పొసంగునా
మానితకీర్తిభోజగురు । మాస్యపదంబులఁ జేర్తునెమ్మదిన్.

గీ. అట్టిభోజుఁడువ్రాసిన । యత్యుదార
మైన కృతిరత్న మల్పవా । క్యములచేతఁ
బూర్తిసేయఁగ సిగ్గేమి । పొందరత్న
హారసంగతిఁ జేరదే । దారముహృది.

ఉ. రాముఁడుపంపు ముద్రిఁగని । ప్రాణమునిల్పుకయున్న సీతచూ
డామణి మారుతియ్యగను । టక్క మదవిహ్వలు రాముగాంచియా
రామునితమ్ముఁకట్టుఁడు సు । రద్విషనాశమొనర్పఁబూనఁగాఁ
దామదినొక్కకాండమునఁ । దత్కథఁబూర్తియొనర్చెధీరుఁడై.

గీ. అంతనానందమంథరుఁ । డాంజనేయుఁ
డనఘుజానకివృత్తమ్ము । వినుచుటవిని
రావణునియందుఁగల కృథ । రఘువరుండు
పరుషమగు కార్ముకంబుపైఁ । బరపెదృష్టి.

వ. అంత సుగ్రీవుఁడుసైతము దశగ్రీవక్రోధిత రాఘవావ
లోకన ద్విగుణితరణోత్సాహుఁడై సాహాయ్యసమను పాలించుటకై
యతిధైర్యమున సింధువు నతిగంభీరమగు నంధువవలెఁజూచి యధి
రూఢంబగు త్రికూట శృంగాగ్రవర్తినియగు లంకకుఁబోవుటకు నంగ
ద, కుముద, నల, నీల, ప్రముఖాఖిలానీకమును సన్నాహముచేసెను.

గీ. రామనామంబనఁబడు నీ । రదఁపుసత్క
టాక్షవీక్షణమునఁ బూర్తి । యైనవాహి
నీసమస్తంబు దక్షిణ । నీరనిధికిఁ
దక్షిణంబునఁ దరలె సం । తసముదనర.

వ. ఆసమయంబున సముచలితంబైన ఋక్షసముదయంబు
ను కుముదామోదకారిణియు శరభాధిక ప్రసాదశీలయు, నీలేందీవర
నందినియు, దశానన దిశాక్రమణవ్యగ్ర జ్యోతియు, తారకుమారస
మధిష్టితమై లక్ష్మణుననుసరింప నిశాచర తిమిరవారణ నిస్తంద్రిఁ

ఢగు రామచంద్రుఁడు సరయమున నుదయాచలమువలెనున్న హనుమంతునధిష్టింప సర్వత్రికందలిత బహుళహరిజాల కోలాహల భరితహరిదంతరమై నిరంతరాస్కందిత నికటకాంతావలి వలీముఖ బలమహాంబుధి సంభ్రమంబున నుజ్జృంభించెను.

గీ. క్రోఁతులొనరించు నర్మాంపు । ఘోషవలన
భయపడెను వాహములు పంచ । వక్త్రచయము
వ్యాఘ్రహస్తిచమూరువుల్ । వనమునందు
నదరిచూడఁగసాగెను । హరిణచయము.

గీ. విరలమొనరించి రఘుపతి । విపినభూమిఁ
జేరి సేనతోఁ బడకగాఁ । జేసివార్ధి
యసహనానిలమైన స । హ్యమ్మునెక్కి
మందవాత నిలయమైన । మలయకేగి.

వ. రాముఁడు సౌమిత్రితో నిట్లనెను.

సీ. ఈసానువులపొంత । నీనిర్ఝరతరంగ
రింగత్పయోజడీ । కృతపటీర
మహీరుట్కటీర సం । సారులై యున్నట్టి
మలయావనీధ్రమే । ఖలమునుండి
సాంద్రమైమతియు దు । స్సహమహా వనప్రియ
ప్రియతమకూజిత । వితతిమారు
తంబులునాదు చి । త్తంబును విహ్వాలిం
చెదునని పిమ్మట । నెనరుతో మ

గీ. హీమహేంద్రుండు వేగమ । హేంద్రమెక్కి
వంశజులకీర్తివోలె నా । వర్తములనఁ
జిహ్నాత్మజయకీర్తియూ । సింధువుగని
యద్భుతంబంది మనమున । ననియెనిట్లు.

వ. సుగ్రీవ! ఉల్లోలకల్లోల వేష్టితమగు కల్లోలినీ నాథునిఁ జూడుము.

సీ. కనలేముదీని య । గాధత ఫణిపతి
సీమాంతరేఖలై । చెలఁగు దిశలు
ద్వీపముల్ సైకత । విసరముల్ గలవార్ధి
భావకుదూరమై । పరఁగుచుండె
నావంశజాతుల । నఖవిదారితమయి
పూరితమయ్యె నా । వారిచేత
మాకులమందు సం । జాతులౌ రాజుల
మహిమంబునకు నేన । మస్కరింతు

గీ. ననుచుఁ బలుకఁగసుగ్రీవుఁ । డామహేంద్రి
పర్వతసమీపమందు శో । భనములోభ
నీయమలయ జాతానిల । నీరరాశి
కూల రమ్యదేశమున ర । ఘువరునాన.

వ. అఖలబలమును నిలిపెను. కపులన్నియు.

గీ. సరసపాటీరకుంజ సం । జవనపతిత
మృగమదామోద వాతూల । మేదురిత వ
ననిధి తటలుఠత్పనస నా । నాఫలములు
తిండిపోతులుగావునఁ । దినఁగజనెను.

వ. అనంతర మపరమహాంభోధివలె సముద్రకూలమున జలించుచు నంభోధివిలంఘన విశృంఖలలాఘవంబును ననీకోన్ముఖంబగు రాఘవానీకంబును జారులవలనఁ దెలిసికొని ధార్యమాణ హృదయాతంకుఁడై పంకలీనచరణయగు నైరావణంబువలె రావణుఁడు కర్తవ్యము నెఱుఁగక జానకినైనను విడువఁజాలక కామపరతంత్రుఁడు మంత్రులతో సభామంటపమును జేరెను.

గీ. అపుడురాక్షసవిభుఁడు ప్ర । హస్తముఖ్య
సచివులనుఁజూచియనె రహ । స్యముగనిపుడు
నాదుకోరిక నెఱిఁగియు । న్నారుమీర
లరయుఁడీ శాత్రవోచిత । మైనదాని.

వ. జానకిని విడువఁజాలకున్న రావణుని యభిప్రాయము నెఱిగిన వారలు దేవ! భవదాజ్ఞాపరులగు ననుచరులలో వీరులము మేము జీవించియుండఁగా నీయపవాద మెట్లువచ్చును. "గృహీతం నపరిత్యజేత్" అను వచనంబుచొప్పున దురవాపమై యురుభుజ పంజరానీత మగు సీతనెన్ని సంకటములు వచ్చినను విడువరాదు. స్వామీ! యని చెప్పుచుండఁగా బలాత్కారమున నన్యనారీగ్రహణము కావించిన తలనూఱువ్రక్కలగునను రంభానిబంధన నలకూబరశాపమును, వానరులవలన నీవంశము విలయమగునని కైలాసోద్ధరణ సమయమున నందీశ్వరుఁడిచ్చిన శాపమును, పుంజకస్థలాఖ్యాప్సరోనిబంధన బ్రహ్మశాపంబును, సీతసంభోగప్రాప్తి విఘ్నమని ప్రహస్తాదులతోఁ జెప్పుచున్న యగ్రజన్ముని నసమాన వినయవిజ్ఞాన భూషణుండగు విభీషణుఁడు రోషమున నిట్లనెను.

గీ. కట్ట! విధినియోగమున న । క్తంచరేంద్ర!
పరకళత్రమ్ముపై భ్రమఁ । బడసితిపుడు
అరుణదవశిఖయందుఁ గ్రి । వ్యంపుభ్రాంతి
జిహ్వాచాపలమునుబొందు । సింహమట్లు.

గీ. త్వాన్మజహరణోపగత కలం । కమునునైజ
వంశమునఁ గిన్నరాదుల । వలనవినుట
గన్నులనుమూసికొన్నట్టి । కరయుగమునఁ
జెవులనెటుమూసికొనును జే । జేలపెద్ద.

సీ. కాంచుమీాక్షణమునఁ । గంధిఖేయంబయి
రక్షింపఁబడుచున్న । లంకయేడ!
వాగతీతంబగు । వనచరాగతమేడ!
దుర్విపాకంబయి । తోఁచుఁగాక
దానవాన్వయము వి । ధ్వంసనంబొనరింప
మాయయొక్కటియిట్లు । మైథిలియన
ధరణిజయనఁగ సీ । తయనజానకి నాఁగ
నవతరించినదంచు । నాత్మనెంతుఁ

గీ. బలువిధమ్ములమాటలు । పలుకనేల!
నరునినిం గానిలేక వా । నరునిఁగాని
లెక్కగొనవైతివేని వా । లియనుకార్త
వీర్యుఁడు పరిచితులెకదా! । వినఁగనీకు.

గీ. నందిశాపమునైన మా । ననమునందుఁ
దలఁపకుండెదవేని యా । ధాతవరము
సైతమెన్నంగ మనుజవర్జ । నముసుమ్ము
దైవయోగంబునెవ్వఁడు । దాటఁగలఁడు.

వ. అని సీతులలో హితమునుజెప్పుచున్న నిజానుజుని నను చితవాక్యముల నవమానించి వీఁడు శతురిపక్షుఁడగు జ్ఞాతి కావున దండ్యుఁడనిశంసించుచున్న నృశంసుని దురాచార దుర్భాషణంబుల రోషభీషణుఁడగు విభీషణుఁడు విడిచి విహాయసంబున నెగసి తనను వెంబడించుచున్న నల్వురుమంత్రులతో సమముగా వారిధిని దాటి దూరమునుండి సవిత్కరమున సుగ్రీవులగు సుగ్రీవాదులతో నంతరిక్షముననుండి యిట్లనెను.

గీ. కఠినుఁడైన పౌలస్త్య న । గ్రజునిబంధు
జనులసంత్యజించిన విభీ । షణుఁడనేను

రిపువిరాముని రాముఁజే । రితినినేఁడు
శరణమాపన్నదైన్య సం । హారమునాకు.

వ. తర్వాత నతికరుణముగ వేఁడుచు సమీరపుత్త్రుఁడుకూడ నన్నెఱుంగునని విన్నవించుచున్న రావణానుజునిఁజూచి యాగమనమునకుఁ గారణమేమని శంకాపరవశుఁడై నివేదించుచున్న హరీశునితో నతిదయమానమానసుఁడగు దాశరథి మందహాసముచేయుచు మధురభాషల నిట్లనెను.

గీ. అభయముకువచ్చి నాచేత । నందడేని
లఘువులేకారె చెలికాఁడ । రఘువులెల్ల
రనుజుఁడేకాని శాత్రివు । తనుజుఁడేని
అవనిఁ గరుణార్హుఁడగు శర । ణాగతుండు.

వ. వెంటనే రాముహృదయ విదుండగు హనుమంతునివలన సరయమున నానీతుఁడై వినీతుఁడగు నాశరపతి దాశరథికి నమస్కరించెను.

గీ. వినతుఁడగువానితో రాముఁ । డనియెఁబ్రీతి
నిచ్చినాడ దనుజరాజ్య । మిపుడునీకు
సచివులనుగూడి యన్నరా । జ్యమ్ము నేలు
వనచరేశ్వరుఁడే నిద । ర్శనమునీకు.

గీ. విధివశంబున రాజగుఁ । బేదవాఁడు
అట్టులెవిభీషణునియందు । నయ్యెఫలము
ఛత్రిశేఖకలట్టి నా । చరణమంటి
పడసె నేకాతపత్రాధి । పత్యమితఁడు.

వ. ఈవిభీషణుఁడుముందుగ భరతాగ్రజాపాంగ సుధాతరంగాభిషిక్తుఁడయ్యును సకలవిస్రంభ భాజనత్వంబుననపరసుగ్రీవునివలెఁ బునరుక్తరాజ్యాభిషేకుఁడై దశగ్రీవబలమ ఖిలమును గంధర్వోర

గాదులవల్ల చచ్చునదికాదని తెలిపి వెంటనే లంకాపురసమాక్రమణా ర్థము సేనాసముత్తరణహేతువగు సేతువునునిర్మించుటకు వారాంనిధి నారాధించుమని శ్రీరామునకు విన్నవించెను.

గీ. వనధి వేఁడి విభీషణుఁ । డనినయట్లు
లబ్ధి హృదయాన శయంచు । నాతఁడిపుడు
వేఁడియందు పాలుతాశను । విధముగాను
పవ్వళించెరాముండు ద । ర్భశయనమున.

వ. అక్కడ కుశాస్తరణమధ్యమున నియంత్రితువివలె నియ మవశంబున నిశాత్రియమధ్యాసీనుఁడై ధ్యానించిన రామచంద్రిదే వునియందు యాదసాంపతి ప్రసాదము కలుగలేదు.

గీ. కోపమునఁబూనియంత ర । ఘుప్రముఖుఁడు
నేత్రకోణములఁ బఱపి । నీరధిపయి
ధనువునుగ్రహింపఁగోరెఁ బై । తామహాస్త్ర
థమ నివాపాంజలినిని పూ । ర్ణముగఁజేయ.

వ. పరులకు దురాపంబగు చాపమునుబూని యాగ్నేయా స్త్రమును సంధించెను.

గీ. పావకాస్త్రమ్మునెందాక । వనధిపైని
విడువఁబూనెదో యందాక । విమణివంశ్యు
నయనవారిమిషాన మం । దాకినికట!
వారుణమునాశ్రియించి తా । వనరుఁగాదె.

సీ. రాముఁడుపావకా । స్త్రమ్ముకోపమ్మున
వదలెడునేలాఘు । వమ్ముతోడ
వననిధియంతరం । బునఁజొచ్చి శ్వసితన
క్రానీకసంకులం । బందఁజేయు

పాతాళభువిదాక । వ్యాపించుతిములకుఁ
గుంభికుంభీన స । కులమునకును
మైనాకముఖ్య గి । ర్యానీకమునకును
తరలముగల్గునట్ల । దలఁపుతోడ

గీ. నాక్షణంబున కాలాగ్ని । నైనఁగాని
గరలదాహనోష్మాణమున్ । గానిబాడ
బాగ్నిగాఢాచలేపంబు । నైనఁగాని
సైచుచున్నట్టి జలనిధి । జామదగ్ని.

వ. తీక్ష్ణపరశువుయొక్క యంతరంగాంగారమును పరిశోషిం
పఁజేయు శరవరమును నిమిషమైనను సహింపలేకపోయెను.

గీ. తత్క్షణము జలధిశరవ్య । థానిదాను
రాముని శరణమునుగోరె । భూమియందుఁ
బిడుగులనుగురిపించెడు । విషధరములఁ
బ్రార్థనముసేయకున్నదే । ప్రాణికోటి.

వ. వచ్చి జలరాశి విచిత్రరత్ననిచయము నుపాయనముపెట్టి
వినీతవేషుఁడై యుపజాతనుతులచేతను నతులచేతను రఘునందను నభి
నందించెను. అంతట సంహితామోఘ వైధాత్రాస్త్రంబు నెందేని
వనచరధామంబున మరుసీమయందు విడువవలసినది. నావలన సలి
లావష్టంభము మ్రుపింపఁబడినది. ఇపుడు సేతువును నలుఁడు విర
చించుఁగాత మని చెప్పి మెల్లమెల్లఁగ నంతర్ధానమయ్యెను.

గీ. కపులు శ్రీరామునాజ్ఞ త । త్క్షణముమూల
మధ్యశిఖరముల్ పాతాళ । మర్త్యనాక
ములకు వ్యాపించి యష్టది । క్కులనుగల్గు
పర్వతంబులుగైకొని । వచ్చెనపుడు.

గీ. నలుఁడునిలిపినకొండలు । జలధిపంక
యుక్తమైయున్న వెంటనే । యుపరిభాగ
మునకు నేతెంచి ఝురపరో । పూరములను
పూర్ణమొనరించెఁ గపులకు । మోదమలర.

ఉ. దూరమునుండి తేరఁబడి । తోయధి వేయురయంబుచే దళ
న్నీరచరాళి జీవనము । నిల్పుమహౌషధ గంధభూధ్రముల్
నీరధిచెంత రాజిలుచు । నిల్చినయట్టి ఫణీంద్రపూత్కృతిన్
భీరువుచే గుహాగుహల । వెల్వడుసింగములట్లు తోఁచెడిన్.

గీ. పర్వతాల్దెచ్చి యవలీల । వైచుటయును
నలునిచిత్రఘటనము క । నులఁగనుఁగొని
సీతకభయంబుదెల్పెడి । భూతలాంబ
బాహువనఁగపుల్ గట్టెను । వంతెనపుడు.

వ. అనంతర మంతర్ముఖులవలె వలీముఖులు ప్రబోధంబువలె సేతుపథంబున సంసారమువలె దుస్తరంబగు తరంగిణీపతినిదాటి వెంటనే ప్రకాశించుచున్న గిరీశుఁడగు సువేలమునుగాంచి పరమానందమునందెను.

గీ. వాహినీని వేశమ్మున । వలయితతట
దేశసాంద్రాంతరాల ప్ర । దేశకపిక
లకల దారణగుహమంది । రములసింహ
భీతి వేల సువేలందు । విడిసె రాము.

వ. వెంటనే దశముఖుఁడు శుకముఖునివలన జలనిధినిదాటి సువేలారామమును బ్రవేశించియున్న రామునివార్తనువిని సమ్యక్పరిజ్ఞానార్థము రఘునాథుని బలమునుగాంచి పంపఁబడిన విదితవిభీషణ కుపితకపిలోకనియన్త్రిణ నితాంతఖిన్నులై విపన్నాధార దాశరథి విమోచితప్రాణులగు శుకసారణులను గూఢపురుషులవాక్యమునఁ

భ్రోన్నతంబగు ప్రాసాదంబునుజేరి ప్రత్యేకముగవచ్చి తెలుపుచున్న పరివర్ధమానులను, సమరసన్నాహమతులను, ప్లవగసేనాధిపతుల నతి ధీరత్వంబున సావధానముగఁజూచి ప్రతిపక్షబలమును బ్రశంసించుచు న్న యిరువురను పేక్షించి శార్దూలప్రభృత ప్రణిధులతో నవగతాశే ష వృత్తాంతతాంతుఁడై కొంచెముసేపాలోచించి నికటముననున్న వినయపరిహ్వని, విద్యుజ్జిహ్వని, రహస్యముగఁబిలిచి సౌధమునుం డిదిగెను. వెంటనే క్షణదాచరుఁడు నిశాచరపతి యాదేశంబున దా శరథిశిరమును సశరధనువును నిర్మించి మాయానుభావమున నాహ వాసీతమైనదని తెల్పి యుంచిముందర వాసంతివలె నిదాఘాతిశయ సంతాపినియు వైద్యుతానలశ్చిరకాల విరహవిహ్వలీకృతయగు మైథి లి నాకులపరచెను. అంతట పతివ్రతయగు నాముగ్ధ పరిబుద్ధమై యామాయికము యాథార్థ్యమనుకొని విలపించెను.

గీ. రాక్షసాంతఃపురినిగల । రక్కసీల
రక్షబాధయు దనుజత । ర్జనముసర్వ
మేదికనుఁగొను నాసస । హించెనద్ది
పోవఁబ్రాణముతోనుండె । భూమిసీత.

వ. ఈవిధంబున జీవితమందుసైత మాసలేని యామెను సమీపించి సఖి! వైదేహి! నావాక్యమునకుఁ బ్రత్యుత్తరమిమ్ము. నామాటకు విధేయురాలవుకమ్ము. ఈయవస్థయేటికి! ఈమాయ దశాననకృతము సుమీ. మనమున వైధుర్యమునందవలదు. అఖిల జగతీధుర్య భుజబలాభిరాముఁడగు రామునియం దనార్యమగు నీవి చారమేల? అనిభాషించుచున్న విభీషణపత్నియగు సరమవలన నవీ నాసార నిష్యందినియగు కాదంబినివలె ఘర్మోద్వేగినియగు కేకిని వలె నాశ్వాసింపఁబడెను.

ఆ. వె. సీతనుఁవిడుమంచు । నీతినిదెలిపెడు
మంత్రిమాల్యవంతు । మాటవినక
రణవిభీషణుండు । రాక్షసేంద్రుఁడమర
మాల్యవంతునట్లు । మదిఁదలంచె.

వ. అంతరాముండు కామోచితవేషియగు విభీషణామాత్యునివలన విదితరక్షోనగర దక్షోదంతుఁడై హృదంతోపజాత సమరసంరంభధిషణుఁడై యంబుధి మేఖలాలంకారమణియగు లంకయొక్క ప్రాగ్ద్వారస్థుఁడగు ప్రహస్తునికొఱకు నిరస్తశత్రు ప్రాణానిలుఁడగు నీలుని దక్షిణద్వారరక్షకులగు మహోదర మహాపార్శ్వులకు విశ్వత్రయ విజయధౌరేయుఁడగు తారేయుని ప్రత్యగ్ద్వారపాలుఁడగు పాకశాసన జితునికొఱకు పరాక్రమ తనూమంతుఁడగు హనుమంతుని నంతర్విహితరక్షకుఁడగు విరూపాక్షునికొఱకు విభీషణ సుగ్రీవ జాంబవంతులను నియమించి ధనువునారోపించి లక్ష్మణునితోడ సమీకాభిముఖుఁడగు దశముఖునివలన గుప్తమైన యుత్తరగోపురంబును త్తరంగబలములతో నిరోధించెను.

గీ. కపులచే నాకులమగు లం । కనుగనుఁగొని
రావణునియనుచరులు ద్వా । రములుమూయ
నంతకునిధానియందు భృ । త్యాళివలనఁ
దీవ్రముగ ద్వారనిచయంబు । తెరవఁబడెను.

వ. తత్క్షణము లక్ష్మణాగ్రజుండు సుగ్రీవాది సమస్తవానరులతోఁగూడ సువేలాచలకూటము నధిరోహించి త్రికూటావనీధర చూడామణిని సింహలద్వీప కమలకర్ణికను విశ్వకర్మనిర్మాణ కౌశలమున నిర్మింపఁబడిన నిశాచరసింహ నివేశదరిని ననవరత బందీకృతామరసుందరీబాష్ప నదీమాతృకోప వనసీమాంతరమును నిరంతరసేవాసమాగత దిక్పాలకుల మాతంగమదాంబుపంకిల బాహ్యాంగ

ణోత్సంగమునునగు లంకనుజూచినవాఁడై యందొకచోట సమున్నతసౌధమున నధివసించుచున్న సంతమసమువలె సందేహబద్ధాంతికచరోదస్తవిమల ముక్తాతపత్రమిషమునఁ దారకలతో విభావరీపతివలె సేవ్యమానుసి వైమానిక వధూవిధూయమాన ధవళచామరద్వంద్వశోభితు నభితశ్చలిత మందాకినీపరీవాహమువలె నంజనాచలమువలె నఖిలజగద్విజయ వర్ణావలి నతినిర్ణాయకముల ననేకవిధసమీకాభిఘాతమగ్న భగ్న రావణవిషాణ కులిశాగ్రింబుల నత్కీర్ణవిశాలవక్షస్థల ఫలకమానీలత్వమ్మున లసచ్ఛాయవాని నాచ్ఛాదితాభినవ లోహితవత్సా టలపటమును సంధ్యారాగబంధుర కంధరమువలె దశకంధరునిఁజూచెను.

సీ. కుపితుఁడై సుగ్రీవుఁ । డుపలాసినాథుని
కోటీరమును నేలఁ । గూల్చివైచి
వైభీషణమ్మాశా । శ్వతముగఁగావించి
యవమానితుండగు । నతనితోడఁ
బోరి రాక్షసమాయ । బుద్ధిలోనూహించి
కోమలగుణరాము । రాముఁజేరె
నంతటనతని సా । హసకృత్యమునువిని
మంత్రులచేత రా । మ విభువలనఁ

గీ. బ్రేరితుండయి వాలికు । మారకుండు
సాలముల్లంఘున మొనర్చి । లీలతోడ
లంకపురమునుజొచ్చి ని । శ్శంకతోడఁ
బాపియగు రాక్షసపతితోఁ । బలికెనిట్లు.

గీ. వాలమునఁజుట్టి నినుఁజంక । బట్టుకొనిన
యట్టి ఘనబలివాలికే । నాత్మజుండ

దూషణఖర త్రిశీర్షాది । దోషచరుల
శంతకుఁడు రాముదూతనే । నసురనాథ!.

గీ. రామచంద్రుతృతీయ నే । త్రముకళత్ర
ము నపహారణీయమనుకొంటి । దనుజనాథ!
దేవనిమ్నగ మత్తిలు । తేటిశంభు
నలికనేత్రముగని యబ్జ । మనుకొనినటు.

వ. మఱియు.

సీ. దనుజేంద్ర కార్తవీ । ర్యునిచేతఁ గల్గిన
పరిభవమువలన । బ్రహ్మవదన
మొక్కటివాఁడ వే । రొక్కటినీదు దు
ర్వినయకారణమున । స్విన్నమయ్యె
వాలితోఁబోరాడ । వచ్చివైకృతమంద
మూఁడవదియుఁగూడ । వాడుసూపె
నిటువంటినీదు దు । ష్కృతము లతనియొక
వదనంబుమాత్రము । వాడలేదు

గీ. కానయాయొకదానినే । కమలనీక
రామునకునీవు సీతన । ర్పణముసేయు
ము మఱిత్యజింబక మిత్రుని । పుష్పకహర
ణంబుకైలాస విక్షేప । ణంబునింక.

సీ. హరిదధిపాలుర । యాక్రమణంబును
చాటుచుండెద వాయ । శంబదెంత!
సన్యాసివేషివై । చనుదెంచి విజనకా
ననముననున్న జా । నకినిఁబట్టి
వేగంబుగాఁదెచ్చి । వీరవ్రతోచిత
కార్యంబుచేసితి । కాదెయిపుడు

పలుమాటలేటికి । భవుయజనార్థమై
సవశీర్షములును ఛి । న్నంబుకాఁగ

గీ. మిగిలినట్టి పదియవది । మిహిరకులుఁడు
బలిగరణ శక్తికిప్పు డ । ర్పణముసేయ
సంతసముపడుచున్నాడు । స్వాంతమందు
ననుచునంగదుఁడాడు న । నంతరంబ.

అరుంతుద భాషణరోషణుఁడై రావణుఁడు "వీనిని పట్టుకొనుఁడు పట్టుకొనుఁడు" అని నలువురనంప వారినీ జతురుఁడగు తారేయుఁడు విహంగాధిపుఁడు భుజంగములనువలె గ్రహించి దివంబునకెగసి పడత్రోసి పాదంబున శాత్రవుని ప్రాసాదశృంగ శిరోభంగమట్లు విదారించి తనప్రతిభటు నొకనినిఁజేరి రావణునికట ప్రదేశమునుండి పంక్తిరథభవుని నివేశమును బ్రవేశించెను.

గీ. రావణుని దుర్వినయమును । రఘుపతివిని
కుపితుఁడై భ్రూయుగంబును । కుటిలపరచెఁ
బ్రలయమున నబ్ధినుగపడా । ర్వశిఖవోలె
నాక్రమించెను లంకను । హరినిచయము.

గీ. మకపరిప్లవప్లవగ సం । రావణాక్ష
ణక్షుభిత దనుజకరకో । ణ ప్రహతము
నైనదుందుభి నికరంపు । ధ్వానములను
స్తనితముల పోల్కినిండె రో । దంతరంబు.

వ. అంతటనువ్యాపించి భూర్భువస్స్వర్లోకములను విదారించునట్లు మ్రోఁగుచున్న దుందుభినిర్ఘోషమ్మున రోషమున గిరికందరములఁ బ్రబుద్ధప్రేర్యమాణ కేసరిణములవలె మందిరంబులనుండివెడలి "ఎక్కడికివెళ్లుచుంటి" వను మొదలుగాఁగల యపశకునము లపత్యములవలెఁ బ్రతికూలవాతాది దుశ్శకునములను లెక్కసేయక విమానాధిగత

విబుధసీమంతినుల సంభోగముగలుగునను వాంఛతో రణసమయం బున విషణ్ణమున వదనములువాడియున్న నిజకాంతలను సైతము గ ణింపక నిరంతరజ్వలిత కోపానల నయనకోణారుణాలాతశత నిపాత విత్రాసచలిత నిజవారణ నివారణావేశ పరవశమ్మున దిశాముఖము ఖర శివారవామేడిత క్ష్వేలితాకుల కులమహీధ్రములను గృధ్రాళి యత పక్షవిక్షేపాకుల పతాకానీక సముత్తుంగ శతాంగ సంఘాతప రిగతానితాంత నిశితకృతాంత దంష్ట్రాపటల ఖరతరనఖరపట్టిస,ప్రా స, పరశు, గద,ముసల, పరిఘు,ద్రుఘణ,ధారిణులై దారుణాజగర సం తాన సంవీతవింధ్యకూటమట్లు వ్యాఘ్రాతిక రాలకాలాయస కంకటక ల్పాంబుదమ్ముల వికల్పమువలెఁ బ్రలయకాల రాత్రిమూర్తివలె మ హాకలికాలంపు పరిణామవిశేషమువలెఁ గాలునికిసైతము భయంకరు లై సంగరాంగణమవతరించి వీరవాదముల నుచ్చరించుచు రాక్షస యోధులు శరాసనములను గ్రహించి యాసారమేఘములకువలె దూరాపాతంబులగు శిలీముఖమ్ముల నఖలవలీముఖబలమును రక్షో భటులు కలకపరచిరంత.

గీ. ధుతనఖాయుధ స్తరుపరి । తుత్రిటితతోమ
రమ్ములు శిలానిహతముద్గ । రములుశిఖరి
భిన్నమత్తద్విపములు క । పికులదనుజ
భయకరమ్మగు యుద్ధమ్ము । బయలునుండి
చూచిరి స్వపక్షవిజయైష । సురలసురులు.

వ. క్రమముగఁ గుపిత కపివీరదూరీకృత రాక్షసవీర భుజప్ర తాపానలమువలె భానుమత్యస్తమించెను. మథితాయుధిక గళనాల ప్రణాళీపరీవాహలోహిత నదీపూరమ్మువలె సర్వత్రాచ్ఛాదిత హరి దాభోగమగు సంధ్యారాగము వ్యాప్తింప విక్రాంతహరి నఖా క్రాంత దంతావల విపులకుంభస్థలముక్త మౌక్తికలాపమువలెఁ

దారాగణము నభోతలమ్మున విజృంభింపఁగా రణరభసచలిత రథతురగ పదాతిగజ పదాహత విశ్వంభరాంతరాలజనిత ధూళివలెఁ దమస్సుభువనము నాక్రమింపఁ దామసీచరంబులగు యామినీవిరహ విహగంబులు శోకంబుననుండ దాశరథిబలమువలెఁ బద్మదాకరంబగు కుముదాకరంబున రాక్షసభట హస్తములందువలెఁ దామర కోశములుండ.

క. శరధారలు గురియఁగ నా
శరులకు నాశ్వాసమయ్యె । స్వాంతమ్ములలోఁ
హరిచమువు మేఘనాథుఁడు
హరియించెను మేఘనాద । మచలనువలెఁ.

గీ. అంగదుఁడు వేగముగల ర । థాశ్వములను
రావణివలనఁ గోల్పోయి । రణమునందు
గొండలఁ బురందరుఁడు శత । కోటిరీతి
రథము క్షణము దనుజమనో । రథముఁద్రుంచె.

వ. అంత.

గీ. దాఁగిమాయనప్పుడు వియ । త్తలమునందు
నసుజునింగూడియున్న రా । మునిఁగనుఁగొని
జిహ్మగాకృతినున్న య । జిహ్మగముల
రణమునఁ గురిపించెను । రావణికుద్ధ.

గీ. జన్మబంధవిచ్ఛేదక । క్షముఁడునగుచు
లక్ష్మణానుగతుండగు । రామచంద్రు
రాహుభయకరమగు నీశ । రనిచయమ్ము
దారుణతమమగునది బం । ధనమొనర్చె.

వ. అంత.

ఉ. రావణిలంకకేఁగఁగనె । రావణునాజ్ఞ విమానవాసినీ
భూవరపుత్రిసీత రఘు । పుంగవులన్ గని యేడ్చె నాగపా
శావళిభిన్నమయ్యెను ఖ । గాధిపుతెక్కలగాలి రాఘవుల్
వేవెలుఁగొంద్రి సూ! తమము । వీడినచంద్ర దివాకరుల్ వలెన్.

సీ. అంతటనిరుసేన । లనికిఁబొల్పడహాను
మన్న ధూమ్రాక్షకం । పనులనఁభుజ
బలమున రెండుగా । భంగించె వజ్రదం
ష్ట్రునచలమునఁ దార । సూనుఁడును ప్ర
హస్తునినీలాఖ్యుఁ । డదయతంతనప్పుడె
దశకంధరునకు సం । త్రాసమైన
నంజుడుతింప్లు వి । న్నపమొనరించిరి
వెంటనేనిజయోధ । వీరులవధ

గీ. వల్ల జనియించినట్టి కో । పంబుచేత
సంగరోత్సుకుఁడై దను । జకులవిభుఁడు
సకల జగదండభరిత భ । యకరమగు జ
యానకరవబధిరిత స । మస్తశేష.

వ. లోచనుఁడగుచు రోచిష్ణుజిష్ణు కోదండధరమగు నీలమే ఘమువలె సుమేరుశృంగ సముత్తుంగ రథమలంకరించి సర్వతశ్చలిత సకలచతురంగ సంఘాతముచేత లంకవలె ననుగమ్యమానుఁడై క్రమముగ సతిక్రమించి పురతోరణము ముందర రణప్రచలితాఖిల కపి కులము నాలోకించెను.

గీ. ఆహవముఖమునన్ దశ । హరిదధీశు
లనుగెలిచిన దశగళుని । గనినరాము
తలచలింపకయుండె స్తో । త్రములచేతఁ
గాంచిలక్ష్యమ్ముకుడిచేయి । కదలసాగె.

వ. అంత.

గీ. తర్జన మొనర్చు మదగజ । గర్జితముల
దశదిగంతరములఁగప్ప । దశవదనుఁడు
సమరమునయందు సవిలాస । చంక్రమణతఁ
గంధినాదికిరి వలెనె । కపికులమును.

వ. వ్యాకులపరచెను.తర్వాత వానరసేనాకులీ కరణంబున జ
నించిన క్రోధంబున గిరులనువర్షించుచున్న కపిసేనాధిపతి నతినిష్ఠుర
మ్మగు ముష్టిఘాతమ్ములను గాఢముగఁ బ్రహరించుచున్న హనూమం
తుని నమందతర లాఘవాక్రాంత ధ్వజకిరీటాంచలుని వానరసేనాప
తిని నీలుని వానరబలము నఖిల జగజ్జన్మహద్బలమ్మునఁ దూలరాశిని
వాతూలమువలె నపసారించి యవిరత శరాసారవర్షిణుఁడగు నభ్యమి
త్రీణుని సౌమిత్రినిఁగూడ మహచ్ఛక్తిచేఁగ్రవ్యాదాధిపతి గాఢముగ
నురమ్మున తన్నెను.

గీ. అశుగ్రిఘురముల శ్రీరాముఁ । డనుజునింబు
లస్త్యనందనునిశరము । లవడిఁగప్పి
రణమునందుఁ గరుణావీర । రసములొక్క-
సారిబలమును శోకహ । ర్షములముంచె.

గీ. మూర్ఛనుబడసియున్న త । మ్ముఁడుసుమిత్రి
తనుజుఁడు రణముసేయు నం । దాక లేచి
రాముఁడు విడిచె రావణు । ప్రాణముల శ
రముల విడువఁడు వానిఁది । రస్కరించి.

గీ. ప్రథమయుద్ధమ్మునందుఁ బ । రాజయంబు
నందివేపమానుఁడయి ద । శాననుండు
పగఁటితిల్లిక మాదిరి । మొగములుండఁ
జేరెనిజపురిలంకకు । శీఘ్రగతిని.

గీ. అంతటఁ గానిద్రలేపెశ । యాలుఁ గుంభ
కర్ణుని దనుజవీరుఁ డ । కాలమతఁడుఁ
బ్రిభ్వనుజ్ఞచేమరల లే । పఁబనిలేక
యరిగెనంవేశగృహము ర । ణాంగణంబు.

వ. వచ్చినట్టి యంజనాచలనికాశుని శూలధరునివలె నాకాశతలభ్రమిత త్రిశూలిని జగత్సమోద్యుక్త నక్తంచరుని నవలోకించి సహజభుజతేజము శమించి నలుదిక్కులకుఁ బవమానచలిత జలదపారిప్లవమట్లు పరుగిడుచున్న ప్లవంగబలమున కంగదుఁడు ధైర్యముగ నిట్లనెను.

గీ. కపులు? కైకసేయులలో నొ । కానొకటగు
భీతిఁ గొలుపఁగఁ జేసెడి । వేషమిద్ది
ప్రాకృతము నభూతమ్ము పూ । ర్వమ్ము మీరు
భయవికారము నెంతయుఁ । బడయవలదు.

వ. అనినతోడనే కపులు నునయసంగతమగు నంగదవచనము నువిని సత్వరమ్ముగ సమరోత్సుకత దిగ్నాగములవలెఁ బ్రిత్యాగతులై భ్రమత్తై రావణమువలెనున్న రావణానుజునిపై యుగాంతానిలంబులు వింధ్యాచలమునువలె నంతటను తేరఁబడిన గిరులు తరులుగురిపించిరి.

చ. రణమునఁ బుష్పితోర్వీరుహ । రాజిని రాక్షసు వక్షమందు వై
చినఁ బటవాసపాంసవము । చెన్నున స్వేదములోలయించెఁ జూ
రణమయి త్రోయఁగాఁ బడుధ । రాధ్రములాతని బాహుఘట్టనన్
వెనుకకువచ్చికొట్టెడిని । భేదము ఖేదము పుట్టునట్లుగన్.

చ. జ్వలదనలంపుశూలమును । బైపయిఁ ద్రిప్పుచు వేగధారుణీ
స్థలివణఁకించుచున్ సమర । జాతమదోద్భవ లీలచేత దు

ర్విలసితుఁడాతఁ డాబుషభ ॥ వీరుని నాశరభాఖ్యునీలునిన్
గెలిచెగవాక్షుఁబట్టుకునె ॥ నెమ్మినిబట్టెను గంధమాదనున్.

వ. అనంతరము సహజచాప లాధిగతలాఘవుండును: రాఘవశరణాశ్ర్నవానుఁడును వానరానీకము నాశ్వాసించువాఁడును విశ్వాసాధికవిపుల భుజవీర్యుఁడును నగు సుగ్రీవుఁడు శత్రునిపైనంతటఁ బర్వతములనువర్షించి విచిత్రయుద్ధము నతిచిరముగావించి కుంభకర్ణునివల్ల ఘాత్రిధరావళులు విడువఁబడుచు వజ్రవిదారితకూల భూధరంబువలె ధరాతలంబుపై నచేతనుఁడై పడెను.

గీ. బాహుపంజరమునవాని ॥ బట్టుకవడిఁ
బురమునకుఁ గుంభకర్ణుండు ॥ పోవుచుండ
వాలిచేఁగోపమునఁ జేయ ॥ బడెఁ బబుమును.
అయశము పరిమృష్టమని హృష్టు ॥ లైరసురులు.

వ. ఇక్కడ విచిత్రకుసుమ పరిమళశిశిర రథ్యోపచారంబుల నచేతనోగ్రీవుండగు సుగ్రీవుఁడు నఖముఖాకలిత శూర్పణఖ ముఖానుకారుఁడై చమత్కారంబున దారుణాకారుఁడై ప్రాకారమునుదుమికి యక్షిగతుఁడగు సీతనివైలక్ష్యమ్మునఁ జూచుచుఁ బ్రీతినివృత్తుఁడై వృత్తోరు విషమతారకేక్షణుఁడై క్షణదాచరుండు ప్రతిక్షణము నతిమదమునఁ బ్రతిపక్షబలమువలె స్వబలమును భక్షింపఁజూచుచుండ సౌమిత్రిని నదిశిఖరమునుగూడ విడిచి శీఘ్రముగ నతఁడు రాముని జేరెను.

సీ. అర్ధచంద్రముఖమ్ము ॥ నాశూలమునుద్రుంచి
మారీచమర్మ వి ॥ మర్దనంబు
వాలివినాశక ॥ బాణమ్ముల విడిచె
శ్రీరామవిభుఁడతి ॥ శీఘ్రముగను

ఖరదూషణాదుల । ఖండించినశరము
లాతనిపై వృథా । యగుటఁగాంచి
పరవధూవైధవ్య । కరమైనవాయవ్య
మును నైంద్రమునువిడి । చెనువిభుండు

గీ. రామబాణవిదారణ । రాక్షసవిభు
నంగములయందునున్న యు । త్తుంగభుజము
పడియెనొక్కటి చిత్రమై । ప్రథమమందు
శత్రుసేనాబ్ధి మందరా । చలమువోలె.

గీ. వార్ధిలోఁబడ్డ రెండవ । బాహుకానఁ
బడెను రెండవసేతువు । పగిదిగాను
భిన్నమైన శీర్షంబుడు । వీధిలోఁదిరి
కూటపర్వతఁపుఁ దురీయ । కూటమయ్యె.

వ. అనంతరము కుంభకర్ణుని హననంబునఁ బ్రిమోదభరిత హరిబలకోలాహ లాకర్ణనమున కుంభకర్ణునివధ నెఱింగి పరిమ్లాన ముఖుఁడైన దశముఖునిచే సహోదరమహోదర మహాపార్శ్వనామక సేనానాయకుల సహాయమున నిరాతంకదేవాంత కాతికాయ త్రిశిరసాది కుమారులు సమాదిష్టులై పితృనిదేశమును గైకొని పితృపతినివేశమట్లు సమిాకభూమిని బ్రవేశించిరి.

గీ. ఉభయసేనలకు మరల । యుద్ధమయ్యె
వృద్ధియయ్యె డమర్షాతి । రేకమునటఁ
గలహభోజన మునిమున్ను । కాంచనట్టి
బుధమృగీదృశలాశయ । పూర్తికరము.

గీ. అంగదుఁడు నరాంతకు వాన । రాంతకుని మ
థనమొనర్చె శైలమున యు । ద్ధమ్మునందు

హనుమచే బిల్కుమారె సు । రాంతకుఁడు పు
రాంతకునిచేతఁ బూర్వము । నంతకువలె.

వ. అనంతరము సమరశీలుఁడగు నీలునివలన మహోదరుఁడు నిహతుఁడుకాఁగా మారుతి త్రిశిరునిశిరమును మథించుడు మహాపార్శ్వాది వాహినీపతులు ఋషభునివలన వినాశనముకాఁగా నిర్భరవిషాదరోష పరవశ నిశాచరాకారమువలెఁ దమోనికాయుఁడగు నతికాయుఁడువచ్చి సుత్రామునిచే వృత్రాసురునివలె సుమిత్రాసుతునితో విచిత్రమైన యుద్ధమ్మును బ్రారంభించెను.

ఉ. ఆతఁడుపోరియంతఁ గమ । లాసనుఁడిచ్చిన సద్వరంబుచే
నాతఁడవధ్యుఁడంచ నిలుఁ । డాడనెఱింగి పితామహాస్త్రమున్
బ్రీతిని వేయఁగాఁ దెగిన । రాక్షసమూర్ధ్ని జగత్తులన్నిటిన్
భీతిలఁజేసె రాహువని । విస్తృతమై కనుపింపనంతటన్.

గీ. విధురుఁడయియున్న తానిజ । పితరుననున
యించి యుద్ధభారమ్ము వ । హించి రావ
ణిరథిసధను శరధుఁడు దా । శరథులకభి
ముఖముగావచ్చెఁ జలితచ । ముండునగుచు.

వ. శత్రుజయార్థమైన సమరమునకువచ్చి నిజరథాభి రక్షణార్థము రాక్షసవీరులనచ్చట నియోగించి హవిస్సుచేఁ బ్రదక్షిణశిఖుండగు నగ్నిహోత్రునిసంతృప్తుఁగావించి మంత్రాధిగత వివిధ శస్త్రంబులను ధరించి గగనతలంబునఁ దిరోధానుఁడై నిశితముఖంబులగు శిలీముఖంబుల నశేషచమూమర్మమును భేదించి నిస్త్రింశకర్మంబునఁ గిరివ్యాధుఁడు వ్యాధునివలెఁ గపులనువిధురముగావించెను

గీ. పద్మసరసును గ్రీష్మంబు । పగిదికాను
రామలక్ష్మణులనుబట్టి । బ్రాంతివిధుర

సత్వమయమును సవికలా । శయముచేసి
చేరెనిజధామమున కింద్ర । జిత్తుపేర్మి.

సీ. అర్కభవుని తేజ । మారిపోవుటయును
కుపితమ్ముకా రామ । చంద్రుశోభ
విశిఖవృష్టిఘనుస్సై । విడిచినిర్గతమాట
నపరికాశనలుని । యస్ఫురత్క
ముదునస్తనీలోత్ప । లుఁదగఁగనుంగొని
సేనయంతయును మూ । ర్ఛిల్లెనపుడు
జాంబవంతుని నిదే । శంబునమారుతి
తేరఁగనె సదోష । ధీధరంబు

గీ. రాము సేనకుమరల ధై । ర్యంబుగలిగె
విబుధులకు మదిమోదంబు । వృద్ధియయ్యె
సహజతేజోభరితుఁడైన । జ్వలనుపగిది
వానరబలంబుచే దహ్య । మానదరిగ.

వ. లంకనుద్యజించి పంచాననమువలెఁ బంక్త్యానన నిదేశమ్మునఁ జలితాఖిల భువనప్రకంపనుఁడై ప్లవంగసంఘమును గొట్టుచున్నట్టి యకంపనుని నంగద భుజపరితాపానల శలభమ్ములగు నిరుపురనువిని విదారితమహారథులగు ద్వివిధమైందవులనువీక్షించి శోణితాక్ష విరూపాక్షుల నమస్త్రైర్యంబులఁబురుమనరంభులగుకుంభనికుంభమహావీరులను బాహువులను సాటోపంబున సముత్తంభించి సుబాహుమారీచులవలె రాఘవభుజములచే సుగ్రీవహనుమంతులచే నద్భుతమైన యుద్ధముచేయబడెను.

గీ. అర్కజునిచేత హతుఁడయి । నట్టికుంభుఁ
గాంచివిరహంబునపుడు స । హించలేక

ఆంజనేయుచే హతుఁడగు । నలనికుంభుఁ
డమరికుచకుంభములఁ బొందె । నభిధయుంట.

వ. కుంభ నికుంభవధానంతరము కుపితుఁడైన రావణునిచే నకారణముగఁ బిలువబడిన సమరక్రియా నిర్వాహాఖిల వాహినీయుక్తాహవాటోప ముఖరుఁడగు ఖరాత్మజుని మకరాక్షుని నైఋత్యాకళరము విపక్షునిసైతము సపక్షునివలె ఖరసమక్షమునకుఁ బంపెను.

ఉ. తండిరియాజ్ఞమాదలనఁ । దాలిచిరావణి పోరుకేగి వే
దండిగ యగ్నివేల్చి విభు । ధాస్త్రములర్ ధరియించియింటిలో
నుండిశరంబులర్ వదలి । యొక్కటసేనఁ జికాకుచేసి రా
ముండును కోపగిల్లుటను । బుద్ధినెఱుంగుచుఁ జేరెలంకకుర్.

వ. అప్పుడుపశ్చిమప్రతీహారముఁగుండనతఁడుప్రాతిహారికుఁడై వచ్చి ఆంజనేయునిముందర ఖడ్గమున మిథ్యారూపమగు మైథిలిని ఛేదించి యాతఁడాకులీకృత మానసుండుకాఁగా వానియందాకస్మికముగనిది నిజముకాకున్నను నిజమని తెలియఁ జిరకాలము పోరాడి నిరాశచేనివృత్తుఁడై విద్వేషిపను విదారణారంభియగు నికుంభిలమునఁజేరి వెంటనే విచిత్రమైన సత్రమును ప్రారంభించెను. వెంటనే హనూమతుఁడు ప్రత్యాగతునివలన యీదుర్వృత్తాంతమును విని మానసచర రాజహంసవలె విదీర్ణమానసుఁడై వజ్రనిర్ఘోషమ్మున విషాదాకులుఁడై రాజహంస సమీపంబునకువచ్చి సౌమిత్రిచే సమాశ్వాస్యమానుఁడై సకరణముగ నిశ్వసించి విశ్వసించెనువిశ్వపతియును విశ్లేషించి విలపించెను.

గీ. జానకిజనించె జనకుని । జన్నమాదు
నరణిశిఖవోలె భూదేవి । కవతరించె
మనుకులమ్మునఁ గోడలై । మనియెనేమి
రాముఁడు విధాతచేత వి । రాముఁడయ్యె.

గీ. ఆంజనేయుయత్నము వృథా । యయ్యెనుజేయు
నలుఁడు నవసేతునిర్మాత । నాగఁబడఁడు
జ్వలను శరము దూరమ్మ్రు దు । స్తరమిదగుట
నీవిచారాబ్ధి యెటులంఘు । నీయమొక్కొ.

వ. ఈవిధమ్మునఁ బరిదేవమానుఁడగు సీతని విదితాసుర మాయావిశేషణుఁడగు విభీషణుఁడు సమీపించి దేవ! అస్థానంబున నీకును దీనావస్థాంతరమేమి? నిరంతరాయముగ మఖనివర్తనార్థమై పురందరారిచేఁ జేయఁబడిన మాయయని యెఱుంగుము. మనమున ధైర్యముఁబూనుము. అనిచెప్పి వానివధార్థమైలక్ష్మణుఁ బురస్కరించుకొనితత్క్షణమునికుంభిలమును సేనలతోనిరుద్ధించెను.

గీ. హరికులారావచలితుఁడై । యాక్షణమున
గిరిదరీ కుహరమునున్న । కేసరివలె
పూర్తిచేయక యేజన్న । ముసు నయితము
పోరుగావించె నాశునా । సీరజిత్తు.

గీ. తూలసంఘాతములను నా । తూలమట్లు
అఖలకపిబలముల నార । ణాంగణమున
రావణసుతుండు మాయవి । ద్రావణుండు
కాందిశీకులఁజేసెను । కాండవృష్టి.

వ. అనంతర మసీకోన్మథన సంరంభుండును సంవర్తసమయ దుర్దాంతకృతాంతునివలె సమరాంగణమునకు స్యందనగతుఁడై వచ్చుచున్న సంక్రందనజిత్తుని గంధవహనందన స్కంధవర్తియగు సౌమిత్రిప్రవర్తిత నిశితశరధారుఁడై శరధారపాణి జంభునివలె స్తంభించెను.

చ. హతమొనరించు చక్రమున । నస్త్రమునుంబతమాన కంకతం
బుతెగఁగవేయుచుర్వి మదము । పొంగఁగనాడుచు వీరవాక్యముల్

అతులబలమ్ముతోను భయ । లత్తులమాదిరి పోరఁగా జగత్
త్రితయముభీతిలెన్ జయము । తెల్లముకాకుని కంతలోపలన్.

గీ. కఠినమౌ పృషత్కముల ల । క్ష్మణుఁడు వేయు
విధములుగఁద్రుంచి నారిని । విగతరథునిఁ
జేసెను సుపర్వపరివృఢ । జిత్తుఁబట్టి
సమరమునయందుఁ జూపరుల్ । సంతసింప.

గీ. అహహ! మాయశాలికినెద్ది । యనవొ బాహు
శాలిరావణసుతునకు । సదృశమెద్ది
దానిఁగావించె వేయమం । దరుపచేతఁ
ద్రిదశపతిజిత్తు మందోద । రీసుతుఁడని.

వ. ఇట్లు దాశకంఠికి లక్ష్మణునితో మూనాళ్లుపోరుజరిగెను. తర్వాత విభీషణుఁడు సేనతో నభిగమనుఁడుకాఁగా భయంకరుఁడును వినీతియునగు నాయింద్రజిత్తువల్ల విడువఁబడిన శక్తి నర్ధచంద్రమున దారించి యపారమై సహింపరాని క్రోధంబున సౌమిత్రి యమోఘమగు మాఘవనాస్త్రమును విడిచెను.

గీ. ఆక్షణంబున నైంద్రాస్త్ర । మణఁగిదనుజు
శిరముశీర్షస్త్రమునుగూడ । క్షితినిఁబడఁగ
వెంటనే దేవసుమవృష్టి । విబుధవైరి
సుందరుల బాష్పవృష్టియు । క్షోణిఁగురిసె.

సీ. తనయుఁడు పిల్కుమా । రినవార్తవినినదా
నవపరివృఢునికా । న ననిచయము
క్లాంతమైవేగ దుః । ఖంబుచేనిశ్వాస
మొనరించిబాష్ప పూ । రణమునగుచుఁ
గ్రిందించియంతఁబూ । త్కారమ్ముచేసి కో
పమ్ముచేఁ బిదపవి । పాటలమయి

కనుబొమలందునఁ । గనఁబడెఁగుటిలత
వృత్తమ్ముగనిపించె । నీక్షణముల

గీ. నాడునుగలుచి యతిశయ । మైనహాస
మొనరిచెఁబిదప నిధనమా । తనుజకుంభ
కర్ణనామ కానుజుఁడయి । కాలుపురికిఁ
బోయిన ప్రహ స్తనిఖిలధీ । పుంగవుండు.

వ. వ్యాపాదిత విరూపాక్షపరిభృత సేనావిభుఁడునై నిఖలబలమును గపిబలమున విశీర్ణముకాఁగఁ గరుణపరిపూరిత పౌరవధూజన పరివేదనోత్తరంగమున లంకయందాతంకాతిశయ రోషణుఁడు రావణుఁడు తత్క్షణమ యిక్ష్వాకుకుల నాయకునిదయితను ధరణిసుతను జంపుటకిచ్చగించి సమీపవర్తియగు మంత్రిచే నివారితుఁడై సారథివల్లను విధివల్లను చోదితరథుఁడై దాశరథి విజయవిదిత సంగరమగు సంగరాంగణమును బ్రవేశించెను.

గీ. కోపము పరిఘతోమర । కుంతయష్టి
కార్ముకదుర్ఘణాశుగ । ఖడ్గపాణి
యయియొకండు ననేక బా । హ్వాననములఁ
గనఁబడెఁ:సబంధులోకుని । కరణిసమితి.

గీ. ప్లవగమండలి తలలఁగ్ర । పాణమునగి
వేయుచును దనుజపుఁడు క । న్పించెసమితి
సమరవారాంగనలకు మా । కాత్మనాథుఁ
డితఁడనుచు నొక్కొకనిని జూ । పించుచపుఁడు.

వ. తత్క్షణమక్షౌహిణీ విక్షోభకందలిత రుషుండగు లక్ష్మణుని నతిపరుష విశిఖంబుల విదళితకేతనునిగ నర్ధచంద్రనికృత్త ధన్వానునిగ నస్త్రధారావిదారిత సారథినిగ నతివిస్మయనీయ కరలా

ఘువుని నమర్షవేగ ముక్తశక్తిచే ముహూర్తమాత్రము కలాధరుని రాహువువలె యాతుధానపతి మూర్ఛాసమ్మీలితుని జేసెను.

గీ. శక్తిచేననుజుండు మూ । ర్ఛఁబడఁగనివి
పాదదళిత హృదుఁడురామ । చంద్రమూర్తి
కోపమునఁ జాపమునుజేసెఁ । గుండలముగ
నజుఁడు రావణుముఖలిపి । నట్లుచేసె.

గీ. దాశరథి బాష్పజలములఁ । దమ్మునింబు
లస్త్ర్యజునిముంచెను శరము । లవలనొకట
కరుణవీరరసంబులు । కలిగెనమితి
బలములకు శోకహర్షముల్ । ప్రాప్తమయ్యె.

గీ. రామచంద్రుండు కృద్ధుఁడై । రావణుపయి
బాణములు గురిపింప చా । పంబువంచి
శత్రువొకఁడైన మరలఁడు । సమితినుండి
పతినిఁబడయదొక శ్రేను । పర్వతరుణి.

వ. అంతమరల నంజనాసుత సమానీతమహీధర మహౌష ధి విధిలబ్ధ జీవితానుజ సమాశ్లేష సుఖలబ్ధ మనోరథుఁడై ప్రవర్ధ మానసమర కౌతుకోపలంభ సంరంభోదంచిత పులకకంచుకితాకృతి దాశరథి సంగరమ్మున నమరాధిపసారథియగు మాతలిచే నాసీతంబ యి విశాలమైన రథమును కంటకమును శతుక్రితునను గ్రహమ్మున సారథితోఁగూడ స్వీకరించెను.

చ. ఇరువుర తుల్యలక్ష్యముల । నిద్దరశౌర్య గభీరభావులన్
ఇరువుర శస్త్రప్రపాతన జ । నించెడునట్టి తనూరుహాంచచే
నరమరకన్గైజీవముల । కర్తరిమూర్చలఁ బొందియుంటచే
తరణమసీమయయ్యెఁగన । దైత్యునకున్ రఘురామచంద్రునకున్.

వ. అనంతర మాఖండలవృత్రాసుర నిభులగు వారలచే నవి శాంతవిముక్త దివ్యాస్త్రముల భంగురపరస్పర వివరమార్గణంబుల విచ్ఛిన్నముచేయుచుండ నవిచ్ఛిన్నంబులు ధనుర్గణమ్ములు నవ్యాహత సహజసాహస గుణాధీనులు ధురంధరులలో నిరపాయసమములగు రావణుని యానములు రథమును నిర్భిన్నమగుడు యశోధనంబగు నాయోధనము నిర్వైకల్య మనోరథము సాంయుగీనులకు జనించెను.

గీ. తూణిముఖమున నుండెంతో । తొందరపడి
బాణమును నెక్కువెట్టుట । వదలుటయును
చూడఁగోరు లోకంబుచేఁ । జూడఁబడెను
కరముమోచించునట్టి రా । ఘవునికరము.

శా. వీరాలాపములే శరంబులఁగొనెన్ । వేయూపృషత్కంబుచే
శ్రీరాముండుదశాననాస్యజము ని । శ్శేషంబు గావింపఁగా
నారామామర వైరులిర్వురకు సా । మ్యంబున్న ధాత్రీస్థలిన్
శారంబందున ఛిన్నతుండముగనన్ । లజ్జామె దైత్యేశుకున్.

ఉ. రక్కసుకోలదెబ్బనగు । రక్తతరంగిణి బుద్బుదంబులన్
అక్కజమింద్ర కంకట స । హస్రవిలోచన గోలకంబులన్
రక్కసుఁడా బలాఖ్యరుష । రక్తవిలోచనుఁ డింద్రుభాతిగా
నక్కమలాప్తవంశ్యుఁడు ర । ణావనినెంచఁబడెన్ సురాళిచేన్.

వ. అనంతరము వారుణాస్త్రమున వైశ్వానరాస్త్రమును వైనతేయాస్త్రమున వాతంధయాస్త్రమును వాయవ్యాస్త్రమున వారిదాస్త్రమును ప్రభాకరాస్త్రమున దామిస్రాస్త్రమును మాహేంద్రాస్త్రమున దానవాస్త్రమును మాహేశ్వరాస్త్రంబున వైష్ణవాస్త్రమును పరస్పర మస్త్రిమస్త్రిమ్మున విదారించుచున్న శ్రీరామ రావ

ణావిరతమాహవ మాగ్రహమ్మునఁ దెలియకుండ సప్తాహములు గడచెను.

శా. శస్త్రాశస్త్రిసముత్సుకుండయి సతిఁ । స్వాంతంబులోనెంచి బ్రి
హ్మాస్త్రాఘాతమునన్ దశాననచయం । బావిర్భవింపంగ నా
శస్త్రాజీవుఁడు కందళించుతలలన్ । శస్త్రిమ్ముగావించుచున్
శాస్త్రోక్తంబుగ మైథిలీవిభుఁడరిన్ । జంపెన్ జగంబెన్నఁగన్.

గీ. రావణుఁడు చచ్చిపోయినఁ । బ్రిమదమంది
సుమసువృష్టినిగుఱిసిన । సురనిచయఁపు
శ్లాఘకెక్కలేదిట రామ । చంద్రవిభుఁడు
చుప్పనాతి వికృతిఁజేసి । నప్పటట్లు.

వ. అనంతర మాలింగితరణ వసుంధరుఁడును శరతల్పాధిశయనుండు నధిగత నిషంగోపధానుండగు యాతుధానపతిని సమీపించి భూమిపైఁబడి సోదర్యస్నేహ వైధుర్యుఁడను, కదప్యుండను నేనని విహితనిజదూషణుండగు విభీషణుండు చిరతరము విలాపించెను.

మ. సుకముల్ దుఃఖమునుండు బాంధవజన । స్తోమంబుఁబోనాడి నే
నకటా సోదరుఁడై ననిన్ విడిచియున్ । హాసాహసాత్ముండనై
తికులధ్వంసన హేతువైతనరు వృ । త్తిన్ వే పరివేశించుటన్
సకలంకంబగు నాదుజీవనము ప్రా । ణంబుండునందాకయున్.

గీ. ఆర్యుప్రాణముల్ రక్షించు । ననుజుఁడొకఁడె
కుంభకర్ణుఁ డసువులనిఁ । గోలుపోయె
నాత్మరక్షణ నినుఁజంపి । నట్టివాఁడ
నింకననుఁజంపకేల స । హించెధాత.

వ. అనియిట్లువిలాపించుచుండ విదితవృత్తాంతలైశుద్ధాంతంబుననుండి కరుణచే నాక్రోశించుచున్న యంతఃపురతరుణులతో నంతరితయూథపులు కరిణులతోవలె మందోదరిసమీపించి యశనిహత

మందరంబువలె సమరమధ్యమునఁ బడియున్న దశకంధరుండగు నాథునినిరీక్షించి నిహతోపఘ్నలతవలెఁబడి యపరిమేయవిషాదంబున హా నాథ! నాథ! యనుచు నిషాదాహత దయితవిధురీకృతకురరివలె నమందముగ నిట్లువిలాపించెను.

గీ. సకలదిగ్విజయోత్సవ । సమయమందు
నేదిచూచితివట్టి పి । తృపతిధాని
నఖిలజనులకు సామాన్య । మైనదాని
నిప్పుడువిధిచేతఁ బొందితి । వేమిదకట!.

గీ. స్వయము దనుజవంశపుఁడు నా । జనకుఁడుమఱి
మూఁడులోకముల్ గెలిచిన । వాఁడుభర్త
తనయుఁ డింద్రజితుండను । తలఁపుగర్వ
పడిననేవిధి వంచింపఁ । బడితినేఁడు.

గీ. రాజధర్మ విదుషుఁడగు । రాఘవునకు
నగ్రజునిఁజంపి పట్టంబు । ననుజునంప
వాలిమొదలిట్లు సంశయ । పడఁగనేల!
ఎట్టులైక్ష్వాకులకు ధర్మ । మిద్దియగును.

చ. అనిలకుమారువాలమున । నగ్నినిలంక విదాహమయ్యె ధా
రణిజ పతివ్రతాత్వఁపు తె । ర్గవడి నీల్గితివీవుకూడ యీ
వనటనునగ్గిలోఁబడి శు । భంబుగనుంటిని నన్నుఁ జాపసం
జననము కాకయున్నయది । చయ్యననిందుఁజితాగ్నియక్కటా!

వ. కావున నేనిప్పుడు సాయంకాలమున భగవానుఁడగు సూర్యకాంతి జాతవేదసునియందువలెఁ జంద్రునిఁ జంద్రికవలెఁ దటిద్వంతునిఁ దటిత్తువలె నిన్ననుసరింపనున్న నిరంతర విరహదహనదహ్యమానమగు నాత్మనునిన్నుఁ బ్రవేశించి నిర్వాపించెదనని వినువారికిఁ గరుణపుట్టునట్లు విలాపించుచున్న భ్రాతృభార్యయగు మం

దోదరిని నగ్ని ప్రవేశమునుండి నివర్తింపించినిజాజ్ఞప్రకారమునిశాచర పతికి యథావిధిగ శ్రద్ధతోఁ బితృమేధమును విభీషణునివలన గావించి సమీపమునఁ బ్రవర్ధమాన ప్రసాదుఁడగు విభీషణుని నశేషరాజాధిపతినిగావించుటకు నఖిలతీర్థాహృతాంభస్సువలన దావదహనాకుల వనస్పతి నంభోధరమువలె రఘుపతి యభిషిక్తుని గావించె ననంతరము.

గీ. చిత్రభానుకులజు నభి । షేకవశతఁ
బ్రాప్తరాజ్యపదుఁడు రావ । ణానుజుండు
ఇనకరామృతపూరణుఁ । డిందుపగిది
ననుదినము వృద్ధమండలుం । డయ్యెనంత.

గీ. నిశ్చయముగ విభీషణా । నీతమైన
అతులగంభీర గుణరూప । వతియునైన
దశగళాకృష్టమైనట్టి । దయితఁజూచి
శోకమానందమందె నైక్ష్వాకుమనము.

వ. అనంతరమరుంధతివలెఁబవిత్రచారిత్రనిధిరధిదేవతయుఁ బతిదేవతయునగు నీసీతాదేవి పరమాత్మయుఁ బురాణ పురుషుఁడగు నాయకునకు విశ్వాసముకలుగునట్లు మర్త్యధర్మమునఁ బురందరముఖులను బర్హిర్ముఖులను భగవంతుఁడగు నరవిందాసనుని బురస్కరించుకుని యిందుకళవలెఁ బునరుదేష్యంత తపనునివలె నగ్నిలోఁ బ్రవేశించెను.

గీ. జానకీదేవిపరిశుద్ధ । చరితనైజ
శుద్ధికోసముగా నగ్నిఁ । జొచ్చెఁ దనప
విత్రవస్తుసంగతిగల్గు । వృజినమంత
పాపుకొనె నగ్ని నేఁడీమె । స్పర్శనమున.

గీ. అనలసంగమున సుశీల । యైనయట్టి
సీతనువిదేహజాత వీ । క్షించియపుడు
ప్రత్యయమున నర్కుఁడునిజ । ప్రభనువోలె
రాఘవాగ్రేసరుండు మ । రలఁగొనియెను.

వ. అనంతరముదాశరథి! నీవునారాయణుండవుదేవదేవుఁడవు చక్రాయుధప్రభువువు. ఏకశృంగ వరాహమవను ప్రాప్తనిజప్రశంసవిధానుండగు విధిచేతఁ బురఃప్రసర్ప్యమాన విమానగత మహారథుఁడగు దశరథునకు నమస్కరించి నీకుయశముకలిగినది. దీర్ఘాయువును పొందుము. తమ్ములతో రాజ్యమును బాలింపుమను నాతనియాజ్ఞను శిరస్సునధరించి పాకశాసనవర ప్రత్యుజ్జీవితులై ప్రముదితులైనవారులతో గమ్యమానుఁడై ప్రమోదితమాన మనుఁడగు సుగ్రీవునితోసహ భాషమాణుఁడగు విభీషణుని సకరుణముగ నాలోకించి సీతాలక్ష్మణులతో సమముగ నయోధ్యకుఁ బోవఁగోరి కౌబేరంబగు నొకకామచర విమానవరము నారోహించెను.

గీ. పుష్పకమునెక్కి యంతరా । ముందులంక
అంతికమునున్న దైత్యర । ణాంగణములు
సేతురచనయు గభీర । సింధువెల్లిగి
భూమిజకును జూపించుచుఁ । బోవుచుండె.

గీ. మన మణివిమానమెటుపైనఁ । జనుచునుండెఁ
దరుణినభమట్లుగ విపుల । తఁ బడసినది
పుడమియందబ్ధి పల్వలం । బుగనఁజూచి
పావనికిఁదెల్పఁ గపులు న । వ్వంగఁదొడగె.

వ. ప్రేయసీ! విదేహరాజనందిని! విమానవేగము వినతానందనునిసైత మతిశయించుచున్నది. ఏలయన.

గీ. దూరమేదేదివీక్షించి । తోయజాక్షి
నీకుఁదెల్పంగ నెంతునో । నెమ్మనమునఁ
దిరిగి దానినిదానినిఁ । దెల్పుటకును
కాంచుటకునైన నిపుడు శ । క్యంబుగాదు.

వ. తరుణీ! ధరణిసుతా! చూడుమిది ఋష్యమూకము.బిం బాధరా!ఇది పంపాసరము. కంబుకంఠి! కబంధనిధనభూమియిది.కర భోరు! ఇది ఖరాదికలహస్థానము. మధురాలాపినీ! ఇది నాపర్ణశాల. మత్తేభగామినీ!మాయామృగ మృగయావనమిది. కుటిలాయతకబరీ! ఇదిగోదావరి. కుంభికుంభస్తనీ!కుంభసంభవాయతనమిది. విధుముఖి! విరాధ విధ్వంసనభూమియిది. కంజలోచన! అత్రిమహాముని యాశ్రి మమిది. విదేహరాజపుత్రి!ఇది చిత్రకూటమని వివిధమైన కథలనుజె ప్పుచు నతఁడుత్వరితముగ భాగీరథీపరిసరగత భరద్వాజముని ప్రశాం తపావన తపోవనముఁ బ్రవేశించెను. మైథిలితోనిట్లనెను.

గీ. నిద్రపోవుచునున్నట్టి । నెమిలిశ్వాస
పారణమ్మునధన్యతఁ । బడసెఁబాము
హరిణము కరిరిపుఖరన । ఖరములవడి
గోఁకుకొనుచున్న దెంతయుఁ । గుతుకమలర.

వ. అక్కడ భరద్వాజవిహిత వివిధాతిథ్యుఁడై దూరతర మార్గము నతిలంఘించి మరలనయోధ్యాసవిధమ్మునకుఁజేరి ముందు హనుమంతునిచే నావేదితోదంతుఁడై యరుంధతీజాని పురస్సరుఁడై యజస్రమానంద బాష్పాకులితా లోకనంబుల నమాత్యాదిలోక పరి గతుఁడై యతిపావన తపోధనవ్రతుఁడై సహజభక్తిభరితుఁడై వచ్చు చున్న భరతునాలోకించి యతివాత్సల్యంబున నావిమానంబునుండి దిగుటకు దేవదేవుఁడగుదశకంధరరిపు వుత్కంఠితుఁడయ్యెను. అప్పుడు శ్రీరామచంద్రుఁడు సీతతోనిట్లనెను.

గీ. యానము మదాశయమెఱింగి । యవనిజాత!
యేవిధమ్ముగ దిగినదో । యావిధముగ
నిపుడుభూదేవి నిసుఁగౌఁగి । లించుకోర్కె
నాదరమ్మునవచ్చెడు । నట్లుతోఁచె.

గీ. ఇట్లుసరసంబులాడి యా । యిందుముఖినిఁ
బ్రభుపవనచరవిభు దత్త । పాణియై వి
భీషణుండెఱిఁగించెడు । వీధివెంట
యానముననుండి మెల్లఁగా । నవనికిదిగె.

చ. మునువనిఁగొన్న పాదుకలు । ముందటఁబెట్టి నమస్కరించు నా
యనుజునిలేవఁదీయుచు ర । యంబునఁగౌఁగిటిలోనఁజేర్చి యా
తనితనువుగ్రీష్మాతపముఁ । దప్తముకావుటఁ గాంచిప్రేమ మా
ర్జనమొనరించిమాటికి వి । రాముఁడురాముఁడు కానెలేదుసూ.

ఉ. అన్నయతోడదుఃఖముల । యందుఁగృశీకృత దేహుఁడైన ల
క్ష్మన్ననుగౌఁగిలించుకుని । సంతసమున్ భరతుండుపొందె ల
క్ష్మన్నయుఁబ్రాప్తరాజ్యమునఁ । గాంక్షఁద్యజించియయోధ్యలోకిరా
మన్నరుదెంచుదాఁకచన । నన్న దృఢవ్రతుఁజూచెనట్లుగన్.

వ. అనంతరము భరతుఁడు పౌరుషనిఘ్నుఁడగు శత్రుఘ్నునితో నమస్కృతపురుషుఁడగు శ్రీరాముని దేవియగు జనకనందినికినమస్కరించి యుచితోపచారంబులు గావించి సుగ్రీవ దశగ్రీవానుజాది సావరోధవధూకులను యథావిధి మర్యాదలుచేసి వశిష్ఠునిఁబూజించు నామంత్రితమంత్రిలోకము ననుగ్రహాలోకానుగృహీత పౌరవర్గుఁడగు నగ్రజన్ముని విమానమునందేయుంచి సబహుమానముగ నానందము గావించుచు నవనీతరుజంబైన నిజాశ్రమపదంబునకుఁ దీసికొనిపోయెను. అక్కడసౌమిత్రి సీతాసమేతుఁడై రామచంద్రుఁడతిలోభనీయవాత్సల్యయగు కౌసల్యనునతిశయిత దుఃఖాతిరేకయగు కైకనునతి

క్రిమస్నేహ పరిష్వక్తయగు సుమిత్రను క్రమముగ నభివాదించినిజా వలోకన రసనిరత తత్పరలగు వనితలతోఁ గలలతోఁబూర్ణిమాచం ద్రునివలె వీచికలతోడఁబయోనిధివలెఁ బ్రితిక్షణమునఁ బరిరభ్య మాణుఁడగుచు నిర్భరానందమును బొందెను.

చ. ధరణిజనుల్ గనుంగొనఁగ । దాశరథిప్రభు కాదరంబునన్
గురువువసిష్ఠునాజ్ఞమెయిఁ । గోరికఁబట్టము గట్టుకోస్నమై
హరినిచయంబుదెచ్చెను స । మంతతపుణ్య నదీజలంబు వం
థరను దృజించెనప్పుడు య । థావిధికాఁదగునట్టి దుస్థితిన్.

గీ. రాఘవుఁడుప్రీతి మంత్రివ । ర్గంబుచేన
లంకృతుండయి రాజ్యపా । లనవహించి
రథమునెక్కి నయోధ్యాపు । రమ్ముమోవ
భరతుఁడప్పుడు సంతోష । భరితుఁడయ్యె.

వ. అప్పుడు సేవావిచక్షణులగు శత్రుఘ్నలక్ష్మణులచే నుభ యపార్శ్వంబుల విధూతవ్యజనుఁడై పరిజనాచార నిరతభరతోద స్త విపులముక్తాతపత్రుఁడై విచిత్రోపహితనైపథ్య సుందరాధిష్ఠిత శత్రాం గమాతంగములతో నాశరప్లవగవాహినీపతులతో ననుగమ్యమానుఁ డై ప్రవర్త్యమాన శ్వేతాక్షత కుసుమలాజోపచార పౌరపురంధ్రీకదం బ సంరంభచలిత మంజీరమణి కాంచీవలయ ముఖరిత వాద్యమాన మాంగలిక తూర్యఘోషముల వైబోధిక వివిధవశ్రివణ సమయో చ్చాలిత సామోదపౌరసంబంధ సౌధాంతర గవాక్షచలిత తరుణీజనే క్షణశేఖా నీలోత్పలదామతోరణాభిరామ రథ్యాంతరమ్మగు నయో ధ్యకు రామచంద్రుఁడుపోయెను.

శా. సాకేతంబునుజేరి సోదరులచే । సంసేవితుండై సఖా
నీకంబౌ హరిజాదులన్ బదవులన్ । వేనిల్పిసంప్రీతి చా

లాకాలంబు సుఖంబులఁ బడసి సం। లాపంబుతో సీతతోఁ
బ్రాకాకుత్స్థుఁడు కీర్తివైభవములఁ। బాలించె సమ్మోదుఁడై.

క. ఈరామాయణ మెవ్వఁడు
కోరికనఁబఠించువాని। కోరికలెల్లన్
శ్రీరాముఁడు పూరించును
శ్రీరమయై వెలయునట్టి। సీతాయుతుఁడై.

గీ. ధీప్రభా! ధీరమానస। ధీపదస్థ!
ధీప్రసాదిని! ధీశాన! । ధీరవంద్య!
సంస్తుతా!సత్యవాదిని! । సావధాన!
ధర్మగోచర! గాయత్రి। ధర్మగేహ!.

గీ. దాడిమీబీజసందోహ। దంతపంక్తి
రాజితా! సర్వమాంగల్య! । రాజ్యదాత్రి!
నిత్యకల్యాణరూపిణీ! । నిత్యపూజ్య!
నీలమూర్ధజ! గాయత్రి! । నిర్మలాత్మ!.

గద్యము.

ఇది శ్రీగాయత్రీ కరుణాకటాక్ష వీక్షణలబ్ధ బీజాక్షరత్రయ కవితా విద్యావధానవిధానధౌరేయ సహజపాండిత్యశ్రీవత్ససగోత్ర పవిత్ర షట్సహస్ర నియోగిభూసుర శాఖాగణనీయ పూసపాటివంశ పయఃపారావార సంపూర్ణ సుధాకరాప్పయామాత్య దత్తపుత్ర రంగనాయక విరచితంబైన శ్రీమదాంధ్ర చంపూరామాయణమునందు

యుద్ధకాండము.

సర్వముసంపూర్ణము.

ఓమ్ తత్సద్బ్రహ్మార్పణమస్తు.

ఈ కవి విరచితమై,

అచ్చగుచున్న గ్రంథములు.

1. విజయ బొబ్బిలి నవల ర 0—12—[illegible]
2. మానవతి. (స్వయముగ మానరక్షణము చేసుకున్న స్త్రీచరిత్రము.) 0—4—0
3. అలిశాకలు. (బాగడాడు మంగలివాని గర్వ భంగము. ఇంగ్లీషునుండి తెనిఁగింపఁబడినది పద్యము.) 0—2—0.
4. అవివేక బహిష్కారప్రహసనము. (నిష్కారణముగ బ్రాహ్మణుని బహిష్కరింపఁదలఁచుట. జరిగినకథ.) 0—8—0.

కావలయువారు లేఖవ్రాయవలెను.—

పూసపాటి రంగనాయకులు,

కొవ్వల్ల తాలూకా

పద్మనాభ పోష్టు,

పూసపాడు.

స.రా:—ఎనిమిదణాలకు తక్కువకిమ్మతుగల పుస్తకములు, వి. పి. ద్వారా పంపఁబడవు; కనుక అవిలువకుఁదగిన పోష్టుబిళ్ళలు పంపిన నవిపంపఁబడును. వి. పి. ఖర్చులువేరు.